20-01Pg1exHMNWJQERCL.qxdO/P:20-01Pg1exHMNWJQERCL.qxd 1/1/02 8:39 AM Page 1


ఆదివారం వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
20-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 352 పేజీలు: 14 వెల: 6.50




అమెరికా అధ్యక్షుడిగా **ట్రంప్** పదవీ స్వీకారం నేడే

కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు

2లో

## సిఎం చంద్రబాబు దావోస్ పయనం

**రాష్ట్రానికి పెట్టుబడులపై పారిశ్రామిక ప్రముఖులతో భేటీలు**

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబ ఆదివారం దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. సాయంత్రం అమరావతి నుంచి ఢిల్లీ చేరుకుని అర్ధరాత్రి దాటాక 1.30 గంటల సమయంలో బృందంతో కలిసి జ్యూరిచ్ బయల్దేరతారు. అక్కడి భారత రాయబారితో భేటీ అవుతారు. మొదటిరోజు జ్యూరిచ్‌లో 10 మంది పారిశ్రామివేత్తలతో సిఎం సమావేశమవు >>2

# 6 నెలల్లో రాష్ట్రానికి రూ. 3 లక్షల కోట్లు



ఆదివారం గన్నవరంలో ఎన్ఐడిఎం భవనం ప్రారంభిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు

ఎపి అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం

ప్రకృతి విపత్తులకు ఎన్‌డిఆర్ఎఫ్, మానవ విపత్తులకు ఎన్‌డిఎ

గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని అనేక రెట్ల అభివృద్ధితో భర్తీ చేస్తాం

2028కి పోలవరం పూర్తి: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

ప్రధాని సూర్యఘర్ ద్వారా మరింత సౌరశక్తి: సిఎం చంద్రబాబు

**గన్నవరం(కృష్ణా), జనవరి 19, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హామీఇచ్చారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలల కాలంలో రూ.3లక్షల కోట్ల కేటాయింపులు చేసినట్లు వివరించారు. విజన్ గల ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలోని అభివృద్ధి, దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి మోడీ పూర్తిస్థాయిలో సహకరిస్తారని భరోసా ఇచ్చారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో ప్రకృతి విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్) 20వ వార్షికోత్స వేడుకల్లో పాల్గొన్న అమిత్‌షా ఇక్కడ నిర్మించిన జాతీయ విపత్తు నిర్వహణ శిక్షణసంస్థ (ఎన్ఐడియం) భవనాన్ని, ఎన్‌డిఆర్ఎఫ్ 10వ >>2

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

## విశాఖ ప్యాలెస్‌కు రూ. 200 కోట్ల జరిమానా?

**విజయవాడ,జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్తులు, ప్యాలెస్‌లపై ఏపీ మానవవనరుల శాఖా మంత్రిని అమిత్‌షా అడిగినట్లు టిడిపి వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతుంది. జగన్‌కు ఎక్కడెక్కడ ఎన్నెన్ని ప్యాలెస్‌లు ఉన్నాయి, వాటి విస్తీర్ణం ఎంత అని ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖ రుషికొండపై కట్టిన ప్యాలెస్‌కు ఎన్జీటీ నిబంధనల ప్రకారం రూ.200 కోట్ల జరిమానా కట్టేల్సిందేనని అమిత్‌షా అభిప్రాయపడినట్లు తెలిసింది.

సిఎం చంద్రబాబు నివాసంలో జరిగిన గత రాత్రి విందు సందర్భంగా జరిగిన భేటీలో అమిత్‌షా జగన్ ప్యాలెస్‌ల గురించి అడిగి మరీ తెలుసుకున్నట్లు సమాచారం. ఇడుపులపాయ, బెంగళూరు ఎలహంక, హైదరాబాద్ లోటస్‌పాండ్, తాడేపల్లిలో ప్యాలెస్‌లు ఉన్నాయని లోకేశ్ అమిత్‌షాకు వివరించారు. ఒక్కొక్కటి ఎన్ని ఎకరాలు ఉండొచ్చని అడగ్గా హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్‌లో పది ఎకరాల్లోపు ఉంటాయని లోకేశ్ బదులిచ్చారు. బెంగళూరు ప్యాలెస్ విస్తీర్ణం గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. సుమారు 30 ఎకరాలకు పైనే ఉందని లోకేశ్ అందుకు బదులిచ్చారు. దానికి అన్నిఎకరాల్లోనా? అంటూ అమిత్ షా అశ్చర్యం వ్యక్తం చేసినట్లు సమాచారం.

**ఎన్జీటీ 200 కోట్ల జరిమానా వేసిందన్న లోకేశ్ :**

విశాఖలోనూ రూ.500 కోట్లు వెచ్చించి ప్యాలెస్ కట్టించారని లోకేశ్ చెప్పగా అది ప్రభుత్వ డబ్బుతో కట్టిందే కదా? అని అమిత్ షా అన్నారు. నిక్షేపంగా ఉన్న పాత పర్యాటకశాఖ కాటేజీలను కూల్చేసి, పర్యావరణాన్ని విధ్వంసం చేసి ఆ >>2










20-01pg2exHMNWJQER.qxd:20-01pg2exHMNWJQER.qxd 1/1/02 8:30 AM Page 1





ఆదివారం ఎన్ఐడియం ప్రాంగణం నమూనాను పరిశీలిస్తున్న అమిత్‌షా, సిఎం చంద్రబాబు

# రూ. 3 లక్షల కోట్లు

>> బెటాలియన్ ప్రాంగణంను ఆదివారం మధ్యాహ్నం రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రారంబించారు. ఈసందర్భంగా హోంమ ంత్రి ఎన్ఐడియం క్యాంపస్ నమూనాను పరిశీలించి మొక్కలు నాటారు. ఎన్‌డిఆర్ఎఫ్ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జరిగిన సభలో అమిత్‌షా ప్రసంగిస్తూ ప్రకృతి విపత్తుల పట్ల ఎన్‌డిఆర్ఎఫ్ స్పందిస్తుందని, మానవులు సృష్టించే విపత్తులను ఎన్‌డిఎ ప్రభుత్వం స్పందిస్తుందని చెమత్కరించారు. మానవ విపత్తు కారణంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం వాటిల్లిందని దానిని సరిచేసేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అయిన విశాఖ స్టీలు ప్లాంటుకు రూ.11440కోట్లు కేటాయించామని, మోడీ భూమిపూజ చేసిన రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.27వేలకోట్లు ప్రపంచబ్యాంకు, టిడ్కో నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రైల్వేజోన్ ఇచ్చామని, రాష్ట్రప్రజల జీవనాడి అయిన పోలవరం 2028నాటికి నిర్మాణం పూర్తిచేసి గోదావరి నీటిని రాష్ట్రమంతా అందిస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరిలో రూ.1600కోట్లతో ఎయిమ్స్ నిర్మాణం పూర్తిచేసామని, విశాఖపట్నంలో రూ.2లక్షల కోట్లతో గ్రీన్‌హైడ్రోజన్ ఎనర్జీప్లాంటుకు ప్రధాని భూమిపూజ చేసిన సంగతిని గుర్తు చేసారు. లక్షలకోట్ల ఖర్చుతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో నరేంద్రమోడీ, చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమికి రాష్ట్రప్రజలు తిరుగులేని మెజార్టీని ఇవ్వటం పట్ల ఈసందర్బంగా అమిత్‌షా రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రఅభివృద్ధికి మోడీనేతృత్వంలోని కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసారు. ఎన్‌డిఆర్ఎఫ్ మన దేశంలోనే కాకుండా టర్కి, వియాత్నం, నేపాల్, ఇండోనేషియా, మయాన్మార్ తదితర దేశాల్లోని ఆపదలోఉన్న ప్రజలకు సేవల అందిస్తూ ఆయా దేశాధినేతల మన్ననలు పొందటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. డిజాస్టర్ మేనేజ్‌మెంటులో మన దేశం గ్లోబల్ లీడర్‌గా మారనుందని ధీమా వ్యక్తం చేసారు. ఎన్‌డిఆర్ఎఫ్ తమ అత్యుత్తమ సేవలతో ప్రపంచదేశాల్లోని ప్రజల నమ్మకాన్ని పొందటం పట్ల సిబ్బందిని హోంమంత్రి అభినందించారు. గతంలో ఒరిస్సాలో పెను తుఫాను సంభవించినపుడు 10వేల మంది మృత్యువాత పడగా ఈమద్య వచ్చిన రెండు తుఫానుల్లోనూ ఒక్కరు కూడా మృత్యువాత పడకుండా ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది కాపాడటం అభినందనీయమన్నారు. గతంలో ఎన్‌డిఆర్ఎఫ్‌కి రూ.1200కోట్ల నిధులు కేటాయించగా, ఎన్‌డిఆర్ఎఫ్ ప్రాధాన్యతను గుర్తించిన కేంద్రం ఈసారి 14వ ఆర్దికసంఘం ద్వారా రూ.61వేలకోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గతంలో ప్రకృతి వైపరిత్యాలు సంబవించినప్పుడు కేవలం ఉపశమన చర్యలు చేపట్టేవారని, ప్రస్తుతం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టడంతోపాటు, ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించటం ద్వారా ప్రాణనష్టాన్ని నివారిస్తున్నామన్నారు. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపుడు అన్ని ప్రభుత్వశాఖలు సమన వ్యయంతో పనిచేయాల్సి ఉంటుందని హోంమంత్రి అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో ఎన్‌సిసి, స్కౌట్స్, పంచాయతీలు అందరూ సమన్వయంతో పనిచేస్తే ఆస్థి, ప్రాణనష్టాలను నివారించవచ్చన్నారు. ఇక్కడ ఎన్ఐడియం శంకుస్థాపన కార్య క్రమంలో సిఎంగా చంద్రబాబు పాల్గొన్నారని, మళ్లీ ఆయన సిఎంగా ఉండగానే ఈభవనం ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. 2024లో మహారాష్ట్ర, హర్యానాలో ఘనవిజయం సాధించామని, 2025లో ఢిల్లీలో జెండా ఎగురవేయబోతున్నట్లు హోంమంత్రి ధీమా వ్యక్తం చేసారు.

**గ్లోబల్ లీడర్‌గా మన దేశం : చంద్రబాబు**

ప్రధాని మోడీ, అమిత్‌షాల నేతృత్వంలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికల వల్ల 2047నాటికి మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి గ్లోబల్ లీడర్‌గా ఎదిగి, ప్రపంచంలోనే మొదటిస్థానంలో నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశాభావ ం వ్యక్తం చేసారు. 2014లో రాష్ట్రవిభజన, 2019నుండి 24వరకు ఆర్దిక విధ్వసంతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఇస్తున్న సహకారం మరువలేదన్నారు. దాదాపు రూ.10లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, వీటిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పధకాలను చేపట్టేందుకు కేంద్రం మరింత సాయం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రఆర్ధిక పరిస్థితి కేంద్రం సహకారంతో ప్రస్తుతం వెంటిలేటర్ నుండి బయటకు వచ్చినా ప్రస్తుతం పేషెంట్‌గానే ఉందని తెలిపారు. కేంద్రప్రభుత్వ సహకారంతో 2027 ఏప్రియల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. గోదావరి -కృష్ణా అనుసందానం పూర్తి అవుతుందని, గోదావరి–పెన్న, గోదావరి–బనకచర్ల అనుసంధానికి కేంద్రం సహకరించాలని అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. ప్రధాని మోడీ చేపట్టిన సూర్యఘర్ పధకం ద్వారా రాష్ట్రంలో కారు షెడ్‌లతో సహా చిన్న ఇళ్ళకు సైతం సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏవిపత్తు సంభవించినా ముందుగా గుర్తుకు వచ్చేది ఎన్‌డిఆర్ఎఫ్ అలాంటి సంస్థని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయటం సంతోషకరమని సియం పేర్కొన్నారు.

**ఎన్‌డిఆర్ఎఫ్ సేవలు నిరుపమానం : ఉపముఖ్యమంత్రి పవన్**

ఆపదలో ఉన్న ప్రజల్ని, మూడజీవాలను కాపాడటంలో ఎన్‌డిఆర్ఎఫ్ చేస్తున్న సేవలు నిరుపమానమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎన్‌డిఆర్ఎఫ్ సేవల్ని కొనియాడారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు 12,320 రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహించి, 1.58లక్షల మందిని ప్రాణాపాయం నుండి కాపాడారని, 8.92లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారని తెలిపారు. అంతేకాకుండా విపత్తుల్లో ప్రాణాలు కోల్పోయిన 7,465 మంది మృతదేహాలను వెలికితీసి కుటుంబసభ్యులకు అప్పగించి వారి మనో వేదనను తొలగించారని ప్రశంసించారు. అంతేకాకుండా 19,368 మూగజీవాల ప్రాణాలను కాపాడారని వివరించారు. రాష్ట్రంలో ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంలోనూ, అచ్చుతాపురం సెజ్‌లో జరిగిన ప్రమాదంలోనూ ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి సేవలు అందించారని గుర్తుచేసారు. విజయవాడ వరదల్లో వీరి సేవలు ప్రజల అభిమానాన్ని చూరగొన్నాయన్నారు. ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న రాష్ట్రానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్న ఆయన వీరిద్దరికీ ఈసందర్బంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రులు బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ప్రభుత్వవిప్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు పురంధేశ్వరి, కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవిందమోహన్, అదనపు కార్యదర్శి సంజీవ్‌కుమార్ జిందాల్, ఎన్‌డిఆర్ఎఫ్ డైరెక్టర్ జనరల్ పియూష్ ఆనంద్, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్‌కుమార్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, జిల్లాఎస్పీ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో అమిత్‌షాకు వీడ్కోలు పలుకుతున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాకు ఘనంగా వీడ్కోలు

**గన్నవరం, జనవరి 19, ప్రభాతవార్త :** రెండురోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చిన కేంద్రహోం మంత్రి అమిత్‌షా తన పర్యటన ముగించుకుని ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, రాష్ట్రబిజేపి అధ్యక్షులు పురంధేశ్వరి, యంపి లావు కృష్ణదేవరాయలు, కనకమేడల రవీంద్రకుమార్, గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఏలూరురేంజ్ ఐజి హరిష్‌కుమార్, ఎసీ ్పి గంగాధరరావు తదితరులు విమానాశ్రయంలో పుష్పగుచ్చాలు అందించి కేంద్రహోంమ ంత్రికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక విమానంలో న్యూడిల్లీ తరలివెళ్లారు. అమిత్‌షా రాక సందర్బంగా ఆయన పర్యటన ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు.

# సిఎం చంద్రబాబు దావోస్ పయనం

>> తారు. అనంతరం హోటల్ హయత్‌లో మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పొరా పేరుతో జరిగే తెలుగు పారిశ్రామికవేత్తల సమావేశంలో పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. అనంతరం దావోస్ పెల్లి పారిశ్రామివేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. రెండోరోజు సీఐఐ సెషన్‌లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చ, సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్‌స్పన్ ఎల్‌జి, కార్ల్స్‌బర్గ్, సిస్కో వాల్‌మార్ట్ ఇంటర్నేషనల్ , కాగ్నిజెంట్ తదితర సంస్థల ఛైర్మన్లు, సిఇఒలతో జరిగే సమావేశానికి యుఎఇ ఏకానమీ మంత్రి అబ్దుల్లా బిన్‌తో కలిసి చంద్రబాబు హాజరవుతారు. అనంతరం ఎనర్జీ ట్రాన్స్‌మిషన్ చర్చల్లో పాల్గొంటారు. అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చాగోష్ఠులు బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చే ఇంటర్వ్యూలో ఆంధ్రప్రదేశ్ విధానాలను వివరిస్తారు. మూడోరోజు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికి పైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొని, రాష్ట్రంలో మానవనరులు, మౌలిక సౌకర్యాలు ప్రభుత్వ రాయితీలు సమర్ధ నాయకత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై వివరిస్తారు. నాలుగోరోజు ఉదయం స్వదేశానికి బయల్దేరతారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పదవీ స్వీకారం నేడే

## 47వ అధ్యక్షుడుగా మళ్లీ అధికారంలోకి

## కేపిటల్ హిల్స్‌కు చేరిన దేశ, విదేశ ప్రముఖులు

## భారత్ తరపున హాజరవుతున్న విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్, జనవరి 19:** అగ్రరాజ్యం అధ్యక్షపదవీస్వీకారంపై ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. ఆహ్వానాలు అందుకున్న అధినేతలు అందరూ ఇప్పటికే అమెరికాకు చేరుకున్నారు. గడ్డకట్టే చలిలో అమెరికా 47వ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేసేందుకు ఇప్పటికే డొనాల్డ్‌ట్రంప్ వాషింగ్టన్ చేరుకున్నారు. సోమవారం వాషింగ్టన్ డిసిలో మైనస్ 11 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందన్న అంచనాలతో ట్రంప్ పార్లమెంటు భవనంలోనే రోటుండా కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారంచేస్తారు. తూర్పు ప్రామాణిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. అదే భారత కాలమానంప్రకారం రాత్రి 10.30 గంటలకు ప్రమాణస్వీకారం జరుగుతుంది. ముందుగా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరిస్తారు. తర్వాత అద్యక్షుడి ప్రమాణస్వీకారం ఉంటుంది. తన తల్లి ఇచ్చిన బైబిల్‌తోపాటు మరొక ప్రత్యేక బైబిల్‌ను చేతబూని ట్రంప్‌చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయిస్తారు. క్యాపిటల్ హిల్స్‌లో జరిగే ప్రమాణ స్వీకారానికి శరవేగంగా ఏర్పాట్లుపూర్తిచేసారు. డొనాల్డ్‌ట్రంప్ కుటుంబ సమేతంగా ఇప్పటికే వర్జీనియాలోని తన గోల్ఫ్‌క్లబ్‌కు చేరుకున్నారు. తన కేబినెట్ నామినిలు పీటే హెగ్‌సేత్, లీజెల్డిన్‌లు కూడా ఆయన వెంట ఉన్నారు. పూర్వ అధ్యక్షులతోపాటు పలుదేశాల ప్రతినిధులు, అధినేతలు మాజీలు కూడా ఈ ప్రమాణస్వీకారానికి హాజరవుతున్నారు. ఇప్పటికే టికెట్లు పొందిన అతిథులు అందరూ క్యాపిటల్‌హిల్స్‌వైపు రాసాగారు. టెక్, పారిశ్రామిక దిగ్గజాలతోపాటు మాజీ అద్యక్షులు వారి కుటుంబా లతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పూర్వ అధ్యక్షులు బిల్‌క్లింటన్,జార్జి డబ్ల్యు బుష్, బరాక్ ఒబామా, ప్రస్తుతం దిగిపోనున్న అధ్యక్షుడు జోబైడెన్ సతీసమేతంగా హాజరవుతారు. అయితే బరాక్ ఒబామా సతీమణి మిషెల్ ఒబామా తాను రాలేనని ప్రకటించడంతో ఒబామా మాత్రమే హాజరవుతున్నారు. హిల్లరీ క్లింటన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, ఇటాలియన్ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, అర్జంటీనా అధ్యక్షుడు గ్జేవియర్‌మిలీ, హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బన్, భారత్ తరపున విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్, జపాన్ విదేశాంగమంత్రి తకేసి ఇవాయాలు హాజరవుతున్నారు. ఇంగ్లండ్ మాజీ అధ్యక్షుడు నిగెల్‌పాల్ ఫారెజ్, ఎరిక్ జెమ్మూర్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్‌బోల్సో నారోలు కూడా ఆహ్వానితుల్లో ఉన్నారు. ఎనిమిదేళ్లక్రితం ట్రంప్ తొలిసారి 2017లో అమెరికా అధ్యక్షుడుగా వచ్చారు. 2017నుంచి 2021వరకూ సేవలందించారు. 2020 ఎన్నికల్లో జోబైడెన్ చేతిలో ఓటమి చవిచూసారు. అయితే అనూహ్యంగా గత ఏడాదిజరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రంప్ విజయం సాధించారు. దీనితో సోమవారం 47వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారంచేస్తారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ఆహ్వానం వెళ్లలేదు. అయితే తర్వాత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక భేటీ కానున్నట్లు సమాచారం. ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీలు ఈ కార్యక్రమానికి హాజరుకావడంలేదు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ వున్‌కు ఆహ్వానం ఉందా లేదా అన్నది స్పష్టత రాలేదు. కాగా 2020లో క్యాపిటల్‌హిల్స్ భవనంపై దాడిలో ఉన్న నిందితులకు కూడా ఆహ్వానం అందింది. వారంతా కోర్టు అనుమతులు తీసుకుని ఈకార్యక్రమంలో పాల్గొంటున్నట్లు సమాచారం.

## టిటిడి ఘటనలపై కేంద్రహోంశాఖ

# పర్యటనలో ఆసక్తికర పరిణామం

## రాత్రికి రాత్రే రెండు ఉత్తర్వులు, ఆఖరునిమిషంలో హోంశాఖ అదనపు కార్యదర్శి పర్యటన రద్దు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ముగింపుకు చేరుకునే తరుణంలో టోకెన్లజారీకి 8వతేదీ మొదటిరోజే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన,13వతేదీ లడ్డూవితరణశాలలో అగ్నిప్రమాదంపై ఆరా తీయడానికి కేంద్రహోంశాఖ అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్‌జిందాల్ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న జిందాల్ ఆదివారం రాత్రికి తిరుమలకు వస్తున్నట్లు శనివారం రాత్రి కేంద్రహోంశాఖ వర్గాలు ఢిల్లీనుండి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు ఆదేశాలందాయి. రెండురోజులు తిరుమలలో ఉండి టిటిడిలో విషాద ఘటనలపై విచారణ చేస్తారని సమాచారం ఇచ్చారు. దీనిపై టిటిడి అధికారులు కూడా అవసరమైన చర్యలు తీసుకునేలా సిద్ధమయ్యారు. ఈ విషయం విజయవాడ పర్యటనలోనేఉన్న కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా, సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు చేరింది. అయితే టిటిడిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే చర్యలు తీసుకున్న విషయాన్ని సిఎం టిటిడి అధికారులతో, ఇటు అమిత్‌షాతో కూడా చర్చించారు. ఈ నేపథ్యంలో జిందాల్ పర్యటన ఉండటంతో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపు రాత్రికిరాత్రే శనివారంరోజే జిందాల్ తిరుమలపర్యటన రద్దయినట్లు రాత్రి 11గంటలకు టిటిడికి ఢిల్లీ హోంశాఖ కార్యాలయం నుండి మరోసారి ఉత్తర్వులు అందాయి. దీంతో టిటిడిలో తొలి సారిగా కేంద్రహోంశాఖ విచారణ చేపట్టనుండటం అన్ని వర్గాలను విస్మయం కలిగించి.



ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## దుర్గమ్మను దర్శించుకున్న

# కేంద్రమంత్రి బండి సంజయ్

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతవార్త :** దుర్గమ్మవారిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# జగన్ ఆస్తులపై అమిత్‌షా ఆరా!

>> ప్యాలెస్ కట్టారని లోకేశ్ వివరించారు. దానికి ఎన్జీటీ రాష్ట్రప్రభుత్వానికి 200 కోట్ల జరిమానా వేసిందని లోకేశ్ గుర్తు చేశారు. ఆ భారం ఇప్పుడు తమ ప్రభుత్వంపై పడిందని వివరించారు. ఆ జరిమానా కట్టేశారా? అని షా ప్రశ్నించగా ఇంకా లేదని లోకేశ్ బదులిచ్చారు.

**ఎన్జీటీ జరిమానాను కట్టాల్సిందేనన్న అమిత్ షా :**

ఎన్జీటీ నిబంధనలు చాలా కఠినంగా ఉంటాయని అమిత్ షా తెలిపారు. ఎన్జీటీకి ఆ డబ్బు ఎప్పటికైనా కట్టాల్సిందేనని అమిత్‌షా అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ప్రజల్లో తిరుగుతున్నారా? అని షా ప్రశ్నించారు. అందుకు బదులుగా ఎక్కువగా బెంగళూరులోనే ఉంటూ, అప్పుడప్పుడూ వచ్చి ప్రకటనలు మాత్రం ఇస్తున్నారని లోకేశ్ వివరించారంటున్నారు. ఆదివారం అమిత్‌షా జగన్ ఆస్తులపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను ఆరా తీసారంటున్నారు.

# ట్రంప్ త్వరలోనే భారత్ పర్యటన?

**వాషింగ్టన్, జనవరి 19:** అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని గంటల్లో ప్రమాణస్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ తర్వాత ఆయన భారత్‌లో పర్యటించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు చైనాలోనూ పర్యటించే అవకాశాలున్నాయని సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ తర్వాత చైనాలో పర్యటించనున్నట్లు సమాచారం.

మరోవైపు.. భారత్‌లో పర్యటించే అంశంపైనా సలహాదారులతో చర్చలు జరిపినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. మరికొద్ది నెలల్లో వైట్‌హౌస్‌లో జరిగే దేశాధినేతల సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని ట్రంప్ ఆహ్వానించే అవకాశముంది.


ఈ సమావేశాల అనంతరం ఆయన భారత్‌లో పర్యటిస్తారనేది మీడియా కథనాల సారాంశం. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## మిమ్స్ మెడికల్ కళాశాలలో

# విద్యార్ధి ఆత్మహత్య

## మృతుని స్వస్థలం నిడదవోలు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా),జనవరి 19 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల లోని మిమ్స్ మెడికల్ కళాశాల ఎంబిబిఎస్ చివరి సంవత్సరం విద్యార్ధి ఆత్కూరు సాయి మణిదీప్ (24) కళాశాల హాస్టల్‌లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం రాత్రి వరకు స్నేహితులతో మాట్లాడిన మణిదీప్ ఆదివారం ఉదయం పది గంటల వరకు బయటకు రాకపోవడంతో పక్క రూమ్‌లో విద్యార్థులు తలుపులు పగలకొట్టి పరిశీలించారు. తన రూమ్‌లోని బాత్ రూమ్‌లో విగత జీవిగా పడి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విషయం తెలుసుకున్న కళాశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు హాస్టల్‌కు చేరుకున్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.



ఎ.సాయి మణిదీప్ (ఫైల్)

మృత దేహంవద్ద సూసైడ్ నోట్‌కూడా పోలీసులకు లభించింది. 'అమ్మా, నాన్న, తమ్ముడూ క్షమించండి' అంటూ వేడుకుంటూ సూసైడ్ లేఖ రాశాడని పోలీసులు తెలిపారు. ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో తప్పడంతో ఆ పరీక్షలు రాసేందుకు సంక్రాంతి పండుగకు ఇంటికి వెళ్లకుండా రూమ్‌లోనే ఉండిపోయాడు. తన రూమ్‌లో ఉన్న మిగిలిన స్నేహితులు పండుగకు ఇంటికి వెళ్లిపోవడంతో రూమ్‌లో గత ఐదురోజుల నుంచి ఒంటరిగా ఉన్నాడు. చదువులో వెనుకబడడంతో పాటు మానసికంగా కుంగుబాటుకు గురికావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. మృతుని స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు. తండ్రి రామారావు నిడదవోలు మండలం అట్లపాడులోని వికాస్ కళాశాల డైరెక్టర్. తల్లిదండ్రులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో మృతుడు మణిదీప్ పెద్దకుమారుడు. మిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో కళాశాలలో విషాదం నెలకొంది. విద్యార్థి మృతి పట్ల కళాశాల యాజమాన్యం తీవ్ర విచారం, సంతాపం వ్యక్తంచేసింది. తల్లిదండ్రులు, సహ విద్యార్థులు భోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నదుల అనుసంధానానికి కేంద్రం సానుకూలం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం మద్దతుతో సంక్షోభాలను సమర్ధవంతంగా ఎదుర్కొని రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెడతామన్న నమ్మకం తమలో ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. రాష్ట్రంలో నదుల అనుసంధానికి కేంద్రప్రభుత్వ పూర్తి సానుకూలరీతిలో ఉందన్నారు. ఎన్‌ఆర్‌డిఎఫ్ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గౌరవార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు గత రాత్రి తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతో సిఎం చంద్రబాబు ఏకాంతంగా మాట్లాడారు.ఈ అంశాలను సిఎం చంద్రబాబు ఎక్స్‌వేదికగా ఆదివారం వెల్లడించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం భారీ ప్యాకేజీ ప్రకటించినందుకు అమిత్‌షాకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో మనమంతా చేసిన ప్రచారంతో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రజలు మనకు విజయాన్ని కట్టబెట్టారు. కానీ గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీలు కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రాష్ట్రానికి కేంద్రం ఆక్సీజన్ ఇవ్వడంతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడ్డాం. ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు గ్రాంటు ఇచ్చింది. పోలవరం డయాఫ్రం వాల్ పనులు కూడా శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మీ నాయకత్వంలో ఏప్రిల్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏపీ ప్రజలకు చాలా సెంటిమెంట్ అంశం. విశాఖ ఉక్కు ఆంధ్రులు హక్కు నినాదంతో ప్లాంట్ ఏర్పాటైంది. గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కేంద్రం ప్రాణం పోసింది. రూ.11,400 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఉత్తరాంధ్ర వాసులు కాంక్ష అయిన విశాఖ రైల్వేజోన్, బిపిసిఎల్‌కు ప్రధాని మోడీ ఇటీవల శంకుస్థాపనచేశారు.

**గోదావరిని బనకచర్లదాకా తీసుకువెళ్తా : సిఎం చంద్రబాబు**

రాష్ట్రాన్నికరువు రహితంగామార్చేందుకు నదుల అనుసంధాన్ని చేపడుతున్నాం. గోదావరి– బనకచర్ల అనుసంధానాన్ని చేపడుతున్నాం. గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు విధివిధానాలు సిద్ధం చేశాం. ప్రాజెక్టును పిపిపివిధానంలో చేపట్టేందుకు కూడా ఆలోచిస్తున్నాం. ఈ బృహత్తర కార్యక్రమానికి సాయం చేయాలని అమిత్‌షాకు విజ్ఞప్తిచేసినట్లు చంద్రబాబు తెలిపారు, భారతదేశంలో తిష్టవేసిన సమస్యలను పరిష్కరించేందుకు అమిత్‌షా పట్టుదలతో పని చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వినూత్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని వ్యక్తిగతంగా పరిశీలిస్తున్నారు. నేను చాలామంది హోంమంత్రులను చూశాను కానీ... ఇలాంటి సమర్థవంతమైన మంత్రిని మొదటిసారి చూస్తున్నా. అవసరమైన సాంకేతికత వినియోగించుకోవడం, నియామకాలు చేపట్టడమొక్కటే కాకుండా విపత్తుల సమయంలో ఎలా వ్యవహరించాలో సూచిస్తున్నారు. దేశంలో ఏ మూలాన ఆపదలో ఉన్నా వారి ప్రాణాలు కాపాడాలన్న సంకల్పంతో అమితాషా ఉన్నారు. దేశంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం కలిగినా సమర్ధవంతంగా పని చేసి చక్కదిద్దుతున్నారు. దేశంలో ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు. సమర్ధతతో పని చేస్తున్న అమిత్ షా పనితీరును చూస్తే కొన్నికొన్ని సార్లు నాకు అసూయ కలుగుతుంది. మనిషిలా కాకుండా మిషన్‌లా పని చేస్తున్నారు. చాలా మంది నేతలు రిబ్బన్‌లు కట్ చేసి ప్రసంగించి వెళ్లిపోతారు. కానీ అమిత్‌షా మాత్రం ఏ అంశాన్ని తీసుకున్నా లోతుగా వివరాలు తెలుసుకుంటారు.

## వారం - వర్జ్యం

తేది : 20-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి ఉ.9.59
హస్త రా.8.29
వర్జ్యం : తె.5.31-7.20
దు.ము.12.48-1.33, 2) మ.3.03-3.48
శుభసమయం: ఉ.6.00-7.00
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** తనఖాలను విడిపించగలుగుతారు. చాలా సందర్భాలలో మీ అంచనాలు తారుమారు అవుతాయి.

**వృషభం:** కుటుంబ ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు చేయడం మంచిది. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**కర్కాటకం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఉపకరిస్తాయి. ధనలాభం.

**సింహం:** మానసిక, శారీరక శ్రమ అధికంగా ఉండటం వలన కొన్ని సందర్భాలలో ఏకాగ్రత లోపిస్తుంది.

**కన్య :** ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఒక వర్గానికి కావాలని చెరువ అవుతారు.

**తుల :** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. అయితే ఇది తాత్కాలికంగా అయివుంటాయి.

**వృశ్చికం:** ఊహాజనితమైన మాటలతో మిమ్మల్ని నమ్మించడం కష్టతరమని ఇతరులు తెలుసుకోగలుగుతారు.

**ధనుస్సు:** ఉన్నతాధికారులు మీ శ్రమను గుర్తిస్తారు. తనఖా వస్తువులను విడిపించుకోగలుగుతారు.

**మకరం:** తోటలు కొనాలనుకునే మీ ఆలోచనలకు రూపం కల్పించడంలో కృతకృత్యులవుతారు.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

**మీనం :** క్రమశిక్షణకు ప్రాధాన్యత నిచ్చి లాభపడుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-1Pg3FV.qxd:20-1Pg3FV.qxd 1/1/02 7:56 AM Page 1



# వికసిత్ పంచాయత్ లక్ష్యంగా ప్రణాళిక

## ఎంపీ కేశినేని చిన్ని ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం



ఎన్ఐఆర్డిలతో సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పార్లమెంట్ పరిధిలోని 295 గ్రామాలను అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండే విధంగా కృషి చేస్తున్నట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఆదివారం గురునానక్ కాలనీ ఓ ప్రైవేట్ హోటల్‌లో ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాలను వికసిత్ పంచాయత్ దిశగా అభివృద్ధి చేయటానికి అమలు చేయాల్సిన ప్రణాళికను ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు, ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశకు వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వున్న 295 గ్రామాలను రెండున్న సంవత్సరాల్లోపు సమగ్ర అభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గ్రామాభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలకు తన సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల్లో ముందుగా పైలట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ఎన్.ఐ.ఆర్.డి ప్రతినిధులు తెలిపారు. ఒక్కో నియోజకవర్గానికి ఆరు గ్రామాలు ఎంపిక చేసి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి నాలుగునియోజకవర్గాలకు కలిపి 32 మందికి హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందిస్తామన్నారు పదిహేను రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ఎన్.ఐ.ఆర్.డి మద్దతుగా నిలబడుతుందన్నారు. వికసిత్ పంచాయత్ లక్ష్యంలో భాగంగా గ్రామాలను ఎనర్జీ సఫిషియేంట్ విలేజ్, హెల్తీ విలేజ్, చైల్డ్ వెల్ఫేర్ విలేజ్, వుమన్ ఎన్ పవర్మెంట్ విలేజ్, వుమెన్ ఫ్రెండ్లీ విలేజ్, పావర్టీ ఫ్రీ విలేజ్(పేదరికంలేని గ్రామం) గా ఏ విధంగా తీర్చి దిద్దుకోవచ్చు అనే అంశం పై అవగాహన కల్పించటంతో పాటు స్వయం ఉపాధి రంగానికి సంబంధించి కూడా శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ అందుకున్న వారు వారి గ్రామాల్లో తయారు చేసే ప్రొడక్ట్స్ కి సంబంధించి ఎంపి కేశినేని శివనాథ్ పేరున్న పెద్ద సంస్థల తో మాట్లాడి మార్కెటింగ్, బ్రాండింగ్ విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, ఎన్.ఐ.ఆర్.డి అధికారులు దిలీప్ కుమార్ పాల్, మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. వెంకటరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్షాల నిరసనలు



ఆదివారం విజయవాడ ధర్నా చౌక్‌లో అమిత్‌షా రాకకు నిరసనగా వామపక్షాల ధర్నా

**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవ మానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం,సీపీఐ.ఇతర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,కార్మిక సంఘాలు నిరసనలు నిర్వహించారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇంచుమించు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిరసనలు జరిగాయి.సామ్రాజ్యవాద అనుకూల,లౌకిక రాజ్యాంగ వ్యతిరేకిగా ఉన్న అమిత్‌షా రాష్ట్రానికి రావడం సిగ్గుచేటని ఈ సందర్భంగా ఆందోళన కారులు వ్యాఖ్యానించారు. గోబ్యాక్ అమిత్‌షా అని నినాదాలు చేసారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షాగో బ్యాక్ అంటూ వామపక్షాల ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం చేసారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నందిగామ. జగ్గయ్యపేట, తిరువూరు. ఇబ్రహింపట్టణంలో ధర్నాలు చేసారు. కృష్ణాజిల్లా మచిలీపట్టణం, గన్నవరం, ఉయ్యూరులో వామపక్షాల ధర్నాలు జరిగాయి.శ్రీకాళహస్తిలో ధర్నా వామపక్షాలు ధర్నాల నిర్వహించారు.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఘనులు కేటాయించి, సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రమంత్రి పర్యటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్‌లో విలీనం చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ,శ్రీకాకుళం,అనకాపల్లి, రాజ మండ్రి, కాకినాడ, గుంటూరు, ఒంగోలుల్లో సీపీఎం, సీపీఐల ఆధ్వర్యంలో ధర్నాలు జరిగాయి.

# జీఓ 53ను రద్దు చేసిన హైకోర్టు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మాదాసి కురువ/మాదారి సామాజికవర్గానికి చెందినవారి విషయంలో కుల ధ్రువీకరణ పత్రాన్ని మండల స్థాయిలో తహసీల్దార్ డిప్యూటీ తహసిల్దార్ ఇచ్చేందుకు వీలుగా 2022 నవంబర్ 2న అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 53ను హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు న్యాయవాదుల సంఘ ప్రతినిధులు ఈ రోజు సంబంధిత సమాచారం వెల్లడించారుజమాదాసి కురువ/మాదారి కురవ సామాజిక వర్గానికి చెందినవారికి రెవెన్యూ సబ్ డివిజనల్ అధికారి/ డిప్యూటీ కలెక్టర్/డిప్యూటీ కమిషనర్ మాత్రమే ధ్రువ పత్రాలు జారీచేయాలని, మండలస్థాయిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా జీఓ 53 ఉందని స్పష్టంచేసింది. ఆ జీఓను రద్దుచేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్. రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. జీ6 53ను సవాలు చేస్తూ మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాలమహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చలువాది రంగయ్య తదితరులు హైకోర్టులో వ్యాజ్యంవేశారు. మాదాసి కురువ/మాదారి కురువ పేర్లనుపోలిన, బీసీ సామాజిక వర్గానికి చెంది నవారు ఎస్సీ ధ్రువపత్రాలను పొందుతున్నారని, దీంతో అసలైన ఎస్సీలు ఫలాలను కోల్పోతున్నారన్నారు. పిటిషనర్ల తరపున న్యాయవాది శ్రీమాన్ వాదనలు వినిపించారు. కొన్ని కులాల విషయంలో ఆర్డీవో మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. సుప్రీం తీర్పును హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం జీవో 53 ను రద్దు చేసింది.

# ఆరోగ్యసహాయకుల పునర్నియామకం త్వరితగతిన జరగాలి

## ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తమను ఉద్యోగాల నుంచి తొలగించి రెండో నెల కావస్తోంది. ఇప్పటి వరకూ ప్రభుత్వం మీద, తమ శాఖ ఉన్నతాధికారుల మీద అపారమైన నమ్మకం, విశ్వాసంతో ఇన్ని రోజులూ వేడుకుంటూ వచ్చాం. కోర్టు తీర్పుతో తొలగించిన మమ్మల్ని, మెరిట్ ద్వారా తిరిగి పునర్నిమాయకం చేయాలన్న హైకోర్టు తీర్పును అమలు చేసి న్యాయం చేయాలని ఇప్పటికి కోరుతున్నాం! ఈ విషయంలో ఎవ్వరికీ ఎలాంటి న్యాయం జరగకుండా వైద్య ఆరోగ్య శాఖకే ఆదర్శవంతంగా జరగాలి.. ఇదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైద్యఆరోగ్యశాఖలో తొలగింపుకు గురైన దాదాపు వెయ్యి మంది ఆరోగ్యసహా యకుల ఆకాంక్ష. ఇదే విషయమై ఆంద్రప్రదేశ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ ప్రసాద్ ఆదివారం పత్రికల వారితో మాట్లాడుతూ పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని 920మంది కాంట్రాక్టు ఆరోగ్యసహాయకులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం డిసెంబర్ 5న తొలగించిందన్నారు. నియామక విధాన ప్రక్రియలోలోపాలున్నాయని వాటిని సరిచేసి ఆర్డర్ ఆఫ్ మెరిట్‌తో జాబితా తయారు చేసి అర్హులైనా వారందరికీ పునర్నిమాయకం చేయాలని తెలంగాణా ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తరీఉ్వ తక్షణమే అమలు చేయాలని ఆరోగ్యసహాయకులు కోరుతున్నారన్నారు.అత్యవసర సర్వీస్‌ల్లో భాగమైన వైద్య ఆరోగ్యశాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరింత బలోపేతం అయ్యేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్యసహాయకుల పునర్నియామక ప్రక్రియ జరగాలని ప్రసాద్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం ఆర్థికశాఖ ఆమోదం పొంది ఇప్పటికీ ట్రజరీ ద్వారా జీతాలు పొందుతూ పనిచేస్తున్న ఆరోగ్య సహాయ కులందరినీ మెరిట్ ప్రతిపాదికన తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యంగా 2006లో సుప్రీంకోర్టు అనుమతితో అప్పటి ప్రభుత్వం మంజూరు చేయించుకునన అదనపు శాంక్షన్డ్ ఆరోగ్య సహాయకుల 1780 పోస్టులుని కూడా ఈ పునర్నియామక ప్రక్రియలో పరిగణలోకి తీసుకుని రూల్ ఆఫ్ రిజర్వేషన్ మెరిట్ ఆర్డర్ చేసి వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్యసహాయకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. తద్వారా కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నా గ్రామీణ స్థాయిలో ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్రంలో చర్యలు తీసుకోవడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమరింత బలోపేతమయ్యే అవకాశం వుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండాఏళ్ల తరబడి ఉద్యోగం చేసి, యాభైఏళ్ల పైబడి వయస్సులో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులందరికీ న్యాయబద్ధంగానే పునర్నియామకం పొందే అవకాశం, అది కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన భిక్షగా ఆ ఆరోగ్యసహాయకులందరూ భావిస్తారని కాంట్రాక్టు ఉద్యోగుల సంఘనేత ప్రసాద్ వివరించారు.



ఆదివారం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్ కృష్ణయ్య

# ఒబిసి డిమాండ్ల సాధనకు 28న సమావేశం

**విజయవాడ, జనవరి 19, ప్రభాతవార్త :** ఓబిసి డిమాండ్ల సాధనకోసం ఈనెల 28న బిసికుల సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఏపి స్టేట్ బిసి కమీషన్ మెంబర్ రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ తెలిపారు. 80పైగా బిసి కుల సంఘాలతో జరిగే ఈ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను బిజెపి ఎంపి ఆర్ కృష్ణయ్య ఆదివారం విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కేంద్రప్రభుత్వం ద్వారా ఓబిసిలకు జాతీయస్థాయి న్యాయం సాధించుకుందామని, చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు, ఉద్యోగాల్లో ప్రమోషన్లు కలి ్పంచాలని, 56శాతంకు బిసిల రిజర్వేషన్లు పెంచాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు బిసిలకు అట్రాసిటి యాక్ట్ పెట్టాలని, ప్రవైటు రంగంలో ఉద్యో గాలకు, హైకోర్టు జడ్జిల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లుండాలన్నారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్ల సాధనకు జరిగే ఈ సమావేశంలో ప్రతి బిసి కుల సంఘం నుండి ప్రతినిధులు పాల్గొనాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో సంఘం నేషనల్ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నేషనల్ యూత్‌ప్రెసిడెంట్ భరత్‌కుమార్, సి రాజేందర్, వేముల రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్‌ని కలిసిన ఎపి అమెరికన్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో అసోసియేషన్ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల పవన్ కల్యాణ్ కలిసి అమెరికాలోని పెన్సిల్వేనియా ఓక్స్ ఫిలడెల్ఫియాలో జరిగే ఏఏప తొలి జాతీయ కన్వెన్షన్ ఆహ్వానపత్రిక అందజేశారు. మార్చి 28,29 వ తేదీల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.



# అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం

## పదిరోజుల్లో 6.82 లక్షల మందికి పైగా దర్శనం


**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం అర్ధరాత్రితో మూతబడ్డాయి. పవిత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని ఈనెల 10వతదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు ప్రశాంత దర్శనం చేయించారు. 10వతేదీ వైకుంఠఏకాదశి,11నద్వాదశి ఘుడియల తో బాటు అదనంగా ఎనిమిదిరోజులు 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులు ఆన్‌లైన్ టిక్కెట్లు, ఆఫ్‌లైన్ టోకెన్లుకలిగి వైకుంఠద్వారంలో శ్రీనివాసుడిని దర్శించుకోవడం సంతోషం చెందారు. పదిరోజుల్లో రోజుకు సరాసరి 65వేలమంది భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు శ్రీవారి దర్శనం తోబాటు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్నారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలలో 6,82,478మంది భక్తులు ఆదివారం రాత్రి వరకు మహాలఘులో దర్శనం చేసుకోగలిగారు. హుండీ ఆదాయం 34.75కోట్ల రూపాయలు పైగానే చేకూరింది. తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో 4.35లక్షల టోకెన్లు,ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు 1.40లక్షలు, శ్రీవాణి బ్రేక్ 19,500, దాతలు 8వేలవరకు ,ఇకప్రోటోకాల్ ప్రముఖులు ఇలా వరుసగా 65వేలమంది వరకు దర్శనాలు చేసుకోగలుగుతున్నారు. మోక్షమార్గం వైకుంఠ ద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకుని భక్తులు ఆధ్యాత్మిక భావంతో అనుభూతి చెందారు. కాగా గత ఏడాది పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో 6.50లక్షలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు.



# భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## సాధారణ సర్వదర్శనం సమయం విస్తృతంగా ప్రచారం చేయాలి: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** పది రోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆర్ధరాత్రితో ముగియడంతో సోమవారం(నేడు) తెల్లవారుజాము నుండి అనుమతించనున్న సాధారణ సర్వదర్శనం వైకుంఠమ్2 భక్తులకుఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. భక్తులకు దర్శన సమయం, టోకెన్లుటిక్కెట్లు లేకపోవడంతో అనుమతించే విధానం తెలియజేయాలన్నారు. ఆదివారం ఉదయం తిరుపతిలోని విష్ణునివాసంలో ఆయన జెఇఒ వీరబ్రహ్మంతో కలసి తనిఖీ చేశారు. విష్ణునివాసంలో భక్తులు వేచివుండటం, గదులు లేక లోపల లాకర్లు పొందడం, తిరుమలకు వెళ్ళే విధానం భక్తులతో మాట్లాడి తెలిపారు. తిరుమలకు చేరుకునే విధానంపై నిరంతరాయంగా ప్రచారం చేయాలని సూచించారు.



# కొండపై పొగమంచు

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరులపై మారిన వాతావరణం, చిరుజల్లులు కురుస్తుండటంతో ఆదివారం వేకువజామున పూర్తిగా తిరుమల ఆలయం పరిసరాలు పొగమంచుతో కమ్మేసింది. ఆలయం పూర్తిగా పొగమంచులో అద్భుతంగా కనువిందుచేసింది. ఆలయ నాలుగు మాఢవీదులు, జిఎంసి, ఘాట్‌రోడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు కూడా పొంగమంచులో కమ్ముకోవడంతో భక్తులు వైకుంఠంలో విహరించినట్లు అనుభూతి చెందారు. ఆలయం ముందున్న పుష్పాలంకరణఎలతో తమతమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు.

# తిరుమల సమాచారం

# ఫిబ్రవరి 4న 'రథసప్తమి'

## ఏడువాహనాలపై ఊరేగనున్న ఏడుకొండలస్వామి



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘమాసంలో సప్తమితిథి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభ వాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమివ్వడం ప్రత్యేకత. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు. ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఉదయం 5.30 గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేషవాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాలవాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఈ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథసప్తమి వేడుకలను అంగరంగవైభవంగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది.

# అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'

## విజయవంతంతో శ్రీవారి సేవలో సినీబృందం



**తిరుమల.జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని సక్రాంతి పండుగకు విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం"చిత్రం విజయవంతమైందని చిత్రనిర్మాత, దర్శకుడు అనిల్‌రావిపూడి, దిల్‌రాజు తెలిపారు. ఈ చిత్రం నిజంగా సంక్రాంతిపండుగరోజు ప్రతి పల్లెల్లో, పట్టణాల్లోని ఇళ్ళలో ప్రజలు జరుపుకునేలా నిర్మితమైందన్నారు. పండుగకు ఒక మంచి చిత్రం తీసుకురావాలనే అభిప్రా యంతో ఈ చిత్రం విడుదల చేయడం, ప్రేక్షకుల నుండి ఆదరణ రావడం సంతోషమన్నారు. ఆదివారం ఉదయం ఈ చిత్రం బృందం మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్, అనిల్‌రావిపూడి, దిల్‌రాజు, బులిరాజురేవంత్, శ్రీనివాసులురెడ్డి, చిత్ర నిర్మాత దానయ్య తదితరులు తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఆనందనిలయుడ్ని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు.ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన చిత్రబృందాన్ని చూసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు, భక్తులు ఆసక్తిచూపారు.

# ఊటకాలువపైనే అక్రమ నిర్మాణాలు

## ఆక్రమణలతో నిబంధనలకు విరుద్ధంగా భవనం



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలపై కూడా కొందరు ఏకంగా ఊట కాలువలను ఆక్రమించుకుని భవనాలు నిర్మించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొండపై బహుళ అంతస్థుల నిర్మాణాలు గానీ, కొత్తగా ఎటువంటి కట్టడాలు చేపట్టరాదని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు. తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు కాలుష్యనియంత్రణలో భాగంగా కొండపై తవ్వకాలు చేపట్టి కొత్తగా కట్టడాలు నిర్మించరాదని పాలకమండలి కూడా నిర్ణయం. అలాంటిది అందుకు విరుద్ధంగా తిరుమలకొండపై ఓ మఠం ప్రతినిధులు శ్రీవారి ఆలయానికి ఎత్తులో ఐదంతస్థుల భవనం నిర్మాణం చేయడం, దాని పక్కనే ఊటకాలువను ఆక్రమించుకుని కాలువను పూడ్చివేసి రేకులతో షెడ్‌లు వేసుకుని అవసరమైన కార్యక్రమాలు చేసుకొంటున్నారు, ఇదీ టిటిడి నిబంధనలకు, హైకోర్టు ఆదేశాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నా టిటిడి అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ అక్రమ కట్టడాలను, ఊటకాలువ ఆక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివారం సాధుసంఘ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతిస్వామి, తిరుక్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు తుమ్మ ఓంకార్ డిమాండ్ చేశారు. ప్రతివాద భయంకర మఠం భవనాలను,ఆక్రమణలను ఆదివారం వాళ్ళు పరిశీలించారు. టిటిడి అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే తిరుమలలోని మఠాల నిర్వహణ, భక్తుల దోపిడీపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం, టిటిడి అధికారులు,పాలక మండలి విచారణ చేపట్టడం జరిగింది.

# మొదటిఘాట్‌లో లోయలోపడిన కారు



## ఆర్టీసిబస్సుకు ప్రమాదం

**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమైన కడప జిల్లా భక్తులు తిరుపతికి మొదటిఘాట్‌లో దిగుతుండగా 7వమైలు వద్ద ప్రమాదవశాత్తు ఇంజన్ ఆయిల్‌కారణంగా అదుపుతప్పి చిన్నపాటి లోయలో పడింది. కారు బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు స్వల్పగాయాలకు గురయ్యారు. వెంటనే వెనుకనే వచ్చిన ఆర్టీసి బస్సు కూడా డీజిల్‌కారణంగా బ్రేక్‌లు పడక డివైడర్‌ను ఢీకొని పక్కకు వరిగింది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది. కారులో ఉన్న క్షతగాత్రు లను టిటిడి విజిలెన్స్ సిబ్బంది తిరుమల అశ్వనీకి తరలించారు. కాగా ఘాట్‌రోడ్లపై తరచూ వాహనాల ఇంజిన్ ఆయిల్ కారి ఈ ప్రమాదాలు జరు గుతున్నాయి. తరచూ ద్విచక్ర వాహనదారులు మొదటిఘాట్‌లో ప్రమాదాల బారిన పడతున్నారు.

# టిటిడి ట్రస్టులకు దాత భారీ విరాళం



**తిరుమల,జనవరి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో దాత భారీమొత్తంలో విరాళాలను అందించాడు. తమిళనాడు చెన్నైకి చెందిన వర్ధమాన్‌జైన్ ఆదివారం ఉదయం 6కోట్ల రూపాయలు డిడిలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఇందులో ఎస్వీబిసి ట్రస్ట్‌కు 5కోట్లు రూపాయలు, ఎస్వీ గోసంరక్షణ పథకానికి కోటిరూపాయలు వినియోగించాలని దాత కోరారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులకు శ్రీవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. గతంలోనూ పలుమార్లు పెద్దమొత్తంలో పలు పథకాలకు దాత విరాళాలందించారు.

pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం : ప్లాట్ నెం.6 & 7, 3వ అంతస్తు, మమతా నగర్ కాలనీ, కెనరా బ్యాంక్ ప్రక్కన, నాగోల్, హైదరాబాద్-500068

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

[illegible]

HOU/UPL/0622/1007631 B.O.: ఉప్పల్

ప్రదేశం : ఉప్పల్, తేదీ: 18.01.2025

వార్త

ఆకలి రుచి ఎరుగనట్టే మనకు అత్యవసరమైన దాంట్లో తప్పులు కనిపించవు.

-ఆస్కార్‌వైల్డ్

# మారణకాండకు ముగింపు

మరుభూమిగా మారుతున్న దేశానికి ఊరట లభించింది. ఏడాది కాలంగా జరుగుతున్న మారణకాండకు తెరపడింది. ఎట్టకేలకు కాల్పుల విరమణకు ముందుకురావడం, ఆపై ఇరుదేశాల్లోని జైళ్లలో ఉన్న ఖైదీలను విడుదల చేసుకోవడం అన్నరెండే రెండు అంశాలపై ఈకాల్పుల విరమణ ఒప్పందం ముగిసింది. ఒక చిన్న గల్ఫ్‌దేశం ఖతార్ ఇందుకు నెరపిన మధ్యవర్తిత్వం మంచిఫలితాలే ఇచ్చిందని చెప్పాలి. సుమారు 40వేలమందికిపైగా మరణించడం లక్షలాదిమంది నిరాశ్రయులు కావడం లేదా ఇతరదేశాలకు శరణార్థులుగా వెళ్లపోవడం వంటి సంఘటనలతో పాలస్తీనా దేశంమొత్తం ప్రపంచ చిత్రపటంలో కనుమరుగయ్యే ప్రమాదం నెలకొంది. ఈతరుణంలో కాల్పుల విరమణ ఒప్పందం తెరపైకి రావడం పాలస్తీనా ప్రజలకు కొండంత ఊపిరిపోసినట్లయిందని చెప్పాలి. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఉక్రెయిన్‌పై యుద్ధం, పాలస్తీనాపై దాడులు వంటివి నిలిపివేస్తానని ఒక్కరోజు ఆలస్యం జరిగినా ఉపేక్షించనని ప్రకటించిన ట్రంప్ అనుకున్నట్లుగానే ఈ విరమణ ఒప్పందానికి మిత్రదేశం ఇజ్రాయెల్ ముందుకు వచ్చింది. ఆ దేశ కేబినెట్ కూడా ఇందుకు ఆమోదం తెలపడమేకాదు వెనువెంటనే అమలుకు తెచ్చింది. ఈజిప్ట్, అమెరికా, ఖతార్‌దేశాల మధ్యవర్తిత్వంతో ఎట్టకేలకు పాలస్తీనాలో మారణహోమం ముగిసిందనే విశ్వసించాలి. ప్రపంచ దేశాలు ఎంత అరిచి గీ పెట్టినా పట్టించుకోని ఇజ్రాయెల్ హఠాత్తుగా కాల్పుల విరమణ ఒప్పందానికి దిగివచ్చిందంటే అగ్రరాజ్యం వత్తిళ్లేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. మూడు దశల ఒప్పందంలో కాల్పుల విరమణతోపాటు బందీల విడుదల కూడా జరగాలి. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని తెలియడంతోనే దేశదేశాల్లో తలదాచుకుంటున్న పాలస్తీనా వాసులు తిరిగి స్వదేశానికి చేరుకుంటున్నారు. ఇజ్రాయెల్‌పై దాడిచేసి గత ఏడాది అక్టోబరు నెలలో హమాస్ వందలాది మందిని చంపి వేయడంతోపాటు కొన్ని వందల మందిని కిడ్నాప్ చేసి పట్టుకుని పోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ప్రారంభమైన ఈ మారణహోమం చివరకు హమాస్ అగ్రనేతల అంతం కూడాచవిచూసింది. మొత్తం హమాస్ ను తుడిచిపెట్టే లక్ష్యంతో పనిచేసిన ఇజ్రాయెల్ గాజా నగరంలో రక్తపుటేరులు పారించింది. ఓవైపు కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వస్తున్నదని చెపుతున్నా మరోపక్క గాజాలో 50కిపైగా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఏడాది కాలంగా ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య జరిగిన యుద్ధంలో ఎక్కువ నష్టపోయింది కూడా పాలస్తీనాయే. నగరాలకు నగరాలే ధ్వంసం అయ్యాయి. ఇజ్రాయెల్ ప్రయోగించిన క్షిపణుల తీవ్రతకు బహుళ అంతస్తుల భవనాలు నేలమట్టం అయ్యాయి. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 46 వేలమందికిపైగా చనిపోయారని చెపుతున్నా లెక్కకు రాని మరణాలు ఎన్నెన్నో ఉన్నాయి. ఓ పక్క డీల్ కుదిరిందని ప్రకటించినా కూడా ఇజ్రాయెల్ తన దాడుల పరంపరను కొనసాగించింది. స్పష్టమైన లక్ష్యాలపై జరిపిన దాడుల వల్ల సుమారు 100మందికిపైగా చనిపోగా కొన్ని వందల మంది తీవ్రగాయాలపాలయ్యారు. అటు ఐక్యరాజ్యసమితి చెప్పినా, ఇటు అంతర్జాతీయ నేర న్యాయస్థానం అరెస్టు వారంట్లు జారీచేసినా కూడా ఇజ్రాయెల్ వెనక్కి తగ్గలేదు. హమాస్ అంతమే లక్ష్యంగా ముందుకు సాగింది. కానీ ఈలోపు అమెరికాలో అధికార మార్పిడి జరుగుతుండటం, రిపబ్లికన్లు మళ్లీ అధికారంలోకి వస్తుండటంతో పరిణామాలు కూడా శరవేగంగా మారిపోయాయి. కాల్పులవిరమణ విజయం తమదంటే తమదని అటు డెమొక్రాట్లు, ఇటు రిపబ్లికన్లు ఎవరికివారు చెప్పుకుంటున్నా బాధిత దేశంలో మాత్రం ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. మరుభూమిగా మారిన దేశంలో ఇక నుంచి అయినా ప్రశాంత జీవనం సాగించేందుకు వీలుకల్పించిన మధ్యవర్తులను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు. అందుకు దారితీసిన పరిస్థితులే అప్పట్లో అలా అలుముకున్నాయి. తొలిదశలో 42 రోజులపాటు కాల్పుల విరమణ అమలుకు వస్తుంది. 33మంది బందీలను కూడా విడుదలచేయాలన్న షరతులున్నాయి. మొదటిదశ అమలు బాధ్యత మాపై ఉందని మధ్యవర్తిత్వం వహించిన ఖతార్ కూడా ప్రకటించింది. జనసాంద్రత ఎక్కువఉన్న ప్రాంతాల నుంచి ముందు ఇజ్రాయెల్ తన బలగాలను ఉపసంహరించుకోవాలి. అంతేకాకుండా నిరాశ్రయులైన పాలస్తీనియన్లను వారివారి నివాసాలకు వెళ్లేందుకు స్వేచ్ఛనివ్వాలని ఖతార్ ఈ ఒప్పందం మౌలిక సూత్రాలను వివరించింది. మూడు దశల ఒప్పందం అమలైతే గాజాలో యుద్ధకాండ శాశ్వతంగా ముగిసినట్లవుతుందని అమెరికా కూడా ప్రకటించింది. గాజా అధికారుల లెక్కల ప్రకారం చూస్తుంటే సుమారు 24లక్షలమంది నిరాశ్రయులయ్యారు. యుద్ధ తంత్రంలోభాగంగా వారికి ఆహారం మంచినీరు, విద్యుత్ వంటి సరఫరాలను కూడా ఇజ్రాయల్ కట్టడి చేయడంతో ఆకలి దప్పులతో గాజావాసులు అలమటించిపోయారు. ప్రపంచదేశాలు, ఐక్యరాజ్యసమితి వంటివి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేస్తేతప్ప ఇజ్రాయెల్ శాశ్వత శతృత్వం కొని తెచ్చుకోకుండా కొన్ని సడలింపులు ఇచ్చింది. ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలా కాకుండా ఏడాది కాలంలోనే పాలస్తీనా ఇజ్రాయెల్ సమస్యను కొలిక్కితీసుకురావడం మంచిపరిణామం. యుద్ధాల శకం ముగిసిందని, చర్చలు సంప్రదింపులతోనే శాంతియుత పరిష్కారాలు అనివార్యమన్నది రుజువైంది.

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.



-గోల్డ్‌స్మిత్

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



-శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



## కేసుల పురోగతి ఎక్కడ?

తిరుమల స్వామి వారి దర్శనంటికెట్లలో పలు అక్రమాలపై నిత్యం పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అక్రమాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినా తదుపరి చర్యలు శూన్యం! అలాగే పింక్ డైమండ్ అదృశ్యం కేసు నుంచి కల్తీ నెయ్యి దర్యాప్తు వరకు ఎటువంటి పురోగతి కానరావడం లేదు. ఇందుకుబాధ్యులు ఎవరు? స్వామివారి దర్శనానికి ప్రక్కరాష్ట్రాల నుంచి వచ్చిన వారు రాజకీయ విమర్శలు చేస్తున్నా పట్టించుకోరు. ఇంకా దర్యాప్తులు, కేసులు నమోదులు ఎవరిని మభ్యపెట్టడానికి? దేవస్థానం పాలకమండలి, అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలి! పదవులుఅలంకారప్రాయానికి, శాలువాలుకట్టడానికికాదు. ప్రతి ఒక్కరిలో జవాబుదారీ తనం ఉండాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఆరోగ్య కార్డులను విడుదల చేయాలి

గత కొన్నేళ్లుగా సీనియర్‌సిటిజన్లు తమన్యాయమైన కోర్కెలు తీర్చమని ప్రధానమంత్రి గారికి ఎన్ని విన్నపాలు చేసినా ఇవేమీ ఆయన చెవికెక్కకపోవడంతో సామాన్య జీవి తాలు అనేక ఆర్థికసమస్యలతో సతమతమవుతున్న వారు పండుగలు, పబ్బాలు కుటుంబ సభ్యులతో సంతోషాలు, ఆనందాలతో గడపలేకపోతున్నారు. వీరికి కావలసిన ముఖ్యమైన కోర్కెలు ఏమంటే రైళ్లలో రాయితీలు, ఎంప్లాయిస్ పెన్షను స్కీము 1995 వారి పెన్షన్లు, వెయ్యి రూపాయల నుండి రూ.9000 రేపు సమర్పించబోయే వార్షిక బడ్జెట్లో పెంచడం, ఆయుష్మాన్ భారత్ ఐదు లక్షల ఆరోగ్య కార్డులను విడుదల చేయడం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## కల్లోల పరిస్థితి

ప్రపంచంలో కల్లోల పరిస్థితిని ఎదుర్కొంటుంది. అది వాతావరణ మార్పులపరంగా కావొచ్చు. వరదలాగా ప్రవహించే సాంకేతిక ప్రవాహం వల్ల కావొచ్చు. అయితే ఈ పరిస్థితిలో మనిషికి కావాల్సింది ఉపాధి మాత్రమే అయితే గ్రామ స్వరాజ్యాన్ని రూపకల్పన చేయడంలో ఉపాధి హామీ పని మరింత విస్తారం అయింది. దానిని ఇంకా పూర్తిస్థాయిలో పండ్ల పెంపకానికి, కూరగాయల సాగుకు, నీటి నిల్వకు మరింత ఎక్కువ స్థాయీ ప్రాధాన్యత ఇవ్వాలి ఉపాధి హామీ మరింత విస్తరించాలి.

- భారత అవినాష్, జనగామ

## తీరని అన్యాయం

ధాన్యం సేకరణలో రైతుకు తరతరాలుగా తీరని అన్యాయం జరుగుతోంది. రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కల్లాల్లో ధాన్యం పెట్టుకొని విక్రయించడానికి ఎదురుచూస్తున్న రైతు బలహీనతను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తుంటే ప్రభుత్వ పరంగా చర్యలు బలహీనంగా వున్నాయని రైతాంగం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మన వ్యవస్థలో దళారులవలన ధాన్యం రైతులకుదక్కాల్సినసొమ్ములో నేరుగా30దక్కకుండా పోతోంది. మిల్లర్లు-దళారుల దోపిడీని నిలువరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత వుంది. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంలో 90 శాతానికి పైగా రైతుల పేరిట దళారులే సేకరించారని మీడియా వార్తలు తెలియజేస్తున్నాయి. ఇప్పటివరకు తాము సేకరించామని చెబుతున్న ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకారం రైతులకు రూ.5,397 కోట్లు చెల్లించినట్టుగా తెలుస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలుతీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమీషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో వుండటం వల్ల ప్రజలకు కాలవసిన సమాచారం సకాలంలో రాకపోవడంవల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేకప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి వుంచారు. అధికారులకు అవగాహన లేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## పెన్షన్ చెల్లింపు చేయాలి

ఏపి సచివాలయంలో సిబ్బందిలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. గతంలో పెన్షన్ చెల్లింపుల్లో ఉన్న సహాయం లేదు. అయినా పింఛను అతివేగంగా ఇవ్వాలని, నిబంధనలతో పనిభారం సహజంగా పెరుగుతుంది. కొన్నిచోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జాబ్‌కార్డు ఇవ్వడం సరైనదే దానితోపాటు వాస్తవ పనిభారం, సిబ్బంది సంఖ్య ప్రాతిపదికన ఇస్తేప్రజలకు, సిబ్బందికి టార్గెట్ టైంలో అన్ని విధులు చక్కగా నిర్వహించగలరు.

-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# మానవ అక్రమ రవాణా దోపిడీకి పరాకాష్ట

**మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేక మార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కను గొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి.**

డాక్టర్. పిఎస్. చారి

మానవ అక్రమ రవాణా అనేది దోపిడీ ప్రయోజనం కోసం బలవంతం, మోసం ద్వారా వ్యక్తులను ఎంపిక చేయడం, రవాణా చేయడం, బదిలీచేయడం, ఆశ్రయం కల్పించడం లేదా స్వీకరించడం. ఈదోపిడీలో బలవంతపు శ్రమ, లైంగిక బానిసత్వం లేదా ఇతర రకాల వాణిజ్య లైంగిక దోపిడీలు ఉండవచ్చు. ఇది తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన ఆధునిక బానిసత్వ రూపం. ప్రతి సంవత్సరం, యునైటెడ్‌స్టేట్స్‌తో సహా మిలియన్ల కొద్దీ పురుషులు, మహిళలు, పిల్లలు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా చేయబడుతున్నారు. ఇది ఏ సంఘంలోనైనా జరగవచ్చు. బాధితులు ఏ వయస్సు, జాతి, లింగం లేదా జాతీయత అయినా కావచ్చు. హింస, తారుమారు చేయడం, మంచి జీతంతో కూడిన ఉద్యోగాల గురించి తప్పుడు వాగ్దానాలు, శృంగార సంబంధాలు మొదలైన వాటికి బాధితులను ఆకర్షించడానికి అక్రమ రవాణాదారులు (ట్రాఫికర్లు) ఈ వివిధ పద్ధతులను ఉపయోగించవచ్చు. మానసిక లేదా భావోద్వేగ దుర్బలత్వం, పేదరికం, నిరుద్యోగం, జ్ఞానంలేకపోవడం, విచ్ఛిన్నమైన కుటుంబాలు, సాంస్కృతికపద్ధతులు, సామాజిక భద్రతావలయం లేకపోవడం, సహజ విపత్తులు, రాజకీయ అస్థిరతతోసహా వివిధకారణాల వల్ల సులభంగా లక్ష్యంగా చేసుకునే వ్యక్తుల కోసం ట్రాఫికర్లు వెతుకుతారు. భాషాఅవరోధాలు, వారిట్రాఫికర్ల భయం, చట్టాన్ని అమలు చేసేవారి భయం తరచుగా బాధితులను సహాయం కోరకుండా చేస్తుంది. దీనితో మానవ అక్రమరవాణా బాధితులు వారి అక్రమ రవాణా అనుభవం సమయంలో, తర్వాత వినాశకరమైన మానసిక ప్రభావాలను అనుభవించవచ్చు. చాలామంది ప్రాణాలతో బయటపడిన వారు నిరాశ, జ్ఞాపకశక్తి కోల్పోవడం, సంబంధాలలో ఇబ్బందులు, ఆందోళన, భయం, అపరాధం, అవమానం, ఇతర తీవ్రమైన మానసిక గాయాలను అనుభవించవచ్చు. మానవ అక్రమరవాణా తరచుగా 'ఆధునిక బానిసత్వం'తో పోల్చబడిన మానవ హక్కుల నేరం ఏసమయంలోనైనా ప్రపంచవ్యాప్తంగా 27 మిలియన్ల మంది బాధితులను ప్రభావితం చేస్తుందని అంచనా వేయబడింది. ఒక నివేదిక ప్రకారం, మానవ అక్రమరవాణాలో (79శాతం) లైంగికదోపిడీ. లైంగికదోపిడీకి గురవుతున్న వారిలో ప్రధానంగా మహిళలు, బాలికలు ఉన్నారు. ఆశ్చర్యకరంగా 30శాతం దేశాల్లో, అక్రమ రవాణాదారులలో మహిళలే అత్యధికంగా ఉన్నారు. లైంగిక దోపిడీకి సంబంధించిన అక్రమ రవాణాకంటే బలవంతపు శ్రమతక్కువ తరచుగా కనుగొనబడింది. ప్రపంచవ్యాప్తంగా, అక్రమ రవాణా బాధితుల్లో దాదాపు 20శాతంమంది పిల్లలున్నారు. ఒక నివేదిక ప్రకారం, గుర్తించబడిన ఆఫ్రికన్ బాధితులు అత్యధిక సంఖ్యలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. మొత్తంగా, 2022లో కనీసం 162 వేర్వేరు జాతీయులు 128 వేర్వేరు దేశాలకు రవాణా చేయబడ్డారు. డ్రగ్స్ అండ్క్రైమ్‌పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ప్రచురించిన వ్యక్తుల అక్రమ రవాణాపై నివేదిక 2024 గ్లోబల్ రిపోర్ట్ 156 దేశాలను కవర్చేస్తుంది. 2019,2023 మధ్య కనుగొనబడిన ట్రాఫికింగ్ కేసులను విశ్లేషించడం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు ప్రతిస్పందన అందిస్తుంది. 2019తో పోలిస్తే 2022లోప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన ట్రాఫికింగ్ బాధితుల సంఖ్యలో 25 శాతం పెరుగుదలను నివేదిక నమోదు చేసింది. 2019, 2022 మధ్య, బలవంతపు కార్మికుల కోసం అక్రమ రవాణాకోసం గుర్తించబడిన ప్రపంచవ్యాప్తంగా బాధితుల సంఖ్య 47 శాతంపెరిగింది. 2024 ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ (టిఐపి) నివేదిక బాధితుల గుర్తింపు, నేర ఆరోపణలు మార్పులలో ప్రాంతీయ వ్యత్యాసాలను హైలైట్ చేస్తూ వ్యక్తుల అక్రమరవాణాపై వివరణాత్మక గణాంకాలను అందిస్తుంది. ప్రపంచస్థాయిలో 133,943 మంది బాధితు



లను గుర్తించారు. 7,115 మంది దోషులుగా నిర్ధారించబడ్డారు. ఆఫ్రికాలో 21,877 మంది బాధితులను గుర్తించారు. 758 దోషులు తూర్పుఆసియా, పసిఫిక్‌లో 6,543 మంది బాధితులు గుర్తించబడ్డారు. 1,802మంది దోషులు, ఐరోపాలో 32,996 మంది బాధితులు గుర్తించబడ్డారు. 1,667 దోషులు, దక్షిణమధ్య ఆసియాలో 50,815 మంది బాధితులు, 1,245మందిదోషులు, పశ్చిమ అర్ధగోళంలో18,292 మంది బాధితులు గుర్తించారు. 873 మందిదోషులుగా గుర్తించబడ్డారు. 2024 శ్రేణి ర్యాంకింగ్‌లు ట్రాఫికింగ్ బాధితుల రక్షణచట్టం కనీస ప్రమాణాలకు అనుగుణంగా దేశాలు చేసే ప్రయత్నాల ఆధారంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్‌ఎస్టేట్ దేశాలను నాలుగు అంచెలుగా వర్గీకరిస్తుంది. ఒకటవ అంచెలో దేశాలు పూర్తిగాచట్టం ప్రమాణాలకు అనుగుణంగాఉన్నాయి. ఉదా. అర్జెంటీనా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, రిపబ్లిక్ ఆఫ్కొరియా. రెండవ అంచెలో దేశాలు పూర్తిగా చట్టం ప్రమాణాలకు అనుగుణంగా లేవు. కానీ గణనీయమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉదా. భారతదేశం, ఇజ్రాయెల్, దక్షిణాఫ్రికా. మూడవ అంచెలో చట్టం ప్రమాణాలను అందుకోని దేశాలు. ఉదా. ఆఫ్ఘనిస్తాన్, చైనా, రష్యా. నాల్గవ అంచెలో చట్టం ప్రమాణాలకు ప్రయత్నాలు చేయనివి. భారతదేశంలో మానవ అక్రమరవాణా, భారతచట్టం ప్రకారం చట్టవిరుద్ధమైనప్పటికీ, ఒక ముఖ్యమైన సమస్యగా మిగిలిపోయింది. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ బలవంతపు, బంధిత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రజలుతరచుగా భారతదేశం ద్వారా అక్రమంగా రవాణా చేయబడుతున్నారు. బలవంతపు, బంధిత కార్మికులపై విశ్వసనీయమైన అధ్యయనం పూర్తికానప్పటికీ, ప్రభుత్వేతర సంస్థలు20 నుండి 65 మిలియన్ల మంది భారతీయులను ఈసమస్య ప్రభావితం చేసినట్లు అంచనావేసింది. భారతదేశంలో వివిధకారణాల వల్ల పురుషులు, మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యారు. వాణిజ్యపరమైన లైంగికదోపిడీ బలవంతపు వివాహాల ప్రయోజనాల కోసం దేశంలో మహిళలు బాలికలు అక్రమ రవాణా చేయబడుతున్నారు. ముఖ్యంగా పురుషులకు అనుకూలంగా లింగనిష్పత్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పిల్లలలో గణనీయమైన భాగం ఫ్యాక్టరీ కార్మికులుగా, గృహ సేవకులుగా, యాచకులుగా, వ్యవసాయ కార్మికులుగా బలవంతపు పనికిలోనవుతున్నారు. కొన్ని తీవ్రవాద తిరుగుబాటు గ్రూపులచే సాయుధ పోరాటయోధులుగా ఉపయోగించబడ్డారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం నేపాల్ బంగ్లాదేశ్ నుండి అక్రమరవాణా చేయబడిన మహిళలు బాలికలకు భారతదేశం కూడాగమ్యస్థానంగా ఉంది. సర్కస్లలో బలవంతపుపనికోసం నేపాలీపిల్లలను కూడా భారతదేశానికి రవాణా చేశారు. వాణిజ్యపరమైన లైంగిక దోపిడీకోసం భారతీయమహిళలను మధ్యప్రాచ్య దేశాలకు రవాణా చేశారు. భారతదేశం 2011లో 2000 యునైటెడ్ నేషన్ ట్రాఫికింగ్ ఇన్పర్సన్స్ ప్రోటోకాల్‌ను ఆమోదించింది. భారత ప్రభుత్వం ఫిబ్రవరి2014లో మానవ అక్రమరవాణాకు వ్యతిరేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ప్రభుత్వం వాణిజ్యపరమైన లైంగికదోపిడీకి అక్రమ రవాణాకు జరిమానా విధించింది. అనైతికట్రాఫికింగ్ నిరోధక చట్టంద్వారా ఏడేళ్ల నుంచి యావజ్జీవకారాగార శిక్ష విధించబడుతుంది. భారత ప్రభుత్వం ట్రాఫికింగ్ నిర్మూలనకు కనీసప్రమాణాలను పూర్తిగాఅందుకోలేదు కానీ అలాచేయడానికి గణనీయమైన ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశంలోని రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలు అక్రమరవాణా నిరోధక ప్రయత్నాలకు ప్రాథమిక బాధ్యతను కలిగిఉంటాయి. కేంద్రప్రభుత్వం నుండి విధాన పర్యవేక్షణ ఉంటుంది. అన్నిరకాల అక్రమ రవాణాను నేరంగా పరిగణించేందుకు ప్రభుత్వం శిక్షాస్మృతిని సవరించలేదు. మానవ అక్రమరవాణాను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ చట్టాలు, జాతీయ విధానాలు ప్రభుత్వేతర సంస్థలతోపాటు అనేకమార్గాలున్నాయి. సామాజిక వర్గాల్లో అవగాహన కల్పించడం, స్నేహితులు, కుటుంబసభ్యులకు అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించడం, ఆధునిక బానిసలను కనుగొని, విడిపించడానికి, ప్రాణాలతో బయటపడిన వారికి సంరక్షణను అందించడానికి స్థానికపోలీసులతో కలిసిపని చేయడం మొదలైనవి. ఈసమాచార సాంకేతికయుగంలో కూడా మానవ అక్రమరవాణా ఉనికి మానవాళికి అవమానకరం. ప్రపంచదేశాలు సమగ్ర అవగాహనతో దీనినితొలగించాలి. ●

# ఆర్థిక వ్యవస్థలో మందగమనాన్ని అధిగమించలేమా?


శ్రీనివాస్ గౌడ్ ముద్దం

భారత ఆర్థిక వ్యవస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో 6.4శాతం వృద్ధి రేటును సాధించనుందని అంచనాగా ఉన్నట్టు ఇటీవల కేంద్ర సంస్థలు వెల్లడించాయి. అయితే ఇది గత నాలుగేళ్ల కనిష్ట స్థాయి కావడం ఆర్థిక విధాన నిర్వాహకుల, పెట్టుబడిదారుల మధ్య ఆందోళన రేకెత్తిస్తోంది. ఏదేమైనా ఈ మందగమనం కారణాలు, దుష్ప్రభావాలు, అలాగే దీన్ని అధిగమించేందుకు అవసరమైన అవకాశాలను పరిశీలించడం అత్యంత కీలకం. ప్రైవేటు రంగ పెట్టుబడులు ఆర్థికవృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తాయి. కానీ అనేక రంగాల్లో పెట్టుబడులు మందగించడం, పన్ను విధానాల్లో స్పష్టత లోపం, వడ్డీ రేట్లపెంపు వంటి అంశాలు ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం చూపించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం, వాణిజ్య యుద్ధాలు, రష్యా ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంశాలు భారత ఎగుమతులను ప్రభావితం చేశాయి. ముఖ్యంగా చైనావంటి ప్రధాన మార్కెట్లలో వృద్ధి మందగమనం మన దేశ ఎగుమతులపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. గ్రామీణ వినియోగం కొంత మెరుగుపడినా, పట్టణ వినియోగం, సాధారణవినియోగంలో ఆశించిన స్థాయివృద్ధి కనిపించడం లేదు. దీన్ని ద్రవ్యోల్బ ఉపాధి లోపం వంటి అంశాలు మరింతకుంచించాయి. ప్రభుత్వ వ్యయం 4.1శాతం పెరగడం పాజిటివ్ అనిపించినప్పటికీ, ఇది అంచనాలకు తక్కువ. మౌలిక వసతుల ప్రాజెక్టుల మీద మరింత వ్యయం అవసరమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వృద్ధి మందగమనం ఉద్యోగ కల్పనను నెమ్మదింప జేస్తుంది. ముఖ్యంగా నిర్మాణ, పరిశ్రమల రంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశంఉంది. ఆర్బీఐ వృద్ధి అంచనాలను 7.2శాతం నుండి 6.6శాతానికి తగ్గించడం ఆర్థిక స్థిరత్వంపై ప్రశ్నలను తెరమీదకు తెచ్చింది. వడ్డీ రేట్ల పెంపు, ద్రవ్యోల్బణ నియంత్రణమధ్య సరైన సమతుల్యత అవసరం. ఆరోగ్యకరమైన ఖరీఫ్, రబీ పంటలతో గ్రామీణ ఆదా యం మెరుగుపడే అవకాశం ఉంది. ఇది వినియోగాన్ని పెంచడంలో సహాయపడగలదు. దీనికోసం వ్యవసాయ రంగానికి మరింత సబ్సిడీలు, పంటల సరసమైన ధరలు అందించడం అవసరం. సేవల ఎగుమతులు భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. ఐటీ, టెలికాం, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో నిరంతరం బలపడే అవకాశాలు ఉన్నాయి. టెక్నాలజీ పై మరిన్ని పెట్టుబడులు పెడితే ఫలితాలు ఉంటాయి. మౌలిక సదుపాయాలు, రవాణా, నిర్మాణరంగాలకు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయవచ్చు. భారతదేశం ఇప్పటికే స్టార్టప్‌హబ్‌గా ఎదుగుతోంది. యువతకి ఉపాధి కల్పించడంలో ఇది కీలకం. అలాగే పన్నురాయితీలు వాణిజ్య పెట్టుబడులకు ప్రోత్సాహం అం దించాలి. ప్రైవేటు పెట్టుబడులను పెంచాలి. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ వాతావరణం కల్పించాలి. మౌలిక వసతుల నిర్మాణం చేపట్టాలి. రోడ్లు, రైళ్లు, నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టు లను వేగవంతం చేయడం ద్వారా ఆదాయంసృష్టించవచ్చు. ఉద్యోగ కల్పన కూడా ముఖ్యమైనది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేదిశగా పరిశ్రమల ఏర్పాటుకుప్రోత్సాహం అందించాలి. ఇకపోతే భారత ఆర్థికవ్యవస్థ 6.4 శాతంవృద్ధి రేటుతో ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో నిలుస్తున్నా, ఈవృద్ధి స్థిరంగా ఉండేందుకు ప్రైవేటు పెట్టుబడులను పెంచడం, వినియోగాన్ని మెరుగుపరచడం, వ్యవసాయ రంగంలో మరింత బలమైన మద్దతు కల్పించడం ద్వారా దీర్ఘకాలిక వృద్ధిని సాధించవచ్చు. ●

# విద్యాసంస్థల్లో ఎన్నికలు ఒక చారిత్రక అవసరం

నాదెండ్ల శ్రీనివాస్

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల రాజకీయాలు చారిత్రక అవసరమని జనవరి12న సిఎం రేవంత్ రెడ్డి ఓ సభలో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాల్లో సైద్ధాంతిక భావజాలం ఉన్నవారు లేకపోవడం వల్లే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని, విద్యార్థి రాజకీయాల్లో సిద్ధాంత పరంగా రాణించిన వారుంటే ప్రజాప్రతినిధులుగా అధికారంలో ఉన్నా, లేకపోయినా నమ్మిన సిద్ధాంతంకోసం దశాబ్దాలపాటు జీవితాలను త్యాగం చేస్తారని, ప్రజా సమస్యలపై విద్యార్థి సంఘాలు పోరాటాలు చేయడం వల్లనే చైతన్యం వస్తుందని, దాని ద్వారానే ఆయా సమస్యలు, పరిష్కారమవుతాయంటూ మాట్లాడారు. ఇదొక ఆహ్వానించదగ్గ పరిణామమే. అయితే ఇవి కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మనం ఆశిద్దాం. సుప్రీంకోర్టు 2005 డిసెంబర్ 2న ఇచ్చిన ఆదేశాల ప్రకారం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కేంద్ర మాజీ ముఖ్య ఎన్నికల అధికారి జేఎం లింగ్డో అధ్యక్షతన ఒక కమిటీ వేసింది. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో, విద్యార్థుల యూనియన్ ఎలక్షన్లను సమీక్షి ంచి తగిన సూచనలు చేయాలని కమిటీని నియమించింది. కమిటీ 2006 మే 26న రిపోర్ట్ ను సమర్పించింది. అదే ఏడాది సెప్టెంబర్ 22నసుప్రీంకోర్టు కమిటీ ప్రతిపాదించిన రిపోర్టును అమలు చేయాలని యూని వర్సిటీలకు, కాలేజీలకు సూచించింది. విద్యార్థి ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిటీ చాలా సూచనలు చేసింది. విద్యాసంవత్సరం మొదలైన 6నుంచి 8వారాల మధ్యలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ఈ ప్రక్రియ మొత్తం 10రోజుల వ్యవధి మించకుండా పూర్తిచేయాలి. దేశంలో ఉన్న యూనివర్సిటీల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడానికి శాంతి, స్వేచ్ఛాయుతమైన వాతావరణం ఏర్పాటు చేయాలి. పరిస్థితులు ప్రతికూలంగా ఉంటే ఆయా వర్సిటీల్లో నామినేషన్ పద్ధతిలో విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకోవాలి. ఐదు సంవత్సరాల తర్వాత నామినేషన్ పద్ధతి నుంచి నిర్మాణాత్మకమైన ఎన్నికల విధానానికి రావాలి. అంటే పార్లమెంటరీ తరహాలో పరోక్షంగా లేదా అధ్యక్ష తరహాలో ప్రత్యక్షంగా లేదా రెండు కలిపిన ఎన్నికల విధానం అనుసరించాలి. విద్యార్థి సంఘాల్లో ప్రతినిధులుగా రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే ఉండాలి. విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండాపని చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2006లో జేఎంలింగ్డో కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఐదేండ్ల నామినేషన్ పద్ధతిలో విద్యార్థి నాయకులను ఎన్నుకుని, ఆ తర్వాత విద్యార్థి యూనియన్ ఎలక్షన్స్ నిర్వ హించాలి. కానీ కోర్టు ఆదేశించి 17ఏండ్లు గడచినా మన తెలంగాణతో సహాచాలా రాష్ట్రాల్లో అది ఆచరణలోకి రాలేదు. కేంద్ర విశ్వవిద్యాలయాలైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ, రాష్ట్రస్థాయిలో కేరళ, పశ్చిమ బెంగాల్,



అస్సాం, రాజస్థాన్, పంజాబ్ తదితర వర్సిటీల్లో కొన్నిచోట్ల మాత్రమే విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగిలిన రాష్ట్రాల్లో ఇప్పటివరకు విద్యార్థి సంఘాల ఎన్నికలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం లేకుండాపోతుంది. విద్యలో కాషాయికరణ, ప్రైవేటీకరణ, ఫీజుల దోపిడీ, ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, నిరుద్యోగం, కులం, మతం, ప్రాంతాల పేరుతో విద్వేషాలు సృష్టించడం ఇలా విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేసే అనేక వైపరీత్యాలు జరుగుతున్నా విద్యార్థులు కనీసం వారి హక్కుల కోసం గళంఎత్తలేని అచేతన స్థితిలో ఉంటున్నారు. దీనివల్ల ప్రశ్నించే తత్వం తగ్గిపోతోంది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకొని సంఘ విద్రోహశక్తులపై చదువుతూ పోరాటం, చదువుకై పోరాటం చేసేవాడే విద్యార్థి. అలాంటి విద్యా ర్థుల నిస్వార్ధపు ఆలోచనలు, చర్యలు దేశ నిర్మాణానికి, ప్రగతికి దోహదంచేస్తాయి. ఇలా యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘాల నేతలుగా ఎదిగిన అనేకమంది నేడు దేశంకోసం, ప్రజలకోసం నిర్విరామంగా అలుపెరుగని పోరాటాలు నిర్వ హిస్తున్నారు. ఇలా నిస్వార్థంగా పనిచేసేందుకు ఒక్క వామ పక్షాలు తప్ప మిగతా రాజకీయాల్లోకి వచ్చే నాయకులు తగ్గిపోతున్నారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు జరిగిన కాలంలో విద్యావ్యవస్థను పరిశీలిస్తే నాయకులు, విద్యార్థులంద రూ సామాజిక స్పృహతో చైతన్యంగా ఉండేవారు. అందు వల్లనే ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీల దాకా విద్యార్థి, టీచర్ నిష్పత్తి ప్రకారం నిరంతరం అధ్యాపకుల నియామకాలు జరిగాయి. నాణ్యమైన విద్యాబోధనడిమాండ్ చేయడంతోపాటు కాలేజీ, హాస్టల్ ఫీజులు సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వంతో పోరాటాలు చేసేవారు. అంతేకాకుండా ప్రశ్నించేతత్వం ప్రతి విద్యార్థిలో ఉండడంతో విద్యాసంస్థలు కూడా బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో పనిచేసేవి. ఒక్క విద్యాసంస్థలకే పరిమితం కాకుండా సామాజిక ఉద్యమాల్లో కూడా విద్యార్థులు కీలకపాత్ర పోషించారు. ఉదాహరణకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం రాజకీయ పార్టీల పోరాటం కంటే విద్యార్థులు ముందుండి వీరోచితంగా ఉద్యమించడంవల్లనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైంది. ఈ పోరాటాలు సమాజం పట్ల విద్యార్థి నాయకులకు, విద్యార్థులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తాయి. దేశంలో ప్రస్తుతం విద్య, ఉపాధి రంగాల్లో రాజకీయ ప్రభావం లేని వ్యవస్థ అంటూలేదు. ప్రస్తుతం చాలామంది రాజకీయ నాయకులు వారు పదవుల్లో ఉండగానే మరో పక్క వారి వారసులను రాజకీయ రంగప్రవేశం చేయించి, భవిష్యత్ తరాలపై రాజకీయ నాయకులుగా బలవంతంగా రుద్దుతున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇదే తరహా రాజకీయం నేడు నడుస్తున్నది. ఈ పోకడలను మనం ప్రోత్సాహించినా, కొనసాగించినా ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా మారి, ఫాసిజం వైపు దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ప్రజాస్వామ వాదులు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు విద్యాసంస్థల్లో ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. ●

20-1Pg5.qxd:20-1Pg5.qxd 1/1/02 7:37 AM Page 1



# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభమేళా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ





**న్యూఢిల్లీ, జనవరి 19:** ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల వర్గాలప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు. ప్రపంచ దేశాలప్రజలు ప్రయాగరాజ్‌కు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారని తెలిపారు. కుంభ మేళాకు పెద్దసంఖ్యలో వస్తున్న యువతను అభినందించారు. దేశంలోని యువత తమ ఆచార సాంప్రదా యాలను తెలుసుకున్నపుడే మన మూలాలు బలపడతాయన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచదేశాలనుంచి వస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకారణమని చెప్పారు. మహాకుంభ్‌మేళా అన్ని ప్రాంతాలు, అన్నివర్గాలప్రజలను ఒకేవేదికపైకి తీసుకువచ్చిందని తెలిపారు. మనసులో మాట పేరుతో ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడారు. అయితే ఈనెలలో చివరి ఆదివారం అయిన జనవరి 26న గణతంత్రదినోత్సవం కావడంతో మూడో ఆదివారం మన్‌కీబాత్ 118వ ఎపిసోడ్‌ను ప్రసారం చేసారు. ఈ గణతంత్ర దినోత్సవం చాలా ప్రత్యేకమైనదని, ఈ సంవత్సరం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలుపూర్తవుతుందని మన పవిత్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగపరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టంచేస్తోందని ప్రధాని కొనియాడారు. ప్రజాశక్తిని బలోపేతంచేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఎక్కువ ఆకర్షితులవుతున్నారని ప్రధాని మోడీ అన్నారు. దీనితో స్టార్టప్ ఇండియా రూపు దిద్దుకుంటున్నదని సమాజంలో పరిస్థితులు మారిపోతున్నాయని అన్నారు. దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని దేశాభి వృద్ధిలో మహిళలు కీలకపాత్రపోషిస్తున్నారని వెల్లడించారు. నేటి ఆధునిక భారత్‌యువత తమ అభివృద్ధిగురించి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కృషిచేస్తుందని వెల్లడించారు. దీపక్ నబం అనే వ్యక్తి తాను స్థాపించిన స్టార్టప్ సంస్థ ద్వారా నిరాశ్రయులకు సాయంచేస్తున్నాడని ప్రశంసించారు. ఈనెల 25వ తేదీ జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సంఘం ఎన్నికలప్రక్రి యను ఎప్పటికప్పుడు ఆధునీకరించి పటిష్టం చేస్తున్నదన్నారు. ప్రజాశక్తిని బలోపేతం చేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తూ నిష్పక్షపాతంగా పోలింగ్‌ప్రక్రియ నిర్వహిస్తుందని కొనియాడారు. అయోధ్య రామ మందిరం వార్షికోత్సవంపై మాట్లాడిన మోడీ ఇది ఎంతో పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.



# అమలులోకి 'గాజా' శాంతి ఒప్పందం..

## -చివరి వరకు ఇజ్రాయెల్ దాడులు!

**జెరూసలేం, జనవరి 19:** గాజాలో ఎట్టకేలకు కాల్పులు విరమణ ఒప్పందం అమలులోకి వచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకే ఇది అమలులోకి రావాల్సి ఉండగా దాదాపు మూడు గంటలు ఆలస్యమైంది. హమాస్ నుంచి ఇజ్రాయెలీ బందీల జాబితా విడుదలలో జాప్యం కావడంతో తొలుత శాంతి ఒప్పందం అమలుపై సందిగ్ధత నెలకొంది. చివరకు ముగ్గురు బందీల వివరాలను హమాస్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. దీంతో కాల్పుల విరమణ ఒప్పందం అమలుకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ముగ్గురు బందీలు నేడు విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 15 నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలుకుతూ ఇజ్రాయెల్-హమాస్‌లు ఇటీవల ఓ అంగీకారానికి వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. హమాస్ చెర నుంచి విడుదల కావాల్సిన బందీల జాబితా అందేవరకు ఒప్పందం అమలుకు ముందుకొచ్చే ప్రసక్తే లేదని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సేనలు గాజాపై దాడులు చేసినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందగా 25 మంది గాయపడినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో బందీల వివరాలు అందజేయడంలో ఆలస్యమైందని హమాస్ చెప్పింది. ఎట్టకేలకు వివరాలు వెల్లడించడంతో కాల్పుల విరమణ అమలుకు మార్గం సుగమమైంది.



## సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా జ్ఞానేంద్ర ప్రతాప్‌సింగ్

**గువాహతి, జనవరి 19:** అస్సాం పోలీస్ చీఫ్ జ్ఞానేంద్రప్రతాప్‌సింగ్‌ను కేంద్ర రిజర్వుపోలీస్ దళం సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్‌గా కేంద్రం నియమించింది. కేంద్ర వ్యక్తిత్వ మానవవనరులశాఖ ఈమేరకు నోటిఫికేషన్ జారీచేసింది. 1991 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సింగ్ అస్సాం మేఘాలయ కేడర్‌కు చెందినవారు. కేబినెట్ నియామకాల కమిటీ సింగ్ సిఆర్‌పిఎఫ్‌డిజి నియామకాన్ని ఆమోదించింది. ఆయన 2027 నవంబరు 30వరకూ ఈ పోస్టులో కొనసాగుతారు. సీనియర్ ఐపిఎస్ అధికారి విటుల్ కుమార్ ఇప్పటివరకూ ఇన్ ఛార్జిగా కొనసాగుతున్నారు. అప్పటిసిఆర్‌పిఎఫ్ డిజి అనీశ్ దయాల్‌సింగ్ డిసెంబరు 31వ తేదీ పదవీ విరమణ చేయడంతో అప్పటినుంచి వితుల కుమార్ ఇన్‌ఛార్జిగానే కొనసాగుతున్నారు.

# రైతునేతలతో చర్చలకు ప్రభుత్వప్రతినిధుల ఆహ్వానం

ఫిబ్రవరి 14న చండీఘర్‌లో చర్చలు

వైద్యచికిత్సలకు అంగీకరించిన రైతునేత దల్లేవాల్

నిరవధిక దీక్షలు ఉపసంహారించుకున్న 121 మంది రైతులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరివద్ద రైతు నాయకుడు జగ్‌జీత్ సింగ్ దల్లేవాల్ వైద్యచికిత్సకు అంగీకరించిన నేపథ్యంలో వైద్యులు ఆయనకు ముందుగా నిస్సత్తువను తొలగించేందుకు సెలైన్ ఎక్కిస్తున్నారు. అయితే దల్లేవాల్‌కు మద్దతుగా ఆదివారంనుంచి 121 మంది రైతులు ఖనౌరి నిరసన కేంద్రం వద్దనే దల్లేవాల్‌కు సంఘీభావంగా ఆమరణదీక్షను చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే దల్లేవాల్ వైద్య చికిత్స తీసుకునేందుకు అంగీకరించడంతో వారు తమ నిరవధిక దీక్షను ఆదివారంనుంచే ఉపసంహారించుకున్నారు. 70 ఏళ్ల దల్లేవాల్ గడచిన రెండు నెలలుగా ఆమరణదీక్షలో ఉన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి నేటివరకూ ఆయన చికిత్సలకు అంగీకరించలేదు. ముందుగా ప్రభుత్వం ఇచ్చిన డిమాండ్లను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఆతర్వాతనే తాను వైద్యసాయం పొందుతానని తెగేసి చెప్పడంతో అటు కేంద్రం, ఇటు పంజాబ్ రాష్ట్రాలమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వచ్చేనెల 14వ తేదీ రైతుల డిమాండ్లపై చర్చించేందుకు కేంద్రం ఆహ్వానించడంతో దల్లేవాల్ తన దీక్షను కొంతమేర సడలించుకున్నారు. రోజురోజుకూ దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, ప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో 121 మంది రైతులు ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఇపుడు దల్లేవాల్ చికిత్సకు అంగీకరించడంతో 121 మంది రైతులు పండ్లరసం సేవించి తమ దీక్షను విరమించారు. డిఐజి మన్‌దీప్‌సింగ్ సిద్ధు, పాటియాలా సీనియర్ సూపరింటెండెంట్ నానక్‌సింగ్‌ల సమక్షంలో వారు దీక్షలు విరమించారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధిబృందం వ్యవసాయ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రియారంజన్ ఆధ్వర్యంలోరైతు నాయకుడు దల్లేవాల్ ఇతర రైతు ప్రతినిదులను కలిసి చర్చలుజరిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా కిసాన్‌మజ్దూర్‌మోర్చానేతలతో ముందురోజు వారిని సంప్రదించి ప్రభుత్వంతో చర్చలకు ఆహ్వానించారు. చండీఘర్‌లో వచ్చేనెల 14వ తేదీ చర్చలు పునఃప్రారంభం అవుతాయని రైతు నేతలు ఈసందర్భంగా ప్రకటించారు. ప్రభుత్వం నుంచి ఈ ప్రకటన రావడంతో దల్లేవాల్ వైద్య చికిత్సలకు అంగీకరించారు. ఇంట్రావీనస్‌డ్రిప్‌తో ఆయనకు వైద్యులు చికిత్సలు ప్రారంభించారు. అయితే రైతు పంటలకు కనీసమద్దతుధర చట్టబద్ధం చేసేంతవరకూ దల్లేవాల్ తన దీక్షను విరమించరని రైతునేతలు స్పష్టం చేసారు.

# తప్పచేస్తే కొడుకునైనా శిక్షించాల్సిందే..!

## నా కుమారుడు సంజయ్ శిక్షార్హుడే

## ఆర్జీకర్ ఆసుపత్రి కేసులో నిందితుడి తల్లి మీడియాకు వెల్లడి



**కోల్‌కత్తా, జనవరి 19:** ఆర్జీకర్ ఆసుపత్రి పిజి వైద్యవిద్యార్థినిపై హత్యాచారంకేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌ను కోల్‌కత్తా కోర్టు దోషిగా నిర్ధారించిన క్రమంలో ఆమె తల్లి స్పందించింది. తన కొడుకు తప్పుచేస్తే కచ్చితంగా తగిన శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన కుమారుడు చేసిన తప్పును ఓ మహిళగా ఎప్పటికీ క్షమించనని ఆగ్రహం వ్యక్తం చేసారు. తనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వైద్యురాలు పడిన బాధను నరకాన్ని అర్థం చేసుకోగలనని ఆవేదన వ్యక్తం చేసారు. నాకొడుకు చనిపోతే నేను ఏడుస్తానేమో కానీ ఓ యువతి పట్ల ప్రవర్తించిన తీరుకు సంజయ్‌కు జీవించే హక్కులేదని, ఆతడికి మరణశిక్ష విధించినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. వైద్యురాలు నాకు కూతురితో సమానం. కుమార్తెకు ఇటువంటి పరిస్థితి వస్తే ఏతల్లీ ఊరుకోదని ఆమె అన్నారు. ఈకేసుపై సుప్రీంకోర్టుకు వెళతారా అన్న ప్రశ్నపై సంజయ్‌సోదరి మాట్లాడుతూ ఆ ఉద్దేశ్యం తమకు లేదని తెలిపారు. అతడు ఇలాంటి దారుణానికి ఒడిగడతాడని తమెప్పుడూ అనుకోలేదన్నారు. అయితే నేరం జరిగిన ప్రాంతంలో సంజయ్‌తోపాటు మరికొంతమంది ఉన్నట్లు వివరాలు వస్తున్నాయని ఈ విషయమై సిబిఐ పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి తగిన శిక్ష విధించాలని కోరారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈకేసులో ముద్దాయికి ఎంతకాలం శిక్ష విదించబోయేది సోమవారం ప్రకటిస్తామని కోల్‌కత్తాలోని సీల్దా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ ప్రకటించారు. 31 యేళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన సంగతి తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత ఈకేసులో తీర్పువచ్చింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్థలాలిస్తే ఇళ్లు కట్టిస్తాం

## ప్రధాని మోడీకి కేజ్రీవాల్ మరోలేఖ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు మరింత సమీపిస్తున్న కొద్దీ ఆప్ జాతీయ కన్వీనర్ మాజీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ ప్రధాని మోడీకి లేఖాస్త్రాలను మరిన్ని సంధిస్తున్నారు. ఇప్పటికే రెండుమూడు లేఖలు సంధించిన కేజ్రీవాల్ తాజాగా మరో లేఖను రాసారు. ఢిల్లీలోప్రభుత్వ ఉద్యోగులందరికీ నివాసాలు ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. ఇందుకోసం ఒక స్కీమ్ తీసుకొచ్చి ఆ స్కీంద్వారా వారికి ఇఎంఐల రూపంలో నగదు చెల్లించే అవకాశం ఇవ్వాలన్నారు. ఆదివారం ఆయన మీడియాతోమాట్లాడుతూ ఢిల్లీప్రభుత్వానికి భూములు ఇవ్వండి. ప్రభుత్వ ఉద్యోగులు ఇళ్లునిర్మించుకోడానికి ఈభూమిని పంపిణీ చేద్దాం. రాజ్యాంగంప్రకారం దేశ జాతీయ రాజధాని ఢిల్లీలో భూపంపిణీ చేసే అధికారం అక్కడి రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఈ అంశం కేంద్రపరిధిలో ఉంది. అందుకే ప్రధానిమోడీకి లేఖ రాసానని అన్నారు. ఢిల్లీలోని పారిశుధ్య కార్మికులు గురించి కూడా లేఖలో మోడీకి వివరించామని కేజ్రీవాల్ తెలిపారు. ఎఎన్‌డీఎంసి, ఎంసిడిల్లోపనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నివాసం ఏర్పాటు ఎంతో అవసరమని వారికి రాయితీలు కల్పించి తక్కువ రేట్లకు భూమిని ఇస్తే వారు గృహాలు ఏర్పాటుచేసుకుంటారని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరిది కీలకపాత్రఅని వారు నగరానికి బ్యాక్‌బోన్ వంటి వారన్నారు. భూమికోసం వీరుతీసుకున్న రుణాన్ని నెలవారీ పద్ధతుల్లో తిరిగి చెల్లించే విధంగా స్కీం తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. వారు ప్రస్తుతం ప్రభుత్వం మం జూరు చేసిన వాటిల్లో నివసిస్తున్నారని అవి తాత్కాలికమేనని రిటైర్మెంట్ అయిన తర్వాత వారు ఆ గృహాలను వదిలేయాల్సిన పరిస్థితి ఉందని, శానిటేషన్ కార్మికులు వేరే ఇళ్లు కొనుక్కోవాలన్నా ఢిల్లీ వంటి మహానగరంలో అద్దెకు ఉండాలన్నా అదిభరించలేనంతగా ఉంది. అలా కాకుండా వారికి భూమిని ప్రభుత్వమే ఇచ్చి ప్రోత్సాహం ఇస్తే వారికి ఎ ంతోమేలుచేసిన వారిగా మిగిలిపోతామని లేఖలో అన్నారు. ఇటీవలే ఢిల్లీలో నివసిస్తున్న జాట్స్ కులస్తులను ఓబిసిలో చేర్చాలనే డిమాండ్‌తోప్రధానిమోడీకి లేఖరాసారు. ఓబిసిలో చేర్చడంవల్ల రాజస్థాన్ నుంచి వచ్చే జాట్స్ ఢిల్లీయూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందడంతోపాటు ఎయిమ్స్‌లోకూడా ఉద్యోగాలు పొందవచ్చన్నారు. అన్ని కేంద్ర ప్రభుత్వసంస్థల్లో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఢిల్లీలో వచ్చేనెల ఐదో తేదీ జరిగే ఎన్నికలకు సంబంధించి బిజెపి, కాంగ్రెస్, ఆప్ పార్టీలు పోటాపోటీప్రచారాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలోనే ముందురోజు తమ అధినేత కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగిందంటూ ఆప్ కేడర్ పెద్దఎత్తున నిరసనలకు దిగింది. రెండు పర్యాయాలు గెలిచిన ఆప్ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌సాధించేదిశగా వెళుతోంది. ఇదిలా ఉంటే బిజెపి, కాంగ్రెస్‌లు ఢిల్లీలో తమ పూర్వ వైభవాన్ని మళ్లీ తిరిగి తీసుకురావాలన్న పట్టుదలతో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తున్నాయి.



## నైజీరియాలో పేలిన పెట్రోల్ ట్యాంకర్

# 77 మంది ప్రాణాలు బుగ్గిపాలు

**అబుజా, జనవరి 19:** పశ్చిమ ఆఫ్రికా దేశం నైజీరియాలో ఓ పెట్రోల్ ట్యాంకర్ పేలడంతో 77 మంది మరణించారు. సెంట్రల్ నైజీరియాలోని నైజర్‌లో ఉన్న సులేజా ప్రాంతంలో కొంతమంది ఓ ట్యాంకర్ నుంచి మరో ట్యాంకర్‌లోకి జనరేటర్ ఉపయోగించి పెట్రోల్ పంపు చేస్తుండగా పేలుడు సంభవించింది. దీంతో పెట్రోల్‌ను పంప్ చేస్తున్న వారితోపాటు చుట్టుపక్కల పదుల మీటర్ల దూరంలో ఉన్న వారు కూడా మరణించినట్లు నైజీరియా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ తెలిపింది. ఈ ప్రమాదంలో మరో 25 మంది గాయపడ్డారని పేర్కొంది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. మృతుల్లో చాలామంది గుర్తించలేనంతగా కాలిపోయారని తెలిపింది. సరకు రవాణాకు సరైన రైల్వే వ్యవస్థ లేకపోవడంతో నైజీరియాలో ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతుంటాయి. రెండువారాల క్రితం డెల్టా స్టేట్‌లో ఫ్యూయల్ ట్యాంకర్ కోసం జరిగిన అల్లర్లలో ఐదుగురు మరణించారు. అదేవిధంగా గత యేడాది అక్టోబరులో పైప్‌లైన్ల నుంచి లీకవుతున్న పెట్రోల్‌ను పట్టుకోవడానికి జనాలు ఎగబడటంతో జరిగిన పేలుళ్లలో సుమారు 153మంది మృతిచెందారు. నైజీరియాలో ఆర్థిక పరిస్థితులు అంతకంతకూ దిగజారడంతో గత 18 నెలల్లో చమురు ధరలు 400 శాతం పెరిగాయి.



## రాహుల్‌పై గువాహతిలో కేసు నమోదు

**పాట్నా, జనవరి 19:** రాజ్యాంగపరిరక్షణకు కాంగ్రెస్‌పార్టీ దేశంతోనూ పోరాడుతోందని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయనపై అస్సాంలోని గువాహతి పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. మోన్‌జిత్ చాటియా అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేసారు. రాహుల్ వాక్‌స్వాతంత్ర్య పరిమితులను దాటారని అవిజాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పుకలిగిస్తాయని చాటియా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు అశాంతి తోపాటు వేర్పాటువాద భావాలుకలిగిన వారిని రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత రాహుల్‌కు ఉందని కానీ ఆయన అందుకు బలుదుగా అబద్ధాలు వ్యాప్తిచేసి దేశ ఐక్యతను సార్వభౌమత్వాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని చాటియా ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయాన్ని ఇటీవలేప్రారంభించారు. ఈ కార్యక్రమంలోనే రాహుల్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బిజెపి భారత్ దేశంపైనా కూడా రాజ్యాంగపరిరక్షణకు పోరాడుతున్నామని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను పలువురు కేంద్ర మంత్రులు తప్పుపట్టారు. కాంగ్రెస్ అసలు రూపం ఈవ్యాఖ్యలతో బయటకు వచ్చిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు మంత్రి జగ్‌ప్రకాష్ నడ్డా అన్నారు.

# జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు అందుబాటులోకి రైలుసేవలు



**రాంచీ, జనవరి 19:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్లు దాటాక తొలిసారిగా జార్ఖండ్‌లోని నాలుగు జిల్లాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి రానున్నది. ఖుంటి, సిమ్డేగా, గుమ్లా, చత్రా జిల్లాలను రైలుమార్గంతో అనుసంధానించనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రాంచీ డివిజన్ పరిధిలోకి వచ్చే ఈ రైల్వే ప్రాజెక్టు కోసం ప్రాథమిక సర్వే నివేదికను పూర్తి చేసినట్లు తెలిపింది. వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రైల్వే బోర్డుకు పంపినట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం ఉన్న రాంచీ-లోహర్దగా రైలు మార్గంతో గుమ్లా, ఖుంటి ,సిమ్డేగా జిల్లాలను అనుసంధానిస్తారు. అలాగే రాంచీ-హజారీబాగ్ రైలు మార్గంలో చత్రా జిల్లాను కలుపుతారు. జార్ఖండ్ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టు సర్వేను పూర్తి చేసింది. లోహర్దగా నుంచి గుమ్లా వరకు 55 కి.మీ., గుమ్లా నుంచి సిమ్డేగా వరకు 43 కిలోమీటర్లు, హతియా నుంచి ఖుంటి వరకు 20 కిలోమీటర్లు, హజారీబాగ్ నుంచి చత్రా వరకు 42 కిలోమీటర్ల మేర రైలు మార్గాన్ని నిర్మిస్తారు. మరోవైపు ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని ఏడు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్లు, ఇతర ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌ను గత యేడాది ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. రూ. 6,500 కోట్ల వ్యయంతో చేపట్టే మూడు రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.



మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్

# సైఫ్ ఆలీఖాన్‌పై దాడి నిందితుడు అరెస్టు

## షెహజాద్‌గా పోలీసులు గుర్తింపు

**ముంబయి,జనవరి 19:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడిని శనివారం అర్థరాత్రి దాటాక పోలీసులు థాణెలో అరెస్టు చేసారు. ఆదివారం ఉదయం డిసిపి దీక్షిత్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. ఈనెల 16వ తేదీ తెల్లవారు జామున 2 గంటలకు సైఫ్ ఆలీఖాన్‌పై దాడి జరిగింది. ఎఫ్ఐఆర్ నమోదుచేసాం. 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లామ్ షెహజాద్ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించాం. ఆతడిని అరెస్టుచేసాం. దొంగతనంచేయాలనే ఉద్దేశ్యంతోనే ఆతడు సైఫ్ నివాసంలోకి వెళ్లాడని డిసిపి తెలిపారు. ఆతడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిస్తే ఐదురోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. ఆతడు బంగ్లాదేశీ యుడని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించాడు. భారత్ వచ్చాక విజయ్‌దాస్‌గా పేరు మార్చుకుని ఆరునెలల క్రితం ముంబయి వచ్చాడని, భారతీయుడని చెప్పడానికి ఆతడివద్ద సరైన ఆధారాలు లేవన్నారు. బాంద్రాలోని సైఫ్‌నివాసంలో 16వ తేదీ తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ సంఘటన జరిగింది. సైఫ్ ఆతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలోకి వెళ్లాడని, దుండగుడినిచూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలువేయగా సైఫ్ అక్కడికి చేరుకున్న సమయంలోనే పెనుగులాట జరిగిందని, ఈక్రమంలో సైఫ్ గాయపడ్డాడని పోలీసులు తెలిపారు. ఆరుచోట్ల కత్తిపోట్లుఉన్నాయని, హుటాహుటిన లీలావతి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఉన్నారని వైద్యులు ప్రకటించారు. ఐసియునుంచి ప్రత్యేక గదికి మార్చారని, ప్రస్తుతం సైఫ్ ఆలీఖాన్ లీలావతి ఆసుపత్రిలోనే ఉన్నట్లు తెలిపారు. దాడిఘటనపై కేసునమోదుచేసుకున్న ముంబయి పోలీసులు సుమారు 30బృందాలుగా ఏర్పడి 70 గంటలపాటు అనేక వ్యయప్రయాసలకోర్చి ఎట్టకేలకు నిందితుడిని థాణెలో అరెస్టు చేసారు. ఈకేసులో పోలీసులు అనేక గంటల సీసీటివిఫుటేజిని కూడా పరిశీలించారు. అంధేరిలోని డిఎన్‌నగర్‌లో నిందితుడు తచ్చాడుతున్నట్లు పోలీసులు సిసిటివిలో గుర్తించారు. నిందితుడు బైక్‌నుంచి దిగుతుండటం కనిపించింది. టూవీలర్‌నెంబరు ఆధారంగా ముందు గాలించారు. స్థానిక ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్స్ ప్రకారం వొర్లిలోని కోలివాడలో ఒక అద్దె ఇంటిని కూడా తనిఖీ చేసారు. నిందితుడు మరో ముగ్గురుతో కలిసి నివసిస్తున్నట్లు తేలింది. పోలీస్ టీమ్ ఆతడు నివసించేగదికి వెళ్లి అకనకడి ప్రజలను ప్రశ్నించారు. దీనితో ఆతడిపేరు, సమాచారం కొంత రాబట్టారు. అలాగే పోలీ సులు ఆతడి ఫోన్‌నంబరు కూడా తీసుకుని ఆతని ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేసారు. ఇదిలా ఉండగా ముంబయి కోర్టు నగర పోలీసులకు నిం దితుడిని ఐదురోజుల పోలీస్ కస్టడీకి అనుమ తించింది. అరెస్టుచేసిన వెంటనే ఆతడిని కోర్టులో హాజరుపరిచారు. 14రోజులు కస్టడీకావాలని కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఐదురోజులకు అనుమతించారు. పబ్లిక్‌ప్రాసిక్యూటర్ మాట్లా డుతూ బాంద్రా ప్రాంతంలో అనేకమంది సెలబ్రిటీలు ఉన్నారని, నిందితుడు సైఫ్ ఇంట్లోకి వచ్చా డని ప్లాన్‌ప్రకారమే కొనసాగినట్లు తెలిపారు. నిందితుడి తరపున దినేష్‌ప్రజాపతి న్యాయవాది వచ్చారు. తమ క్లయింటునుంచి రికవరీ చేసిందేమీలేదని, ఎలాంటి డాక్యుమెంట్లుకూడా నివేదించలేదని, ఆతడు బంగ్లాదేశీ అని చెప్పడానికి సరైనా ఆధారాలు చూపించలేకపోయారని ప్రజా



# డిఎంకెలో చేరిన నటుడు సత్యరాజ్ కుమార్తె

**చెన్నై, జనవరి 19:** బహుభాషా నటుడు సత్యరాజ్‌కుమారెనత దివ్యసత్యరాజ్ డిఎంకెలో చేరారు. తమిళనాడు ముఖ్యమంత్రి డిఎంకె చీఫ్ ఎంకె స్టాలిన్ సమక్షంలో ఆదివారం ఆమె డిఎంకెపార్టీలోచేరారు. పోషకాహార నిపుణురాలయిన దివ్యసత్యరాజ్ డిఎంకేలో చేరిన అంశాన్ని ఆపార్టీ ఎక్స్‌వేదికగా ప్రకటించింది. డిఎంకె ఎంపి టిఆర్‌బాలు పార్టీ నేతలు కెఎన్‌నెహ్రూ, పికె శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. 2019లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆమె స్టాలిన్‌ను కలిసిన సమయంలో డిఎంకెలో చేరుతున్నట్లు పెద్ద ఎత్తున ఊహాగానాలు వచ్చాయి అయితే కేవలం మర్యాద పూర్వకంగా మాత్రమే కలిసానని ఇరుకుటుంబాల మధ్య సన్నిహిత సంబం ధాలున్నట్లు అప్పట్లో ఆమె వివరణ ఇచ్చారు. తాజాగా డిఎంకెలో చేరిన సందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనేది తన కల అన్నారు. చిన్ననాటినుంచే డిఎంకె విధానాలను ఇష్టపడినట్లు చెప్పారు. ఆపార్టీలో చేరడానికి అనేక కారణాలున్నాయన్న ఆమె తానొక పోషకాహార నిపుణురాలినని, డిఎంకే ఆరోగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ అని అన్నారు. అందుకే రాష్ట్రంలో అల్పాహార కార్యక్రమాన్ని సైతం ప్రారంభించిందని తెలిపారు. మహిళలను అన్ని మతాలను గౌరవించే పార్టీ డిఎంకె అని అన్నారు.

## అధికార నంది కుంభాభిషేకం: విగ్రహ ప్రతిష్ఠలు



అధికార నంది విగ్రహానికి అభిషేకం జరుపుతున్న దృశ్యం,

**శ్రీకాళహస్తి,జనవరి 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో కుంబాభిషేకాలు,విగ్రహ ప్రతిష్టల కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప వద్ద రెండేళ్ళ క్రితం అధికార నంది విగ్రహం ఒరిగిందన్నారు. అయితే దానిని గతంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టామన్నారు.కానీ శాశ్వత మరమ్మత్తులు చేసి నంది విగ్రహాన్ని ప్రతిష్టించామన్నారు. ఈ విగ్రహానికి ఆదివారం అర్చకుల సూచనలతో కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించారు.ఈ మేరకు ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా హోమాలు,కలశాలు ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.పూజలు నిర్వహించిన తరువాత పూర్ణాహుతి జరిపారు. కార్యక్రమాలను 16కాళ్ళ మండపం లో కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ టి. బాపిరెడ్డి సంకల్పంతో అధికార నంది కలశాభిషేక పూజలు జరిపారు. పూజలతో పునీతమైన కలశ జలాలతో కొత్తగా ప్రతిష్టించిన అధికార నంది విగ్రహానికి అభిషేకించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓతో పాటు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఆలయ ప్రధానార్చకులు సంబంధంగురుకుల్, కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాస గురుకుల్ ఆలయాధికారులు పాల్గొన్నారు. కాగా రూ.1.25కోట్లతో నిర్మించిన వాహనాల మండపంలో గణపతి, చండికేశ్వర స్వామి ప్రతిష్టల కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం కుంబాభిషేకం జరుపుటకు నిర్ణయించినట్లు సమాచారం.

## ఏనుగుల దాడిలో నారావారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి
### రాకేష్ కుటుంబానికి అండగా ఉంటా: ఎంఎల్ఏ నాని

**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** ఏనుగుల దాడిలో కందులవారిపల్లి (నారావారిపల్లి) ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి (33) శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత పంచాయతీ, కందులవారిపల్లి, వచ్చిన పెద్ద ఏనుగు గ్రామస్థులను తరుము కున్నది. గ్రామస్థుల తలో దిక్కు పరుగులు పెట్టగా, కొంత మంది చెట్లెక్కి ప్రాణాలను రక్షించుకున్నారు. ఏనుగుల గుంపు వెళ్ళిపోయినట్లు భావించి ఏమరుపాటుతో వున్న రాకేష్‌పైకి వచ్చిన ఏనుగు తన తొండంతో కొట్టి, కాలితో



మామిడిమాను గడ్డకు చెందిన ఉప సర్పంచ్, ఐటిడిపి మండల అధ్యక్షుడు మారుపూరి తరీష్ బాబు (రాకేష్ చౌదరి) నారావారి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడుగా వున్న రాకేష్ మృతి తెలుగుదేశం పార్టీకి, పంచాయతీ ప్రజలకు తీరనిలోటును మిగిల్చింది. సంక్రాంతి సంబరాలకు సొంతూరు చేరుకున్న నారావారి కుటుంబానికి అవసరమైన మేరకు సేవలందించారు. గత వారం రోజులుగా సుఖ సంతోషాల నడుమ సంక్రాంతి సంబ రాలను జరుపుకుని నారావారిని సాగనంపారు. శనివారం రాత్రి వరకు అందరితో మాట్లాడిన రాకేష్ నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి తమ గ్రామ సమీప పొలల్లోకి ఏనుగుల గుంపు వచ్చినట్లు సమాచారం అందున్నాడు. గ్రామస్థులతో కలసి టార్చిలైట్స్ తీసుకుని ఏనుగుల గుంపును తరిమేందుకు బయలుదేరి వెళ్ళారు. ఏనుగుల గుంపు వేళ్ళిపోతున్న క్రమం లో ఓ గున్న ఏనుగు తన గుంపులో నుండి తప్పి పోయింది. అయితే ఆ గున్న ఏనుగు కోసం తొక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రాకేష్ మృరణ వార్త తెలుసుకున్న ఎంఎల్ఏ పులివర్తి నాని దిగ్భ్రాంతికి లోనై అర్ధరాత్రి హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. ఎంఎల్ఏ పులివర్తి నాని కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి మృతి సమాచారం అర్ధరాత్రి వేళ వేగంగా వ్యాపించడంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున గ్రామానికి చేరుకున్నారు. ఘటనా స్థలి నుండి ఎంఎల్ఏ మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు బోరున విలపించారు. ఈ క్రమంలో రాకేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎంఎల్ఏ అండగా వుంటానని ధైర్యం చెప్పారు. అక్కడి నుండి రాకేష్ మృతదేహాన్ని చంద్రగిరి ప్రభుత్వ ఏరియాఆసుపత్రికి తరలించారు. ఎంఎల్ఏ వెంట టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, నాయకులు గౌస్‌భాషా, ఏజి పల్లిబాల, శానంబట్ల తులసిరెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు ఆసుపత్రికి చేరుకున్నారు.

## లారీని ఢీకొట్టిన కారు..ఇద్దరు చిన్నారులు మృతి
### మరో నలుగురికి తీవ్రగాయాలు



**చంద్రగిరి, జనవరి 19 ప్రభాతవార్త:** కారు లారీని ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు (ఒక బాబు, పాప) అక్కడికక్కడే మృతి చెందారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ, జక్కలవారిపల్లి వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలో పాతరోడ్డుపై తమిళనాడు, కోయంబత్తూరు నుండి తిరుమలకు వస్తున్న కారు చిత్తూరు వైపు వెళుతున్న లారీని నేరుగా ఢీకొట్టడంతో కారు లారీ క్రిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు జీవన్ (10), విశ్వ (06), తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో కార్తికేయన్ (50), సతీష్ (35), కలైవేణి (45), ఐశ్వర్య (30) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న సిఐ సుబ్బారామిరెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను హైవే అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయాకు తరలించారు. చిన్నారుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## పెద్దన్న రాజీ పడని పోరాట యోధుడు
### ఎఫ్‌టియు (న్యూ)రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ పండా

**అనంతపురం, జనవరి 19,ప్రభాతవార్త బ్యూరో:** సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కమిటీ పెద్దన్న హలో పెరుగుని పోరాట యోధుడని (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా అన్నారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్దన్న వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ పండా మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దన్న చిన్న వయసు నుంచే కమ్యూనిస్టు ఉద్యమాలవైపు ఆకర్షితులో అయ్యారన్నారు. తరిమెల నాగిరెడ్డి తో పాటు విప్లవ ఉద్యమ లో పని చేసారన్నారు. ఎన్జీవో అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయన ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పీడత వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఏపీ లైటింగ్స్, ఆయిల్ ఫెడ్, పంపు మెకానిక్స్ యూనియన్ తదితర సంఘాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఇఫ్టు (న్యూ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయ పడిన క్షతగాత్రులు సకాలంలో రక్తం అం దక ప్రాణాలను పోగొట్టు కుంటున్నా రన్నారు. రక్తదానంతో వారి ప్రాణా లను కాపాడిన వారవుతార న్నారు. ఈ కార్యక్ర మంలో మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, సభ్యుడు సలీం, సం ఘం నాయకులు రాజా, హాజీ వలి, చక్రపాణి, రమ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఏపి అభివృద్ధికి ప్రత్యేక సాయం

### ప్రభుత్వ అధికారయంత్రాంగంతో సమస్యలుంటే సిఎంకు చెప్పండి
### కేంద్రం చేస్తున్న సాయం గురించి ప్రజలకు వివరించండి
### బిజెపి కార్యకర్తలతో భేటీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**విజయవాడ,జనవరి19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీని అభివృద్ధి చేయడంలో కేంద్రం కీలక వ్యవహరిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆరునెలల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు రూ.50వేలకోట్లు దాకా నిధులు ఇచ్చామన్నారు.వీటిలో కీలకంగా అమరావతి నిర్మాణానికి, పోలవరం పనులకు,విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి నిధులు అందిస్తున్నామన్నారు.ప్రతి బిజెపి కార్యకర్త రాష్ట్రంలో ఉన్నది ఎన్డీఏ ప్రభుత్వమని గుర్తించుకోవాలన్నారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను జరిగే అభివృద్దిలో భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్రానికి కేంద్రానికి అందించే సాయం గురించి ప్రజలకు బలీయంగా వివరించాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఇబ్బందులు గమనిస్తే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళాలన్నారు.ఎటువంటి అంశమైన అంతర్గతంగా పరిష్కారం జరగాలన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశం విజయవాడలోని ఓ హోటల్ లో ఆదివారం జరిగింది. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు , ఎంపీలు 20 మంది నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి అందజేసే సాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపైన చర్చ జరిగింది.ఎమ్మెల్యేలు.ఎంపీలు అభిప్రాయాలను అమిత్‌షా అడిగి తెలుసుకున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వ నిర్ణయాలు.పార్టీ పరిస్థితి పైన ఆయన ఆరా తీసారు. పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారని ప్రశ్నించారు. పార్టీ సమావేశాల గురించి ఆరా తీసారు. పార్టీ లో సమన్వయం ఉండాలని సున్నితంగా హెచ్చరించారు. ప్రభుత్వంలో కొనసాగుతున్నా.. పార్టీ పరంగా కార్యక్రమాలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రం నుంచి ఏపీకి పెద్ద ఎత్తున సాయం అందుతోందని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేసారు. పార్టీలో బూత్ స్థాయి నుంచి బలోపేతం పైన మార్గనిర్దేశం చేసారు. ఈ సందర్భంగా బీజేపీ కేడర్‌కు కీలక అంశాలపై అమిత్ షా దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం రాజధాని అమరావతిని పట్టించుకోలేదు, హడ్కో ద్వారా అమరావతికి రూ.27,000ల కోట్ల సాయం అందిస్తున్నాం. ఏపీకి జీవనాడి అయిన పోలవరంపై చంద్రబాబుతో నేను ప్రత్యేకంగా చర్చించాను. 2028 లోపు ఆంధ్రప్రదేశ్ మొత్తం పోలవరం ద్వారా నీళ్లు పారిస్తాం. ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబుకు మోడీ అండదండలు ఉన్నాయి. విశాఖలో రూ.2 లక్షల కోట్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు రానున్నాయి. విశాఖ రైల్వేజోన్‌ను కూడా పట్టా లెక్కించాం అని అమిత్ షా వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు కర్మాగారం తెలుగుజాతి మనోభావాలతో ముడిపడిన అంశం కాబట్టే ప్యాకేజీ ఇచ్చి ఆదుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. విశాఖ ఉక్కుకు మంచి భవిష్యత్ ఉందన్న ఆయన అందరూ సమిష్టిగా కృషి చేసి లాభాల్లోకి తీసుకురావాలని చంద్రబాబుకు సూచించామన్నారు.ఈ విషయంలో ఎన్డీఏలో భాగస్వామ్య పక్షంగా బిజెపికూడా లీడ్ తీసుకోవాలన్నారు.ఈ విషయంలో కేంద్రం అందించిన సహకారాన్ని గురించి విస్తృతంగా ప్రజల్లోకి ప్రచారం చేయాలన్నారు.. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనే అంశం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందంటూ పురందేశ్వరి అమిత్ షా వద్ద ప్రస్తావించారు. భారతరత్నకు ఎన్టీఆర్ అన్ని విధాల అర్హుడని అమిత్‌షా అన్నారు.

**వికసిత్ భారత్ లో విపత్తుల నిర్వహణ కీలకం**

2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్న సమయంలో వికసిత్ భారత్ లో విపత్తు నిర్వహణ అనేది చాలా కీలకం. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనా వేయడం, దానికి తగినట్లుగా సన్నద్ధం కావడం అనేది నిరంతర ప్రక్రియ. మారుతున్న ప్రపంచ వాతావరణ పరిస్థితులతోపాటు, స్థానికంగా మారుతున్న వాతావరణ అంశాలను బేరీజు వేసుకొని ముందుకు సాగాలి. రాబోయే విపత్తులను ముందుగానే అంచనావేసుకొని, దాన్ని ఎదుర్కొనేందుకు ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉంది. క్లైమెట్ స్మార్ట్ నేషన్ ను సాధించే దిశగా ప్రధాని మోడీ చేస్తున్న సూచనలను అందిపుచ్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్ సైతం ప్రగతి దిశగా ముందుకు దూసుకెళ్తోందన్నారు. విజయవాడలో జరిగిన విశ్వహిందూ పరిషత్‌సభ గురించి ఆరా తీసినషా. ఏపీలో తాజాపరిణామాలపైన చర్చించారు. ఏపీలో బీజేపీ ఎదిగేందుకు ఇప్పుడు అనుకూల సమయం ఉందని కేంద్రం అందిస్తున్న మద్దతు పైన ప్రజల్లో సానుకూలత ఉందని అమిత్‌షా అభిప్రాయపడ్డారు. పార్టీలో కమిటీల నియామకం గురించి షా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆరోగ్యశాఖమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తున్న సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు.ప్రతి విషయంలో సమన్వయంతోనే ముందుకు అడుగులు వేయాలన్నారు.

## పారాగ్లైడింగ్‌లో పట్టుతప్పి లోయలోపడి ఇద్దరు మృతి

**పనాజి, జనవరి 19:** పారాగ్లైడింగ్‌చేస్తూప్రమాదవశాత్తూ వంద అడుగుల ఎత్తునుంచి లోయలో పడిపోవడంతో పర్యాటకురాలు ఇన్‌స్ట్రక్టర్ మృతిచెందారు. ఈ ఘటన ఉత్తరగోవాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మహారాష్ట్రలోని పూణెకు చెందిన 27 ఏళ్ల మహిళా పర్యాటకురాలు శనివారంసాయంత్రం గోవాలోని కేరి గ్రామానికి వచ్చింది. సుమల్ నేపాలి(26) అనే ఇన్‌స్ట్రక్టర్ సాయంతో పారా గ్లైడింగ్‌కు వెళ్లింది. 100 అడుగుల ఎత్తులో వీరు పట్టుతప్పి లోయంలోపడిపోయారు. ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అడ్వెంచర్‌స్పోర్ట్స్‌కంపెనీచట్ట విరుద్ధంగా పారా గ్లైడింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. కంపెనీ యజమాని శేఖర్ రైజాదాపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అలాగే రెండురోజులక్రితం హిమాచల్‌ప్రదేశ్‌లోనికాంగ్రా, కులు జిల్లాల్లో24 గంటల వ్యవధిలో రెండు వేరువేరు పారా గ్లైడింగ్‌ప్రమాదాల్లో ఇద్దరు పర్యాటకులు మృతిచెందారు. గార్సా ల్యాండింగ్ సైట్ సమీపంలో ఒక పారా గ్లైడర్‌ప్రమాదవశాత్తూ మరో పారాగ్లైడర్‌ను ఢీకొనడంతో తమిళనాడుకు చెందిన వ్యక్తిప్రాణాలు కోల్పోయాడు. ధర్మశాల సమీపంలోని ఇంద్రునాగ్ సైట్‌లో పారాగ్లైడింగ్‌చేసేందుకు టేకాఫ్ అవుతుండగా పట్టుతప్పి పడిపోవడంతో గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతిచెందాడు.



## గంగానదిలో పడవ బోల్తా
## ముగ్గురు మృతి,నలుగురు గల్లంతు



**కతిహార్(బీహార్)జనవరి 19:** రాష్ట్రంలోని కతిహార్ జిల్లాలోని గంగానదిలో ఒక పడవ మునిగిపోవడంతో ముగ్గురుచనిపోగా మరో నలుగురు గల్లంతయ్యారు. మొత్తం 17 మందితో ఈ పడవ గంగనాదిలో వెళుతోంది. ఆందాబాద్‌ప్రాంతంలోని గోలాఘాట్‌వద్ద ఈ పడవ హటాత్తుగా మునిగిపోయింది. ఈప్రమాదంనుంచి పది మందిని ఇప్పటివరకూ రక్షించామని కొందరు ఈతకొట్టుకుంటూ ఒడ్డుకు చేరారన్నారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతునాన్నాయి. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు విచారణకు ఆదేశించినట్లు జిల్లా మేజిస్ట్రేట్ మనేష్‌కుమార్‌మీనా చెప్పారు. మృతుల్లో ఇద్దరు 60 ఏళ్లపవన్‌కుమార్, 70 ఏళ్లసుధీర్ మండల్ అని తేలింది. మిగిలినవారిని కూడా గుర్తించాల్సి ఉందని జిల్లామేజిస్ట్రేట్ చెప్పారు.

## శుభలేఖలు ఇచ్చేందుకువెళ్లి కారులో మంటలకు ఆహుతి!



**న్యూఢిల్లీ, జనవరి 19:** కొద్దిరోజుల్లోనే పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు విద్యుత్ షార్ట్‌సర్క్యూట కారణంగా కారులో లేచిన మంటల్లోనే సజీవదహనం అయిపోయాడు. దేశరాజధాని న్యూఢిల్లీలో జరిగిన ఈఘోరంపై అందరూ కన్నీటిపర్యంతం అయ్యారు. వచ్చేనెల 14వ తేదీ జరిగే ఆతడి వివాహంకోసం అందరికి శుభలేఖలు ఇచ్చేందుకు తానేస్వయంగా వరుడు బయలుదేరాడు. గ్రేటర్‌నోయిడాలోని నవాడాకు చెందిన అనిల్ తన బంధుమిత్రులందరికీ తానేస్వయంగా ఇవ్వాలన్న లక్ష్యంతో బయలుదేరాడు. ఈక్రమంలో ఘాజీపూర్‌బాబా బోకేహాల్ సమీపంలో ఆతడుప్రయాణిస్తున్న కారు అగ్నికి ఆహుతి అయింది. ఈప్రమాదంలో కారు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో దాదాపుగా అగ్నికి ఆహుతి అయిన ఆతడిని మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆహ్వానపత్రాలు తీసుకెళ్లిన అనిల్‌కు కుటుంబసభ్యులు ఆతడి సెల్‌కు అనేకసార్లు ఫోన్‌చేసారు కానీ స్పందన లేకపోవడంతో కంగారుపడ్డారు. రాత్రి 11.30 గంటల సమయంలో పోలీసులు అనిల్‌కుటుంబసభ్యులకు ఫోన్‌చేసి జరిగిన సంఘటన వివరించారు. దీనితో వారంతా కన్నీరుమున్నీరవుతూ ఆసుపత్రికి చేరు కున్నారు. అనిల్‌బామరిది యోగేష్ మాట్లాడుతూ తన సోదరితో అనిల్‌కు పెళ్లి నిశ్చయం అయిందని, ఫిబ్రవరి 14న వారి వివాహాన్ని పెద్దలు నిశ్చయించారని తెలిపారు. కారులో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనేది తను ఇప్పటికీ అంతుబట్టని విషయంగా ఉందన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగిసానతమని, కేసునమోదుచేసి దర్యాప్తును ప్రారంభించినట్లు తెలిపారు.

## తెలంగాణలో ఉచిత గృహ విద్యుత్‌కు రూ.125.84 కోట్లు విడుదల

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహజ్యోతి పథకం కింద అమలు చేస్తున్న ఉచిత కరెంట్ నిమిత్తం విద్యుత్ పంపిణీ సంస్థలకు సబ్సిడీ సొమ్మును రాష్ట్ర సర్కార్ విడుదల చేసింది. ఈనెలకు గాను రూ.125.84 కోట్లను విద్యుత్ సంస్థలకు విడుదల చేస్తూ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 200 యూనిట్ల దాకా వినియోగించే పేద వర్గాలకు ఈ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్న విషయం విదితమే. గత మార్చి ఒకటి నుంచి అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 148.5 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో గృహ జ్యోతి పథకం అమలు చేస్తున్నప్పటి నుండి ఇప్పటి వరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు 1,485 కోట్ల రూపాయలను చెల్లించింది. కాగా నెలకు 200 యూనిట్ల లోపు కరెంటు వినియోగిస్తున్న 50 లక్షల కుటుం బాలకు గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులను విద్యుత్ పంపిణీ సంస్థలు జారీ చేస్తు న్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 10.52 లక్షల కుటుంబాలు గృహ జ్యోతి పథకం కింద ప్రయోజనం పొందుతున్నాయి.



ఆదివారం వేమన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం


## వేమన విజ్ఞానం వెలుగులోకి రావాలి
### వేమన జయంతి సభలో మాజీ వైస్ ఛాన్సలర్ హుసేన్ రెడ్డి వెల్లడి

**అనంతపురం, జనవరి 19, ప్రభాతవార్త బ్యూరో:** వేమన పద్యాలలోని నైతిక మానవతా విలువలతో పాటు ఆనాటి విజ్ఞాన అంశాలు కూడా వెలుగులోకి రావాలని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రసాయన శాస్త్ర ఆచార్యులు హుసేన్ రెడ్డి పేర్కొన్నారు. వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యస్.యస్.బి.యన్ కళాశాల ప్రాంగణంలో వేమన జయంతి సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన హుసేన్ రెడ్డి పాల్గొని వేమన మార్గం భావితరాలకు స్ఫూర్తి దాయకమని, సమాజ పురోగతికి శాస్త్రీయ ఆలోచనలకు వేమన తాత్వకత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాల సమర్పించారు. వేమన పౌండేషన్ కార్యక్రమాల నివేదికను కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి వివరించారు. వేమన భావాజాలం సమాజంలోనికి తీసుకెళ్లడానికి ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సామాజిక నాయకులు కె.వి రమణ, విశ్రాంత ఉద్యోగులు మనోహర్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, కవి టివి రెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డి, నాగశేషారెడ్డి, పరంధామరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆప్టా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పీఆర్సీ నియ మించాలని సీఎం చంద్రబాబును ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు గణపతిరావు, ప్రకాశ్‌రావు కోరారు. ఉం డవల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఆప్టా డైరీ క్యాలెండర్‌ను చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను వారు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర సహ అధ్యక్షుడుఎంజీ మహది, కర్నూలు జిల్లా నాయ కులు ఆర్ సేవా లాల్‌నాయక్, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

## దేశంలో 90కోట్లు దాటేసిన ఇంటర్నెట్ వినియోగదారులు



**న్యూఢిల్లీ, జనవరి 19:** దేశంలో ఇంటర్నెట్ వినియోగించే చందాదారుల సంఖ్య 90 కోట్లను దాటేసింది. డిజిటల్ కంటెంట్‌కోసం ప్రాంతీయ భాషల వినియోగంపెరగడమే ఇందుకు కారణమని ఐఎఎంఎఐ కాంటార్‌నివేదిక స్పష్టం చేసింది. ది ఇంటర్నెట్ ఇన్ ఇండియా రిపోర్ట్ 2024 పేరిట ఈ నివేదిక విడుదలచేసింది. 2023తోపోలిస్తే 2024లో ఇంటర్నెట్ చందాదారులసంఖ్య 8శాతంపెరిగి 88.6 కోట్లుగా ఉంది. గ్రామీణభారత్‌లో 48.8 కోట్లమంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారు. మొత్తం ఇంటర్నెట్ జనాభాలో గ్రామీణ వాటా 55శాతంగా ఉంది. భారత్‌లో ఇంటర్నెట్ వినియోగధోరణి ల్లో ప్రాంతీయభాషలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. భారత భాషల్లోని కంటెంట్‌ను 98శాతం మంది ఇంటర్నెట్ వినియోగదారులు వాడుతున్నారు. తమిళం, తెలుగు, మలయాళం ఇందులో ముందున్నాయి ఈభాషల్లో కంటెంట్ అధికంగా లభించడమే ఇందుకు కారణమని తేలింది.పట్టణ ఇంటర్నెట్ వినియోగదారుల్లో 57శాతంమంది ప్రాంతీయ భాషల కంటెంట్ వినియోగానికి ఆసక్తిచూపి స్తున్నారు. అన్నిభాషల్లోను స్థానిక కంటెంట్‌కు డిమాండ్ పెరుగుతోంది. భారత్‌లో డిజిటల్ లింగభేదం స్థిరంగా తగ్గుతున్నట్లు సర్వే వెల్లడించింది. ఇంటర్నెట్ కస్టమర్లలో ప్రస్తుతం 47శాతంమంది మహిళలున్నారు. గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌వాడే మహిళల వాటా 58శాతంగా ఉంది. కొన్నేళ్లలో డిజిటల్ పరంగా పురోగతి సాధించడాన్ని ఇది చూపిస్తోంది. గ్రామీణప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వృద్ధినెమ్మదించింది.

గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం తక్కువగా ఉండటం కూడా అధిక వృద్ధికి కారణం అవుతోంది. పట్టణప్రాంతాల్లో స్మార్ట్ టివిలు స్మార్ట్ స్పీకర్‌ల వినియోగం 54శాతంపెరిగింది. పట్టణ గ్రామీణప్రాంతాల్లో ఇంటర్నెట్‌ను మొబైళ్లలో ఎక్కువగా వాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒటిటి విడియో, మ్యూజిక్‌స్ట్రీమింగ్ ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సోష ల్‌మీడియా వంటి వాటిని ఎక్కువ వినియోగిస్తుంటే పట్టణప్రాంతాల్లో నెట్‌కామర్స్, డిజిటల్ చెల్లింపులు ఆన్‌లైన్ విద్యకోసం వాడుతున్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీసువిభాగంలో శాంతిభద్రతల కోసం
## 573 ఎఆర్ కానిస్టేబుళ్ల అటాచ్

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతల పరిరక్షణకు సాయుధ బలగంలో వున్న 573 మంది కానిస్టేబుళ్లను శాంతి భద్రతల విభాగానికి అటాచ్ చేశారు. ఇందులో 223 మంది మహిళలు కాగా 350 మంది పురుషులు వున్నారు. వీరిని నగరంలోని 71 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లకు 284 మంది, ట్రాఫిక్ విభాగానికి 225 మంది, ఎస్‌బికి 25, టాస్క్‌ఫోర్స్‌కు 25 మంది, నార్కోటిక్ వింగ్‌కు ఎనిమిది మంది, సైబర్ క్రైం విభాగానికి ఆరుగురిని కేటాయించారు. ఈ మేరకు సిటీ కొత్వాల్ ఆనంద్ ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతల విభాగానికి అటాచ్ అయిన సాయుధ బలగం కానిస్టేబుళ్లతో కమిషనర్ ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త సిబ్బంది ఎలా విధులు నిర్వహించాలనే దానిపై ఆయన సూచనలు చేశారు.



మాడగడ సన్రైజ్ వ్యూ పాయింట్ వద్ద పారా గ్లైడింగ్ ట్రయల్ - సక్సెస్

8 లో..



రాష్ట్రాన్ని హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

వివరాలు 8లో..

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 20 జనవరి 2025



# ఈ బాలుడిని ఆదుకోండి!

**అనాధ బాలునికి బ్లడ్ క్యాన్సర్**
**ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న శ్యాం ప్రకాష్**

కొయ్యూరు, జనవరి19, ప్రభాతవార్త :



తండ్రి చనిపోయి, తల్లి దూరమై అనాధలా మారి బాధపడుతున్న ఓ బాలుడికి, బ్లడ్ కాన్సర్ మరో తీరనివ్యధలా మారిపోయింది. వ్యాధి తగ్గక, చికిత్స చేయించుకునే ఆర్ధిక స్తోమత లేక ప్రాణాపాయ స్థితిలో మంచం పట్టిన ఆ బాలుడి వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన గోకిరి శ్యాం ప్రకాష్ (16) తండ్రి నాలుగైదు సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. తండ్రి లేక, తల్లి లేక అనాధలా మారిన శ్యాంప్రకాష్ ను బ్లడ్ క్యాన్సర్ పట్టిపీడిస్తోంది. చిన్నాన్న వరసైన గోకిరి శ్రీను కూడా తగిన చికిత్స చేయించే ఆర్థిక స్థోమతలేక సతమతమై పోతున్నాడు. ఇక చేసేదేలేక ఆ బాలుడు శ్యాం ప్రకాష్ రోజులు లెక్కపెడుతూ మంచాన పడ్డాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి చికిత్స నిమిత్తం తోచిన సాయం అందించాలని, మరిన్ని వివరాలకు 9381962125 సెల్ నెంబర్ ను సంప్రదించాలని బాధితుడు ప్రాధేయ పడుతున్నారు.



# దటీజ్ దే 'వన్' రెడ్డి



జయహో దేవన్ నినాదాలతో మార్మోగిన గాజువాక

మళ్లీ వైసీపీకి పూర్వ వైభవం

దేవన్‌కు పగ్గాలతో సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

వివరాలు 8లో..

# ఉప్పరిగుండం గ్రామ ఆత్మీయ సదస్సులో పాల్గొన్న చింతకాయల విజయ్





నాతవరం, జనవరి 19, ప్రభాత వార్త:

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏపీ పురం పంచాయతీ ఉప్పరిగుడం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నుండి నక్క రాంబాబు కుటుంబం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని విజయ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ యువత బైక్ ర్యాలీ నిర్వహించి విజయ్ కి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న విజయ్ , ఆయా సమస్యలను స్పీకర్ అయ్యన్న పాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఉప్పరగూడెం ప్రజల చూపించే అభిమానం అమూల్యమని, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ అనంతరం ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం ఆనందంగా ఉంటుందని విజయ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలు తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, కార్యకర్తలకు ఎప్పుడూ తమ కుటుంబం అండగా ఉంటుందని తెలిపారు. అనారోగ్యంతో మృతిచెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నక్క అచ్చియ్య

- తరువాయి 8లో..

## విశాఖ ఉక్కుకు కేంద్ర సహాయం

# హర్షణీయం

**రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి**

అనకాపల్లి, జనవరి 19, ప్రభాత వార్త :



విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ కేంద్రం ప్రకటించడం పట్ల ఏపీలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని ఏపీ స్టేట్ బీజేపీ మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటన లో పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారానికి తొలి విడతగా ఉద్దీపన ఆర్ధిక ప్యాకేజీ ప్రకటించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మలకు కూడా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, అదే సమయంలో విశాఖ ఉక్కును కాపాడేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇక రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ( ఆర్ ఐ యన్ ఎల్) యాజమాన్యం, కార్యనిర్వాహక అధికారులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరిశ్రమ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. వృత్తిగత నిబద్ధతను చాటుతూ, ఉక్కు పరిశ్రమను పూర్తిస్థాయి సామర్థ్యం తో నడిపి లాభాల బాటలో తీసుకుని వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అయితే దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా... విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడమే శాశ్వత పరిష్కారంగా సూచించారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కృషి చేసిన అనకాపల్లి బీజేపీ ఎంపి సీ ఎం రమేష్, రాష్ట్ర మంత్రి సత్యకుమారు యాదవ్, దగ్గుపాటి పురందీశ్వరీ, ఉత్తరాంధ్ర నాయకులు పివియన్ మాధవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ఆయుష్మాన్ భారత్ ద్వారా ఇంటింటికీ వైద్యం

**ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్**



ఆనందపురం జనవరి 18, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖా మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ తెలిపారు. మండలం లోని గుడిలోవలోని విజ్ఞాన విహార ఆవరణలో నిర్మించిన హెడ్గేవార్ నూతన ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా అందరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. త్వరలో గ్రామాల్లో ప్రతి ఇంటికి వైద్య బృందాలు వెళ్లి వివిధ రకాల వైద్య

- తరువాయి 8లో..

# విశాఖలో ప్లాస్టిక్ నిషేధానికి 'సోషల్ మీడియా' సహకారం స్ఫూర్తిదాయకం

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

విశాఖపట్నం, జనవరి,19, ప్రభాతవార్త

విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి చైతన్యవంతంతో సహకరిస్తూ ముందడుగు వేసిన సామాజిక మాధ్యమ ప్రభావశీలులు అందించిన సామాజిక సహకారం అభినందనీయమని, అందరికీ స్ఫూర్తిదాయకమని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన జీవీఎంసీ, వైజాగ్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ర్స్, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టాకమ్యూనిటీ, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సంయుక్తంగా ఆర్కే బీచ్ సమీపంలో నిర్వహించిన ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ కార్యక్రమానికి పుష్ప-2 చిత్రం నటి కుమారి పావని , జీవీఎంసి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్

- తరువాయి 8లో..






# సమాచార చేరవేతలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి

## ఏఐ ప్రయోజనాలపై న్యాయకోవిదులు విశ్లేషించుకోవాలి

## 2వ రోజు జ్యుడీషియల్ ప్రాంతీయ సదస్సులో న్యాయమూర్తులు వెల్లడి

విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:





కోర్టులు - మీడియా పరస్పర సహకారంతో, సమన్వయంతో పని చేయాల్సి ఉందని, జవాబుదారీ తనంతో కూడిన పనితీరును ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సుప్రీం కోర్టు, వివిధ హైకోర్టుల న్యాయమూర్తులు పేర్కొన్నారు. జ్యుడీషియరీ అండ్ మీడియా అనే అంశంపై జరిగిన చర్చలో పలు అంశాలపై వారి ఆలోచనలు పంచుకున్నారు. ట్రయిల్ కోర్టులో, ఇతర న్యాయపరమైన అంశాల్లో మీడియా పాత్ర ఎలా ఉండాలి, దాని పరిధి, పరిమితులపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో జరిగిన సంఘటలను సోదాహరణంగా వివరించారు.

స్థానిక ఏయూ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన సౌత్ జోన్-2 రెండు రోజుల జ్యుడీషియల్ ప్రాంతీయ సదస్సులో భాగంగా రెండో రోజు ఆదివారం జ్యుడీషియరీ అండ్ మీడియా, అడ్వాన్సింగ్ జ్యుడీషియల్ గవర్నెన్స్ థ్రూ ఎమెర్జింగ్ అండ్ ఫ్యూచర్ టెక్నాలజీస్ అనే అంశాలపై చర్చ నిర్వహించారు. ముందుగా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన కోర్టులు - మీడియా పాత్ర అనే అంశంపై చర్చ జరిగింది. మీడియా అందించే సమాచారం విశ్వసనీయతను కలిగి ఉండాలని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ పేర్కొన్నారు. అదే పరస్పర సహకారానికి ప్రామాణికంగా నిలుస్తుందన్నారు.

- తరువాయి 8లో..



# యోగి వేమన జయంతోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:



విశ్వకవి యోగివేమన జయంతోత్సవాలు వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆర్కే బీచ్ వద్దగల యోగివేమన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో వేమన చిరస్మరణీయుడు అన్నారు. వేమన పద్యాలు లోకనీతులని, సామాజిక చైతన్యం కల్పించుటకు,అనేక సామాజిక అంశాలు పద్యాలలో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి, పెద్దలు ప్రసాద్ రెడ్డి, వేమన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మధు కుమార్ ,అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, కోశాధికారి సంజీవరెడ్డి గారు, పెద్దలుసూర్య ప్రకాష్ , పోతన్ రెడ్డి స్థానిక నేతలు పాల్గొన్నారు,.

## సమాచార చేరవేతలో
## మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి

రెండు అంశాలపై జరిగిన చర్చా వేదికలను ప్రారంభించిన ఆయన కోర్టు వ్యవహారాల్లో, సమాచార చేరవేతలో మీడియా పాత్ర, తీర్పులు, ఇతర ప్రొసీజరల్ అంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. వాటి ఆవశ్యతను తెలుసుకోవాలని, వినియోగంపై విశ్లేషణ చేసుకోవాలని పేర్కొన్నారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తి దేవన్ రామచంద్రన్ ఫోర్త్ ఎస్టేట్ గా ప్రాచుర్యం సంపాదించుకున్న మీడియాలో ఎన్నో మార్పులు సంతరించుకున్నాయని, కొన్ని సందర్భాల్లో కోర్టులను, కోర్టు పరిధిలోని అంశాలపై ప్రభావం చూపిస్తున్నాయన్నారు. ప్రజల గొంతుకగా పని చేస్తున్న మీడియా మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను వార్తలుగా రాయకూడదని, నిజాలను నిర్ధారించుకొని వాస్తవాలను వార్తలుగా ప్రచురించాలని హితవు పలికారు. సున్నితమైన అంశాల్లో ఆచితూచి వ్యవహరించాలని, పరిస్థితులను అర్థం చేసుకొని నడుచుకోవాలని సూచించారు. ట్రయల్ అంశాలను ముందుగా బహిర్గత పరచకూడదని, ప్రతికూల ప్రభావాలను చూపరాదని హితవు పలికారు.తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి మౌషిమి భట్టాచార్య మాట్లాడుతూ జ్యుడీషియరీ విభాగంలో పని చేసే వారంతా మీడియాపై, అక్కడ జరిగే పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కోల్ కతాలో జరిగిన ఆర్జీకర్ ఆసుపత్రి ఘటన, ఇతర ఘటనల్లో మీడియా వ్యవహరించిన తీరును ప్రస్తావించారు. కోర్టు వ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) పాత్రపై మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి ఎం. సుందర్ విశ్లేషణ చేశారు. ఏఐ అనేది న్యాయమూర్తులకు సహకారిగా మాత్రమే ఉంటుందని, ప్రత్యామ్నాయం కాదని అభిప్రాయపడ్డారు. న్యాయమూర్తులు ఏఐ టెక్నాలజీని పరిగణనలోకి తీసుకోవచ్చని, కానీ దానినే తుది నిర్ణయంగా, అంతిమ ప్రామాణికంగా తీసుకోరాదని సూచించారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తి ఎ.ఎం. ముస్తాక్యు బ్లాక్ చైన్ టెక్నాలజీ గురించి మాట్లాడారు. కేరళ హైకోర్టులో అనుసరిస్తున్న ఏఐ టెక్నాలజీ గురించి పీపీటీ ద్వారా వివరించారు. ఈ- కోర్టు రూముల గురించి, సాంకేతిక సిబ్బంది సహకారం గురించి తెలిపారు. కేరళలో కోర్టు వ్యవహారాల నివేదికలను రూపొందించేందుకు ఏఐ, గూగల్ నోట్ బుక్ సాయం తీసుకుంటున్నామని వెల్లడించారు. ఏఐ వినియోగంలో సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, ఇతర సీనియర్ న్యాయమూర్తులు, హైకోర్టు, జిల్లా కోర్టుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ద్వారా ఇంటింటికీ వైద్యం

పరీక్షలను ప్రతి ఒక్కరికీ చేస్తాయని చెప్పారు. పరీక్షల్లో రోగాలను గుర్తించిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వైద్యం అందిస్తామని వివరించారు. ముఖ్యంగా స్త్రీలలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్లకు స్క్రీనింగ్ వైద్యం ఆయుష్మాన్ భారత్ ద్వారా అందుతోందని దీనిని అందరూ వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలను యూనిట్లుగా తీసుకొని, రాబోయే 6 నెలలులో ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ సి.వి.రావు మాట్లాడుతూ నేటి వర్తమాన పరిస్టితులలో మానవ జీవనశైలిలో వచ్చిన పెనుమార్పుల వలన అధిక రక్తపోటు, మధుమేహం వంటివి చిన్న వయస్సులోనే వస్తున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్య అతిధి ఆర్ఆర్ఎస్ఎస్. కార్యకారిణి సభ్యులు భాగయ్య మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువులు తగ్గించి గోఆధారిత సేంద్రియ పద్ధతి ద్వారా సాగు చేయాలని చెప్పారు. గ్రామాల్లోనే ఉపశమనం లభించే ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అఖిల భారత విద్యా భారతి అధ్యక్షులు, విజ్ఞాన విహార డైరెక్టర్, దూసి రామకృష్ణ రావు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా గ్రామాల్లో గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు వంటి ఎన్నో రకాల వైద్య సేవలను విస్తృతం చేస్తూ అరోగ్యకరమైన సమాజానికి హెడ్గెవార్ ఆరోగ్య కేంద్రం ద్వారా సేవలు కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటి కార్యదర్శి జి.సుబ్రహ్మణ్యం , కోశాధికారి జి.వెంకటప్పుడు, అధ్యక్షులు పి.వి. నారాయణయరావు, బి జె పి నాయకులు పి వి వి ప్రసాదరావు పట్నాయక్, ఉప్పాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ప్లాస్టిక్ నిషేధానికి 'సోషల్ మీడియా' సహకారం స్ఫూర్తిదాయకం

మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను విశాఖ నగరంలో 2025 జనవరి ఒకటి నుండి నిషేధించడమైనదని, అందుకు ముందస్తుగా 45 రోజులు పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుతూ ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా ప్రజలకు ఇప్పటికే అవగాహన కల్పించామని చెప్పారు. నగరంలో ప్లాస్టిక్ వస్తువులను అన్నిటినీ జీవీఎంసీ నిషేధించలేదని,ఈ విషయాన్ని ప్రజలందరూ ముఖ్యంగా గమనించాలని, ఏవైతే ప్లాస్టిక్ వస్తువులు తిరిగి పునరుత్పత్తికి ఉపయోగపడని ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించడమైనదని, అనగా 120 మైక్రాన్ల లోపు ఉన్నటువంటి ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా విశాఖ నగరంలో నిషేధించడమైనదని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు ప్రతి మనిషి జీవితంలో విడదీయరాని బంధంతో ముడిపడిపోతున్నాయన్నారు. మైక్రో ప్లాస్టిక్స్ మనకు తెలియకుండానే శరీరంలోకి వెళ్తూ క్యాన్సర్ కి కారణాలవుతున్నాయన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నగరంలో ప్రతి చోట, కాలువలలో, ప్రధాన గెడ్డలలో చిక్కుకొని ఒక ప్రధాన సమస్యగా పర్యావరణానికి హాని కలిగిస్తూ జీవీఎంసీ కి ఆర్థిక భారంగా ఉంటున్నాయన్నారు. అనంతరం మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టా కమ్యూనిటీ యాజమాన్యం సామాజిక బాధ్యతతో 100 అడుగుల" 'లెట్స్ మేక్ ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్' క్లాత్ బ్యానర్ రూపొందించి ఆర్కే బీచ్ మత్స్య దర్శిని ప్రాంతం నుండి జీవీఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీప బీచ్ లో "ప్లాస్టిక్ ఫ్రీ వైజాగ్ "పేరున ఏర్పాటు చేసిన "సాండ్ ఆర్ట్" వరకు వాక్ థాన్ లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్, సినీనటి పావని జీవీఎంసీ అధికారులతో కలిసి పాల్గొని , బీచ్ లో వ్యర్థాలను వెలికి తీశారు. అనంతరం రాజమహేంద్రవరానికి చెందిన క్రంచి బిస్కెట్ కప్స్ ఉత్పత్తిదారులు విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రేరణ పొంది, ప్లాస్టిక్ పొర కలిగిన టీ /కాఫీ కప్పులు, ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగే వారికి ప్రత్యామ్నాయంగా రాగి పిండితో తయారుచేసిన క్రంచి బిస్కెట్ టీ కప్పులను ఉత్పత్తి చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ "టీ తాగండి -కప్పు తినండి "అనే నినాదంతో ఏర్పాటు చేసిన "టీ "ని సరఫరా చేయగా ఆ క్రంచీ కప్పులో జీవీఎంసీ అధికారులతో కలిసి కమిషనర్ "టీ" ను సేవించి స్ఫూర్తిని కలిగించారు. అనంతరం విశాఖ నగరానికి చెందిన పుష్ప-2 చిత్రం సినీనటి కుమారి పావని మాట్లాడుతూ విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించిన జీవీఎంసీ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్.ఎస్ .వర్మ ,డి.వి. రమణమూర్తి, జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్, సహాయ వైద్యాధికారులు డాక్టర్లు కిరణ్ కుమార్, సునీల్ కుమార్, అప్పలనాయుడు, 600 మందికి పైగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్, మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రతినిధులు, వైజాగ్ సిటీ పేజెస్ ఇన్స్టా కమ్యూనిటీ సభ్యులు, జీవీఎంసీ ఉద్యోగులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఉప్పరిగుండం గ్రామ ఆత్మీయ సదస్సులో పాల్గొన్న చింతకాయల విజయ్

కుటుంబానికి విజయ్ తమ వ్యక్తిగత నిధులు ?1,50,000 అందించి, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అడిగిన పనులు పూర్తయ్యాయని, భగీరథ మహర్షి గుడి, ప్రహరీ నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భగీరథ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి జీవో ఇచ్చారని, ఇది బీసీ ప్రజల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహిస్తుందనడానికి నిదర్శనమని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ?11,000 కోట్లు నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి నిధులు తీసుకొచ్చే సత్తా స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారికే ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కారక సత్యనారాయణ, తాండవ వైస్ చైర్మన్ మేడప రెడ్డి జోగిబాబు, సగర సాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు, అనకాపల్లి జిల్లా సెక్రటరీ నక్క రమణ, సర్పంచ్ పైల రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ పారుపల్లి రామచంద్ర, ఎంపీటీసీ లోక లావరాజు, యువ నాయకులు వెలగా వెంకట కృష్ణారావు, పారుపల్లి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాడగడ సన్రైజ్ వ్యూ పాయింట్ వద్ద పారా గ్లైడింగ్ ట్రయల్ - సక్సెస్

**అరకులోయ, జనవరి 19, ప్రభాతవార్త :-**

అరకు పర్యాటకంలో మరో మణిహారం చేరింది. ఇక అరకు పర్యాటకులకు మరో అదనపు ఆకర్షణ అందుబాటులోకి వచ్చింది. అరకు అందాల మధ్య పారా గ్లైడింగ్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం మాడగడ వ్యూ పాయింట్ వద్ద పారా గ్లైడింగ్ ట్రైల్ నిర్వహించారు. ఇది విజయవంతం కావడంతో త్వరలో అరకు పర్యాటకులకు మాడగడ వ్యూ పాయింట్ నుంచి ఈ గ్లైడింగ్ సదుపాయం అందుబాటులోకి రానుంది. ప్రకృతి అందాలకు నిలయమైన అరకులోయ లో పారా గ్లైడింగ్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, పారా గ్లైడింగ్ ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందిని సమన్వయ పరుస్తూ ట్రయల్ ను నిర్వహించారు.

## రాష్ట్రాన్ని హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి జనవరి 19 ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విశాఖ నగరంలో మధుర ఇన్ హోటల్లో జరిగిన ఏపీ హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎన్నికల్లో 13 జిల్లాలకు చెందిన క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సుందర విజయకుమార్ను ఒలింపిక్ అసోసియేషన్ , విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

# దటీజ్ దే 'వన్' రెడ్డి

### జయహో దేవన్ నినాదాలతో మార్మోగిన గాజువాక
### మళ్లీ వైసీపీకి పూర్వ వైభవం - దేవన్‌కు పగ్గాలతో సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు






**గాజువాక, జనవరి 19, ప్రభాత వార్త :**

అవును.... వైసీపీ అధిష్టానం తన తప్పు సరిదిద్దుకుంది. గాజువాక కు కంచుకోట వంటి తిప్పల కుటుంబానికే తిరిగి పగ్గాలు అప్పగించింది. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త గా దేవన్ రెడ్డి నియమితులు కావడంతో పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం తన తప్పు ను సరిదిద్దుకుందంటూ పార్టీ శ్రేణులు బాహాటంగా వాఖ్యానిస్తుండడం విశేషం. రాజకీయ పార్టీల గురించి పక్కన పెడితే తిప్పల కుటుంబానికి గాజువాక లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. అధికారంలో ఉన్న లేకున్నా ఈ కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తుండడం వలన తిప్పల కుటుంబానికి మంచి ఆధరణ ఉంది. అధికారంలో ఉన్న కాలంలో ఎటువంటి అవినీతి మరకలు లేకపోవడం తిప్పల కుటుంబానికి బలమైన ప్లస్ పాయింట్ గా చెప్పాలి. ఈ కుటుంబానికి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సొంతంగా నియోజకవర్గంలో సుమారు 30 వేల వరకూ ఓటు బ్యాంకు ఉంది. వీరి వత్తిడి కారణంగా దేవన్ రాజకీయ రంగప్రవేశం చేసారు. ఎన్నికల ముందు ఐదేళ్ల కాలంలో దేవన్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు పార్టీ బలోపేతానికి దారి తీసింది. దేవన్ రెడ్డి కే టిక్కెట్ అని నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంబరాలు కూడా చేసుకున్నారు. కానీ అనూహ్యంగా పార్టీ అధినేత గాజువాక ను మంత్రి గుడివాడ అమర్ కు కేటాయించడంతో ఈ నియోజకవర్గ ప్రజలు అయోమయంలో పడ్డారు. అమర్ ను వేరే నియోజకవర్గం కు పంపించి ఇక్కడ దేవన్ కు కేటాయించి ఉంటే వైసీపీ పరిస్థితి బాగుండేదన్నది పార్టీ వర్గాల అభిప్రాయం. పార్టీ శ్రేణుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకపోవడంతో జగన్ భారీ మూల్యం చెల్లించుకున్నారనే చెప్పాలి. తనకు టిక్కెట్ దక్కకపోయినా అధినేత జగన్ నిర్ణయాన్ని గౌరవిస్తూ అమర్ గెలుపు కు తిప్పల కుటుంబీకులు కృషి చేశారు. కానీ గాజువాక చరిత్ర ను తిరిగి రాస్తూ తెలుగు దేశం అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీ సాధించారు. ఫలితాలను చూసిన జగన్ కు తనను కొందరు తప్పుదోవ పట్టించారనే విషయం ఆలస్యంగా అర్థం అయింది.




నియోజకవర్గంలో తిప్పల కుటుంబానికి ఉన్న బలం, పార్టీ శ్రేణుల మనోభావాలను గుర్తించిన జగన్ ఇపుడు గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త గా నియమించారు. దీంతో నియోజకవర్గంలో ఇంతవరకూ చీలిపోయిన రెండు వర్గాలు ఇపుడు దేవన్ నాయకత్వానికి జే కొడుతుండడం విశేషం. గాజువాక లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన దేవన్ ఊరేగింపు లో " జయహో దేవన్ " నినాదాలతో వైసీపీ శ్రేణులు హోరెత్తించారు. వైసీపీ కి నియోజకవర్గంలో తిరిగి పూర్వ వైభవం వస్తుందని పార్టీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకూ నిస్తేజంగా ఉన్న గాజువాక వైసీపీ లో దేవన్ రీ ఎంట్రీ తో జోష్ కనిపించింది.



## 2018లోనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు పావులు కదిపిన టిడిపి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ జాన్ వెస్లీ

**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు 2018 లో తెలుగుదేశం ప్రభుత్వ%శీ% పావులు కదిపిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు డాక్టర్ జాన్ వెస్లీ ఆరోపించారు. స్థానిక లలితానగర్ లోని తన కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ కోసం ఏం సాధించారని సంబరాలు జరుపుకుంటున్నారు అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేస్తాం, ఆంధ్రుల సెంటిమెంట్ను గౌరవిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఆ వాగ్దానాలను గాలికి వదిలేసి%శీ%దని ఆయన విమర్శించారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 11,440 కోట్ల ఉద్దీపన ప్యాకేజీకి తల ఊపి ఏదో సాధించాం అని చెప్పి తెలుగుదేశం జనసేన పార్టీలు సంబరాలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగస్వాములుగా ఉన్న భారతీయ జనతా పార్టీని ఒప్పించవలసిన బాధ్యత టిడిపి, జనసేన పై ఉందని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంలో తమ మద్దతును ఉపసంహరించుకొని, తమను గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తమకున్న ప్రేమను చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వెస్లీ డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కేంద్రంతో పోరాడి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు న్యాయం జరుగుతుందని తెలియజేశారు.

## పద్మనాభంలో ఘనంగా ముగిసిన యువజనోత్సవాలు.





**పద్మనాభం, జనవరి 19, ప్రభాతవార్త :**

పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యాపీఠ్ లో నెహ్రూ యువకేంద్రం, గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ సంయుక్తంగా గత వారం రోజుల నుండి నిర్వహించిన యువజనోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఇ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానందని చిత్ర పటానికి సి.ఐ.సి.హెచ్.శ్రీధర్,రూపాకుల రవికుమార్,మండల బి.జె.పి.అధ్యక్షురాలు తమటపు నాగమణి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వివేకానందుని 162 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించి,పిల్లలులతో గాలిపటాలను వారు ఎగురవేసారు. అనంతరం సి.ఐ.మాట్లాడుతూ దేశచరిత్ర నాయకుల జీవితాలను ప్రతి విద్యార్థి చదవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాలూరి కృష్ణారావు, శ్రీనివాసరావు, గౌరిరెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు శిక్షణను పునః ప్రారంభించాలని మంత్రికి వినతి

**ఆనందపురం జనవరి 18, ప్రభాత వార్త**



గ్రామీణ వైద్యులకు గతంలో అందించిన శిక్షణ కార్యక్రమం మధ్యలోనే ఆగిపోయిందని ద్దాన్ని తిరిగి ప్రారంభించాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు గ్రామీణ వైద్యులు ఆదివారం వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి ఆర్ఎంపీల సమస్యలను వివరిస్తూ, 2008లో నాటి ప్రభుత్వం 429 జీవో ఇచ్చి, ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు నాలుగు సంవత్సరాలు శిక్షణ అందించిందని 2012లో శిక్షణను నిలిపి వేశారని వివరించారు. గ్రామీణ వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా మారిన శిక్షణను పున: ప్రారంభించాలని ఆ వినతి పత్రంలో కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి, ఆర్.ఎం.పి. జోనల్ కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి లోగిస గణేష్, సభ్యులు కేశవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం!

### వైసిపి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు వెల్లడి

**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**



భీమిలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని, సమష్టి కృషితో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వచ్చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమయనకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన శ్రీను) నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్తగా తనను నియమించిన జగన్మోహన్ రెడ్డికి ) కృతజ్ఞతలు తెలిపారు. అధినేత నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని,వారి సలహాలు సూచనలు తీసుకుంటానన్నారు. అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిగారు ఆలోచనలకు అనుగుణంగా పార్టీ పురోగతికి నిరంతరం శ్రమిస్తానన్నారు. పార్టీ జెండా మోసే కార్యకర్తలకు, అధినేత తరపున అండగా ఉంటానని ఈ సందర్భంగా భరోసా కల్పించడమే కాకుండా వారిలో నూతనోత్సాహం నింపుతా మీ పంపిస్తానని భరోసా ఇచ్చారు.



**అమర్నాథ్ కు అభినందనలు**

చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ను చోడవరం నియోజకవర్గ వైసిపి నాయకులు ఆదివారం అమర్నాథ్ నివాసానికి వచ్చి ఆయనని ఘనంగా సత్కరించారు.

## త్యాగరాజు స్వామి ఉత్సవాలు




**విశాఖపట్నం, జనవరి 19, ప్రభాతవార్త:**

త్యాగరాజ స్వామి వారి 178వ వర్ధంతి ఉత్సవాలు కళాభారతిలో మూడవరోజు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముందుగా ట్రస్ట్ కార్యదర్శి శ్రీరామదాసు డాక్టర్ రాంబాబు, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పంతుల గోపాలరావు , మేనేజర్ మోహన్ దాస్ జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. ఆరేళ్ల నుంచి పది ఏళ్ల లోపల పిల్లలు 11మంది ఒకే వేదిక మీద కూర్చుని త్యాగరాజ స్వామి కృతులు అత్యంత అద్భుతంగా గానం చేయడంతో పలువురిని ఆకర్షించారు. అనంతరం కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో ఇంత అద్భుతంగా పాడిన ఈ చిన్నారులు భావిభారత అద్భుత సంగీత కళాకారులవుతారు అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ఆ పిల్లల గురువుని తల్లిదండ్రులను అభినందించి ప్రశంసించారు. త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం ఇలాంటి పిల్లలకి వేదిక ఇచ్చి ప్రోత్సహించాలని అని. అది ఈరోజు నెరవేరుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కోశాదికారి సుసర్ల రామగోపాల్ పిల్లలు అందిరిని అభినందించారు.

## ఘనంగా శ్రీ కోదండరామ లింగేశ్వర స్వామి పరస పండుగ

**గాజువాక, జనవరి 19,ప్రభాతవార్త :**



శ్రీ కోదండరామ లింగేశ్వర స్వామి పరస పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 59వ వార్డ్ కొత్త నక్కవానిపాలెం ప్రధానరహదారి వద్దనున్న ఆలయసమీపంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ పరస లో చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వేలాదిగా పాల్గొని స్వామి వారిని దర్శించు కొని అనంతరం పరస ను తిలకించారు. పరసలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పరస నిర్వాహకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పరస పండుగను అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది ఆనవాయితీ గా వస్తుందని,ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్నివిధాలుగా గాజువాక పోలీసుల సహకారంతో ఏర్పాట్లు చేశామని,పరస లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలను తెలిపారు.

**నేడు గాజువాక ఎం ఆర్ ఓ లో ప్రజాసమస్యల పరిస్కార వేదిక..........**

గాజువాక మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక ను నిర్వహించ్చునున్నట్లు గాజువాక మండల తహసీల్దార్ తోట శ్రీవల్లి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జనవరి 20వ తేదీ సోమవారం ఉ 10.00 గం.ల నుంచి గాజువాక తహశీల్దారు వారి కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎప్పటిలాగే నిర్వహించచబడుతుంది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలు మండల ఉన్నత అధికారులు,పోలీస్, జీవీఎంసీ ఎడ్యుకేషన్ ప్రోహిబిషన్ అండ్ ఎకసైజ్,విద్యుత్ , తదితర ఇతర శాఖలు ఉన్నత అధికారులు హాజరు అవ్వుతున్నారు. ప్రజలు సమస్య అర్జీ ను సంబంధిత మండల శాఖ అధికారులకు ఇచ్చుట కొరకు గాజువాక తహశీల్దార్ వారి కార్యాలయానికి రావలసిందిగా కొరుచున్నామని ప్రకటన ద్వారా ఎం ఆర్ ఓ తోట శ్రీ వల్లి తెలిపారు.

# టిడిపి సీనియర్ నాయకుడు అల్లాడ రాము మృతి..!



**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

నక్కపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు అల్లాడ రాము అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. రాము తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా పని చేశాడు. గతంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన రాము నేటి వరకు టిడిపిలోనే కొనసాగుతూ వచ్చారు. రాము మృతి వార్త తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. నందమూరి తారక రామారావు అంటే ఎంతో ఇష్టంగా భావించే రాము స్వర్గీయ నందమూరి తారక రామారావు చెందిన రోజే మృతి చెందడం కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపించారు.

# నిర్వాసితులతో చర్చలు జరపాలి రైతులు డిమాండ్



**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు సమస్యలు పై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలం లోని చందనాడ శివారు తమ్మయ్యపేట లో జరిగిన నిర్వాసితుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజులు మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా, చట్టాలను ఉల్లంఘించి శంకుస్థాపనలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, పోలీసులను అడ్డం పెట్టుకొని రైతుల తోటలను నేలమట్టం చేస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసం ప్రశ్నించారు. వెంటనే నిర్వాసితులతో చర్చలు జరిపి నిర్వాసితులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎం.రాజేష్,చందనాడ ఎంపిటిసి గంటా తిరుపతి రావు, సర్పంచ్ తళ్ళ రోహిణి భార్గవ్, గోవిందరావు,ధారబాబు, నరసింహ మూర్తి, అప్పారావు,చిన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# టిడిపి సీనియర్ నాయకులు అల్లాడ రాముకు పార్టీ శ్రేణులు ఘన నివాళులు



**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

టిడిపి సీనియర్ నాయకులు మాజీ నక్కపల్లి పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు అల్లాడ రాము మృతి పార్టీకి తీరనిలోటని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు తన సంతాపంలో పేర్కొన్నారు. రాము మృతదేహంపై పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీలో ఒకానొకప్పుడు నక్కపల్లి పట్టణంలో కీలకంగా వ్యవహరించారని ,అటువంటి రాము మన మధ్యన లేకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. టిడిపి నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), మీగడ సత్యనారాయణమూర్తి, అడ్డూరి లోవ రాజు, కొప్పిశెట్టి వీరబాబు, అల్లాడ సన్యాసిరావు, లతోపాటు పలువురు టిడిపి నాయకులు ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో ఇండ్ల స్థలాలు ఇస్తే ఇల్లు కట్టుకునే ఈ ప్రాంతానికి ఎన్టీఆర్ నగర అనే పేరు రావడానికి రాము ఏ కారకుడు అన్నారు. రాము మృతి పట్ల విషయం తెలిసిన వెంటనే మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఫోన్లో కుటుంబాన్ని పరామర్శించారు. పట్నానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కక్కిరాల అప్పారావు, కక్కిరాల సురేష్, అల్లాడ సన్యాసిరావు, తాతారావు, నడిగట్ల వెంకటరమణ, అడ్డూరి భూషణం, బీసీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు ,దేవవరపు లోవరాజు, కొండలరావు, అల్లాడ కన్నయ్య, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, నక్కపల్లి ఉప సర్పంచ్ ,వీసం రాజు ,వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), ముస్లిం పెద్ద భాషా తన దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.


# జాతీయ రహదారిపై మినీ వ్యాన్ బోల్తా ఇబ్బందులు పడ్డ రహదారి ప్రయాణికులు..




**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

నక్కపల్లి జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం అదుపుతప్పి మినీ బోల్తా పడిన తో పెద్ద ప్రమాదం తప్పింది.! అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వైపు కోడి మాంసానికి సంబంధించిన చెత్తను వ్యాన్లు తీసుకెళ్తుండగా వ్యాన్ డ్రైవర్ అదుపుతప్పి డివైడర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది..! ఆ మినీ వ్యాన్ లో ఉన్న ఆ చెత్త ఒక్కసారిగా రోడ్డుపై పడడంతో రహదారి మీద వెళ్లే ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దాన్నుంచి వచ్చే దుర్వాసనకు నానా అవస్థలు పడ్డారు. పోలీసులకు సమాచారం అందడంతో జెసిబి తో వ్యాన్ ను పక్కకు పెట్టి ఆ రోడ్డుపై పడి ఉన్న చెత్తను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ చెత్త వలన ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు వారి పట్ల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

# పూరిల్లు దగ్ధం..!



**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు మండలంలోని గుడిచర్ల గ్రామంలోని ఒక పూరిల్లు దగ్ధమైంది. ఆదివారం మధ్యాహ్నం కొండ్ర సత్యవతి అనే మహిళ వంట చేస్తుండగా మంట చెల్లరేగడంతో ఈ ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో లక్ష మేరకు ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా ముగిసిన రాపత్తు అధ్యయన ఉత్సవాలు



**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

ముక్కోటి ఏకాదశి వైకుంఠ శుద్ధ ఏకాదశి నుండి శ్రీ స్వామివారి ఆలయంలో జరుగుతున్న రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా నేడు ఆదివారం రాత్రి స్వామివారి ఉత్సవమూర్తులకు వైకుంఠవాసుని అలంకరణ నిర్వహించి శ్రీ నమ్మాల్వార్ వారి పరమపద ఉత్సవాన్ని నిర్వహించడంతో ఆలయంలో పది రోజులు పాటు జరిగిన రాపత్తు అధ్యయన ఉత్సవములు ఘనంగా ముగిశాయి. దీనిలో భాగంగా శ్రీ నమ్మాల్వార్ భగవత్ రామానుజుల వారిని శేష తల్ప వాహనము పైన ఎదురుగా పుణ్యకోటి వాహనంపై శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను వైకుంఠవా సునిగా అలంకరణ నిర్వహించి ఎదురెదురుగా ఉంచి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయంలో నాలారే సేవా కాలములో పూర్తిచేసి నమ్మాలి పరమపద ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థ గోష్టి భక్తులందరికీ ప్రసాదం నిర్వహించారు పూర్తి అయ్యాయి.

# వైసీపీని వీడి జనసేనలోకి చేరికలు...

### జగన్ విధానాలతో వైసీపీ ఖాళీ ఖాయం.. ఎమ్మెల్యే సుందరపు..



**ఎలమంచిలి, జనవరి, 19, ప్రభాతవార్త**

ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో చోడపల్లి భాను వెంకట్ ఆధ్వర్యంలో చోడపల్లి గ్రామానికి చెందిన వైకాపా భాను వెంకట్, సర్పంచ్ గుర్నాథ్, వార్డు మెంబర్లు రాజు, రమణ, నాగేశ్వరరావు సుమారు 30 మంది నాయకులు జనసేన పార్టీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సందడి చేసిన పూర్వ విద్యార్థులు



**అనకాపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

లక్ష్మి నరసింహ ఆలయం వద్ద 2010బి2011 సంవత్సరానికి చెందిన మునగపాక జడ్పీహెచ్ స్కూల్ పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. ఈ సందర్భంగా వారు గత స్మృతులను గుర్తుకు చేసుకుంటూ చాలా ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల ఉద్యోగాల్లో స్థిరపడిన వారందరూ ఈ అపూర్వ కలయికకు హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందని 2010బి2011 సంవత్సరానికి చెందిన విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు. ఈ అపూర్వ కలయికలో జడ్పీహెచ్ స్కూల్ లో చదివిన కోయిలాడ లావణ్య, నళిని, కాండ్రేగుల మంజు తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు..

**ఎలమంచిలి, జనవరి, 19, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , నియోజవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పప్పల చలపతిరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చిత్రకళా బ్రహ్మోత్సవంలో 'బొడ్డేటి'కి ఘన సత్కారం



**చోడవరం, జనవరి 19, ప్రభాతవార్త:**

చిత్రకళా రంగానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా తెలుగు సీనియర్ చిత్రకారులు, చోడవరం చిత్రకళా పరిషత్ వ్యవస్థాపకులు బొడ్డేటిసూర్యనారాయణను కోనసీమ చిత్రకళా పరిషత్ ఘనంగా సత్కరించింది. అమలాపురంలోని శ్రీ సత్యసాయి కళ్యాణమంటపములో చిత్రకళా బ్రహ్మోత్సవం పేరిట ఆదివారం నిర్వహించిన 35వ అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శన, బహుమతి ప్రదానోత్సవంలో భాగంగా చిత్ర కళా రంగంలో దిగ్గజాలను నిర్వాహకులు సత్కరించారు.కోనసీమ చిత్రకళా పరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి కొరసాల సీతారామస్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ చిత్రకారుల చరిత్రతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ చిత్రకారులను సత్కరించారు.వారిలో చోడవరానికి చెందిన చిత్ర దిగ్గజం బొడ్డేటి సూర్యనారాయణను అతిథులు డాక్టర్ వీరా ధన్వంతరి, శిల్పి పెద్దిరెడ్డి మాధవరావు, కె. కేశవవర్మ, అడబాల రామసత్యమూర్తి, ఆకుల రవితేజల సమక్షంలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ,సంక్రాంతి పండుగ సమయంలో చిత్ర కళా బ్రహ్మోత్సవంలకో పాల్గొనడం, వివిధ ప్రాంతాలకు చెందిన చిత్రకారులను కలుసుకోవడం, ప్రకృతి రమణీయతకు నిలయమైన కోనసీమ ప్రాంతంలో ఒక చిత్రకారుడిగా సత్కారం పొందడం చాలా ఆనందంగా ఉందన్నారు. కాగా, సూర్యనారాయణ సత్కారం పొందడం పట్ల ప్రేమ సమాజము రాజు, ఓఆర్ఆర్సి ప్రసాద్, కొండలరావు మాస్టర్, ప్రకాష్ మాస్టర్, కన్నయ్యశెట్టి తదితరులు హర్షం వ్యక్తం చేసి, ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.




# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి, జనవరి, 19, ప్రభాతవార్త**





పట్టణంలో ధర్మవరంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి తీర్థ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ , సుందరపు రవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ కు ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అమ్మవారి మెమొంటోను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కనకమహాలక్ష్మి అమ్మవారి దయవల్ల అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని,నియోజకవర్గం అభివృద్ధిలోకి వెళ్లాలని అన్నారు. అనంతరం కూచిపూడి నిత్యం ప్రదర్శించిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను ,ఉత్సవ కమిటీ సభ్యులు కొటారు సాంబ, కొటారు నరేష్, రాము, కొట్టారు కొండబాబు, మడగల సత్యనారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసిన హోంమంత్రి "అనిత"





**నక్కపల్లి, జనవరి, 19, ప్రభాతవార్త**

రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను రాష్ట్ర హోం మంత్రి మర్యాదపూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య శాఖ మాత్యులు లోకేష్ ల ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# వారం రోజుల్లో కార్మికుల జీతాలు

### ఫ్యాక్టరీకి పూర్వవైభవం తీసుకొస్తాం
### ఇథనాల్, డిస్టిలరీ ప్లాంట్ ఏర్పాటు రైతులు అభిప్రాయం మేరకే ..
### ఈనెల 21నుండి రెగ్యులర్ క్రషింగ్
### ఎమ్మెల్యేలు కె ఎస్ ఎన్ రాజు, బండారు



**చోడవరం, జనవరి 19, ప్రభాతవార్త:**

వారం రోజుల్లో కార్మిక జీతాలు చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నామని చోడవరం, మాడుగుల శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు, బండారు సత్యనారాయణ తెలిపారు. ఆదివారం గోవాడ సుగర్స్ అతిథి గృహంలో ఎండి సన్యాసి నాయుడు,కార్మిక నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్రషింగ్, రైతులు, కార్మికులు బకాయిలు, ఫాక్టరీ ఆర్థిక పరిస్థితి తదితర వాటిపై చర్చించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న ఏకైక చక్కెర కర్మాగారం గోవాడ సుగర్స్ అని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు.మంగళవారం విజయవాడ తామిద్దరం కలిసి వెళ్ళి ఆర్థిక మంత్రిని,ఏపీ ట్రాన్స్ కో సిఎండీని కలిసి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని,ఏదైమైనా వారం రోజుల్లోనే కార్మికుల వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. గతంలో ఏటికొప్పాక,తాండవ ఫాక్టరీలు మనతో పోటీ పడేవని ప్రస్తుతం అవి మూతబడ్డాయన్నారు. మనం చెరకు ఆడలేక బీమసింగి ఫ్యాక్టరీకి పంపించే స్థాయిలో ఉండేదన్నారు.ప్రస్తుతం రైతులకు మూడు కోట్ల రూపాయలు, రైతులకు ఆరు కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించడానికి ఎంపీ సిఎం రమేష్ సహకారంతో ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆర్థిక పరిపుష్టికి ఇథనాల్,డిస్టిలరీ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని రైతులు, పెద్దలు తదితరులు సలహా తీసుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులకు ఫాక్టరీపై నమ్మకం కల్గించడంతో పాటు కార్మికులకు భద్రత కల్పించి, ఫ్యాక్టరీకి పూర్వం తేవడమే కోటమే ప్రభుత్వ ఆశయమన్నారు. కాగా ఈ నెల 21వ తేదీ నుంచి ఫ్యాక్టరీ రెగ్యులర్ క్రషింగ్ ప్రారంభమవుతుందని ఎండి వి సన్యాసినాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యని కానీ అనివార్య కరణాలవల్ల ఆలస్యమైందని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకుడు సిరిపూరపు రమేష్, కార్మిక సంఘ నాయకులు కే భాస్కరరావు, రామానాయుడు, రాయి సూరిబాబు, బండి శ్రీను ప్రకాష్ ,జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ప్రమాణం

**చోడవరం, జనవరి 19, ప్రభాతవార్త:**





చోడవరం పట్టణంలో అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, అంబికా గ్రూప్ అధినేత అంబికా కృష్ణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కూడా చైర్మన్ కర్నూల్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఇల్లూరి లక్ష్మయ్య, వాసవి సత్ర సముదాయ కార్యదర్శి, కొప్పు రావూరి రజిని మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కంచర్ల ముత్య ప్రసాద్, ఉపాధ్యక్షులు మాటూరి రంగనాథ్ చీఫ్కో ఆర్డినేటర్, కారుమూరి మహేష్ వైద్య ఆరోగ్య కమిటీ చైర్మన్, గోపిశెట్టి నాగేశ్వరరావు కొల్లూరు సత్యనారాయణ వైజాగ్ అర్బన్ ప్రెసిడెంట్, బెల్లాల పెంటబాబు స్టీల్ సిటీ వైజాగ్ ప్రెసిడెంట్, ముమ్మల విశ్వేశ్వరరావు పార్వతీపురం అధ్యక్షులు, భత్తుల శ్రీనివాస్ స్టేట్ సెక్రటరీ,ఏ గోవిందరాజు టిడిపి స్టేట్ బిజినెస్సింగ్, నూతన కార్యవర్గంగా గౌరవ అధ్యక్షులు సి ఎస్ కుమార్ నర్సీపట్నం, అధ్యక్షులుగా శ్రీనాథ్ వెంకట మాధవ,గౌరవ అధ్యక్షులుగా కలగర్ల శేష గిరిరావు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సెక్రటరీ ఎస్ షణ్ముఖరావు, నుదురుమాటి శ్రీనివాసరావు, టీఎస్ గుప్తా, శ్రీనాథ్ శ్రీనివాసరావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాడుగుల, గోపిశెట్టి నాగేశ్వరావు స్టేట్ సెక్రటరీ, బి రాజేష్ జాయింట్ సెక్రెటరీ, బి ఎస్ వి రవికుమార్,సత్య బి సతీష్,పి మురళీకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి చోడవరం మాడుగుల అనకాపల్లి పాడేరు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు

# కిక్కిరిసిపోయిన చాపరాయి



**డుంబ్రిగుడ, రూరల్, జనవరి 19ప్రభాత వార్త :**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చాపరాయి, అంజోడా సిల్క్ తోరం వద్ద పర్యటకు లతో కిక్కిరిసిరిపోయింది. అక్కడ వ్యాపారం చేసుకుంటునా చిరు వ్యాపారాలకు ఆర్థికంగా లాభలు వస్తున్నాయి. వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పర్యాటకులతో పోటెత్తిన పాపికొండల పర్యాటక ప్రాంతాలు



**వి.ఆర్.పురం,జనవరి 19. ప్రభాతవార్త**

ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన పాపికొండలు, పేరంటాళ్ళపల్లి పర్యాటక ప్రాంతాలు ఆదివారం వివిధ ప్రాంతాల నిండి తరలి వచ్చిన పర్యాటకులతో పోటెత్తాయి.మండలంలోని పోచవరం బోట్ పాయింట్ (పడవ రేవు ) నుండి 18.బోట్లు 1220.మంది పర్యాటకులతో,పాపికొండల విహారయాత్రకు వెళ్ళాయి. క్రిస్మస్,నూతన సంవత్సరం,సంక్రాంతి వరుస పండుగల పర్వదినాలను పురస్కరించుకుని, గత నెల రోజులుగా పాపికొండలకు పర్యాటకులు క్యూ కట్టారు. సోమవారం నుండి సెలవలు ముగియనుండటంతో, పాపికొండలకు సదర్శకుల తాకిడి తగ్గనుందని నిర్వాహకులు చెప్తున్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం....

**ఎటపాక: జనవరి 19 ( ప్రభాత వార్త):**


మండల పరిధిలోని నల్లకుంట గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల లో ఈ నెల 21 22 తేదీ లో మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం అవుతాయి అని మండల విద్యాధికారి సరియం రాజులు ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ క్రీడల్లో విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొనాలి అని తెలిపారు..

## ఈనెల 20,21 తేదీల్లో ఇంటర్న్‌షిప్ మేళా

**పాడేరు,జనవరి19,ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించడానికి ఈ నెల 20 మరియు 21 వ తేదీన జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయం ఐటీడీఏ పాడేరు, వైటిసి రంపచోడవరం మరియు ఐటీడీఏ చింతూరులలో ఇంటర్న్‌షిప్ మేళాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా పదవ తరగతి, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ పూర్తి చేసి 21 నుండి 24 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగ యువతకు స్టైఫెండ్ కింద నెలకు అయిదారు వేల రూపాయలు చెల్లిస్తూ ఏడాది పాటు ఇంటర్న్ షిప్ కల్పిస్తామని వివరించారు. ఆ సమయంలో భీమా సౌకర్యం, పీఎం జీవన్ జ్యోతి, బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన లాంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కింద లబ్ది పొందదలచిన అభ్యర్థులు పైన తెలిపిన కార్యాలలో ధృవ పత్రాలతో హాజరు కావాలని కోరారు రాష్ట్రంలో రూ. 800 కోట్ల ఖర్చుతో ప్రముఖ టాప్-500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీమ్ ఉద్దేశించబడిందని తెలిపారు. అయితే అభ్యర్థులు పూర్తి వివరాలకు పాడేరు - 9949927899, రంపచోడవరం 9398338105, చింతూరు:63054 52812, నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

## కొత్తపల్లి జలపాతానికి వంజంగి మేఘాల కొండకు
# పోటెత్తిన పర్యాటకులు





**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**

ప్రముఖ పర్యాటక కేంద్రాలైన కొత్తపల్లి జలపాతానికి అలాగే వంజంగి మేఘాల కొండకు సందర్శించేందుకు వచ్చిన వేలాది మంది పర్యాటకులతో ఆయా పర్యాటక ప్రదేశాలు కిక్కిరిసి పోయాయి.జి.మాడుగుల మండలంలో ఉన్న కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి వేలాది మంది పర్యాటకులు బారులు తీరడంతో ఎటు చూసినా జనంతో సందడిగా మారింది.జలపాతంలో స్నానాలు చేయడానికి యువతీ యువకులు పోటీ పడి చల్లటి నీళ్ళలో స్నానాలు చేస్తూ ఇటు చలి అటు సరదా తో యువత కేరింతలు కొడుతూ ఎంజాయ్ చేసారు.సంక్రాంతి సెలవులు ఆపై వీకిండి రోజులలో కొత్తపల్లి జలపాతం సందర్శించడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతానికి రావడంతో జి.మాడుగుల - చింతపల్లి రహదారులు వాహనాలతో రద్దీగా మారింది. ఇదిలా ఉండగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండలంలో ఉన్న ప్రముఖ వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడంతో పర్యాటకులతో మేఘాల కొండ అంతా పర్యాటకులతో నిండిపోయింది.ఎటు చూసినా పర్యాటకులతో సందడిగా మారింది.మేఘాల కొండ ప్రకృతి అందాలను,అలాగే తెల్లవారు జామున ఉదయించే సూర్య కిరణాలు తాకిడి ఎంతో ఆకర్షణీయంగా ఉండటంతో పర్యాటక అదృశ్యాలకు తన్మయం చెందుతూ సెల్ కెమెరాల్లో ప్రకృతి దృశ్యాలను బందిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు.వంజంగి మేఘాల కొండ ప్రకృతి దృశ్యాలు ఎక్కడా లేవని ఈ ప్రాంతానికి ఖ్యాతి తీసుకు వచ్చే మేఘాల కొండ ఉండటం ఈ ప్రాంత వాసులు చేసుకున్న అదృష్టంగా పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వేలాడిగా పర్యాటకులు రావడంతో వ%శీ%జంగి రహదారి దారిపొడవునా పర్యాటకుల వాహనాలతో కిక్కిరిసి పోయింది.దీంతో కొత్తపల్లి జలపాతం,వ%శీ%జంగి మేఘాల కొండ వేలాది మంది పర్యాటకులతో కిటకిటలాడింది.

## పాడేరు ఆసుపత్రిలో చికిత్స క్షతగాత్రుడిని
## పరామర్శించిన దారేల సర్పంచ్ పాండురంగస్వామి

**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా కేంద్రంలో ఆదివారం పెదబయలు మండలం మంగబంద పరిసల ప్రాంతంలో బైకుతో బోల్తాపడ్డారు వీరిని చుట్టుప్రక్కల గ్రామస్తులు సాయంతో పాడేరు జిల్లా ఆస్పత్రికి క్షతగాత్రులను తరలించారు. బైక్ తో యాక్సిడెంట్ అయినా విషయం తెలిసిన వెంటనే దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, పాడేరు జిల్లా ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న సాంబ, చిన్నారులను ఆరోగ్యపరిస్థితి అడిగితెలుసుకున్నారు.డ్యూటీలో ఉన్న డాక్టర్ తో మాట్లాడి దగ్గరుండి చికిత్స చేయించారు. ఈ కార్యక్రమం లో టీ మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు మండలస్థాయి అధికారులు హాజరు తప్పనిసరి..
## ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు



**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**

ప్రతీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందనకు మండలస్థాయి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఐ టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కె. సింహాచలం ఆదేశాలు జారీ చేశారని రాజవొమ్మంగి యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఇదే రోజున అన్ని పంచాయితీలు కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అన్నారు.

**23 న వాతంగి పీసా కమిటీ ఎన్నికల గ్రామసభ**

23 తేదీన వాతంగి పంచాయితీ వాతంగి, కొమరాపురం గ్రామాలకు కలిపి వాతంగి గ్రామంలో పీసా కమిటీ ఎన్నికల గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిందని, ఇదే ఆఖరు ఎన్నికల గ్రామసభ అని ఎంపీడీఓ వివరించారు. 21 తేదీన చెరుకుంపాలెం పీసా గ్రామసభ కూడా జరుగుతుందని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. ఇక్కడ కూడా గ్రామసభ వాయిదాలు పడటం జరిగింది.

## నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు : డా.తరుణ్ కుమార్



**రాజవొమ్మంగి, జనవరి 19, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాలు వద్ద 20 తేదీ నుండి 31 తేదీ వరకూ పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ తెలియజేస్తున్నారు. సచివాలయాల్లో పశు ఆరోగ్య శిబిరాలు అయిన తరువాత గ్రామాలకు వెళ్లి శిభిరాలను 31 లోపు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళు, కుక్కలు అన్నింటికి వ్యాధులను బట్టి సేవలను సచివాలయ సహాయకులు ద్వారా అందించనున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ వైద్యశిభిరాలను వినియోగించుకొని పశు, జంతు సంపదల అభివృద్ధికి కృషిచేయాలని పశువైద్యాధికారి కోరుతున్నారు.

## అంగరంగ వైభవంగా పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి

### తీర్థ మహోత్సవం: అమ్మవారి ఉత్సవ విగ్రహం భారీ ఊరేగింపు:



**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యాదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు ఆద్వర్యంలో అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే అమ్మవారు దర్శనానికి భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు.ఎక్కడా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబుకమిటీ సభ్యులు పర్యవేక్షించారు.అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఓపెన్ ఆడిటోరియం లో ముత్యాల ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలను పాడేరు,అరకు ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరాజు, రేగం మత్యలింగం హాజరై పరిశీలించారు.సాయంత్రం అమ్మవారి ఆలయంలో ఉన్న అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు,కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో బయటకు తీసుకు వచ్చి ఉత్సవ విగ్రహాన్ని ఆలయం చుట్టూ ప్రదర్శించి అనంతరం పల్లకీలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పెట్టి నేల వేషాలు,మందుగుండు సామాగ్రి కాల్చుతూ పాడేరు పట్టణంలో పల్లకీ ఊరేగింపు నిర్వహించారు.ఈ పల్లకీ ఊరేగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి మణికుమారి,మాజీ ఛైర్పర్సన్ కాంతమ్మ, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు,కమిటీ సభ్యులు తమర్భ ప్రసాదనాయుడు,రామకృష్ణ, గిడ్డి విజయలక్ష్మి,లకే రత్నాబాయి,దన్నేటి పలాసి రాంబాబు, బోనంగి వెంకటరమణ,రాధా కృష్ణన్ నాయుడు,చంద్రమోహన్, కొణతాల సతీష్,సూర్యప్రకాశ్, కారం దేముడు, రొబ్బి రాము అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ మహోత్సవం విజయవంతం చేసారు.

# ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు

### విచారణ నిర్వహించిన చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మారావు

**కొయ్యూరు జనవరి 19 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన రాజేంద్రపాలెం కులశేఖర్ వైన్స్ షాప్ లో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయిస్తున్నట్టు, ఎటువంటి అధిక ధరలకు విక్రయించలేదంటూ విచారణలో వెల్లడైందని చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మా రావు స్పష్టం చేశారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మండల కేంద్రానికి వచ్చిన చింతపల్లి ఎక్సైజ్ సీఐ కూర్మారావు, ఎస్ఐ శ్రావణి, హెడ్ కానిస్టేబుల్ రవితేజ, నర్సీపట్నం మొబైల్ హెడ్ కానిస్టేబుల్ మాణిక్యాలరావు, శ్రీనివాస్ విచారణ నిర్వహించారు. విచారణ అనంతరం సీఐ మాట్లాడుతూ - ఎమ్మార్పీ ధరలకు తమకు మద్యం విక్రయిస్తున్నారని కొంతమంది వినియోగదారులు స్పష్టం చేసినట్టు తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ కూర్మారావు హెచ్చరించారు. ఈ విచారణలో పలువురు వినియోగదారుల స్టేట్మెంట్లను రికార్డ్ చేసినట్టు ఆయన వివరించారు.

## ఆరోగ్య సహాయకులను విధుల నుండి తొలగించడం అన్యాయం.

### వెంటనే విధుల్లోకి తీసుకొని కుటుంబాలను ఆదుకోవాలి. కుటుంబ సభ్యుల వేడుకోలు.

**చింతపల్లి జనవరి 19 ప్రభాతవార్త.**

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రెండు వేల మంది ఆరోగ్య సహాయకు (హెల్త్ అసిస్టెంట్స్) లను నిర్ధాక్షిణ్యంగా విధుల నుండి తొలగించడం అన్యాయమని ఆరోగ్య సహాయకుల కుటుంబీకులు అంటున్నారు. నాటి ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు రెండు దశాబ్దాలకు పైగా(23 ఏళ్ల పాటు) ఆరోగ్య సహాయకుల చేత వెట్టి చాకిరి చేయించుకుని నేడు వారిని అర్ధంతరంగా విధుల నుండి తొలగించడంతో ఆరోగ్య సహాయకుల (హెల్త్ అసిస్టెంట్స్) కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వాలే ఉద్యోగ నియామకాలు చేసి నేడు అవే ప్రభుత్వాలు ఆరోగ్య సహాయకులను నిర్ధాక్షిణ్యంగా విధులనుండి తొలగించడంతో ఆ కుటుంబాలు అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ ఇబ్బంది పడుతున్నాయి. ఇప్పటికే 50 ఏళ్లకు పైబడిన ఆరోగ్య సహాయకులు ఉద్యోగం లేక, మరో ఉద్యోగానికి వెళ్లేందుకు వయసు మించిపోయి, మరో వృత్తి చేసుకోలేని స్థితిలో మనోవేదనకు గురవుతున్నారు. కేవలం ఉద్యోగాన్ని నమ్ముకుని కుటుంబ పోషణతో పాటు పిల్లల చదువులు, వివాహాలు, ఇతర కార్యక్రమాలపై ప్రణాళికలు రచించుకున్న ఆరోగ్య సహాయకుల కుటుంబాలు నేడు ప్రభుత్వం తీసుకున్న దుందుడుకు నిర్ణయం కారణంగా ఉద్యోగాలు లేక వేసుకున్న ప్రణాళికలన్నీ ఆర్థిక సమస్యతో కూడుకున్నవి కావడంతో చేసేదిలేక లబోదిబోమంటున్నారు. తమ సమస్య పరిష్కారానికి సంబంధిత ఉన్నతాధికారుల, పాలకుల చుట్టూ తిరిగిన ఫలితం కనిపించడం లేదని ఆరోగ్య సహాయకులు గగ్గోలు పెడుతున్నారు. చేసేదిలేక, ఆర్థిక ఇబ్బందులను చెప్పుకోలేక కొంతమంది ఆరోగ్య సహాయకులు మనోవేదనతో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు లేకపోలేదు. ఇటువంటి సందర్భాలలో ఆరోగ్య సహాయకుల పరిస్థితిపై ఏ ఒక్కరి వద్ద ప్రస్తావించిన ఇన్నేళ్లు విధులు నిర్వర్తించిన ఉద్యోగులను ఏ విధంగా తొలగిస్తారు అని అంటున్నప్పటికీ ప్రభుత్వము, సంబంధిత ఉన్నత ఉద్యోగులు మాత్రం తొలగించబడిన ఆరోగ్య సహాయకులపై కనీసం కనికరం లేకుండా నిర్ధాక్షిణ్యంగా విధుల నుండి తొలగించి తమ కుటుంబాలను బజారున పడవేశారని ఆరోగ్య సహాయకుల కుటుంబీకులు ఆవేదనతో పాటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**చింతపల్లి జనవరి 19 ప్రభాతవార్త.**



చింతపల్లి మండలం, మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యూఎస్బీ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని కోరారు. మండల శాఖ అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు.




### తూర్పు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
# అమ్మవారికి సారె

**సారె ఊరేగింపులో ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,**

**తూర్పు కాపు సంక్షేమ సంఘం నాయకులు,మహిళలు**

**అంగరంగ వైభవంగా అమ్మవారి సారె ఊరేగింపు:**



**పాడేరు,జనవరి19, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యాదేవత,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా తూర్పు కాపు సంక్షేమ సంఘం సాధనాలగోపీనాయుడు, ఈశ్వరమ్మ దంపతులు ఆద్వర్యంలో అమ్మవారికి సారె ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి సారె ఊరేగింపు సందర్భంగా స్థానిక సాయి బాబా ఆలయం నుంచి తూర్పు కాపు సంక్షేమ సంఘం మహిళలు పసుపు కుకున,వివిధ రకాల పిండివంటలతో డప్పు వాయిద్యాలతో నేల వేషాలతో భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ భారీ సారె ఊరేగింపు ప్రారంభించారు.ఈ సారె ఊరేగింపులో పాడేరు ఆలయ కమిటీ చైర్మన్,పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డా.తమర్భ నరసింగరావు,మాజీ మంత్రి మణి కుమారి,మాజీ ఛైర్పర్సన్ కాంతమ్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కొటిబాబు,పూర్వ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి రామారావు,కాపు సంక్షేమ సంఘం నాయకులు, పూసర్ల గోపీ,మడగల ధర్మారావు,మాగాపు సత్యమోహన్,ఉదయ్ భాస్కర్,యాదగిరి శ్రీవాస్ రావు,కాపు మహిళలు సారె ఊరేగింపులో పాల్గొని అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సారెను పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి సమర్పించారు.ఈ సారె ఊరేగింపులో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు,మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి మణికుమారి,మాజీ ఛైర్పర్సన్ కాంతమ్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు,కమిటీ సభ్యులు తమర్భ ప్రసాదనాయుడు,రామకృష్ణ, గిడ్డి విజయలక్ష్మి,లకే రత్నాబాయి,దన్నేటి పలాసి రాంబాబు, బోనంగి వెంకటరమణ,రాధా కృష్ణన్ నాయుడు,చంద్రమోహన్, కొణతాల సతీష్,సూర్యప్రకాశ్, కారం దేముడు, రొబ్బి రాము బిజెపి నాయకులు కురుస ఉమామహేశ్వరరావు అధిక సంఖ్యలో కాపు సంక్షేమ సంఘం మహిళలు,అమ్మవారి భక్తులు పాల్గొని సారె ఊరేగింపును విజయవంతం చేసారు. తూర్పు కాపు సంక్షేమ సంఘం సాధనాలగోపీనాయుడు, ఈశ్వరమ్మ దంపతులు ఆద్వర్యంలో గత ఏడేళ్లుగా అమ్మవారికి సారె సమర్పిస్తూ ఉన్నారు.పాడేరులో ఉన్న తూర్పు కాపు సామాజిక వర్గాన్ని సమీకరిస్తు సారేను సమర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తూ అందరి ప్రశంసలు సాధనాల గోపేనాయుడు ఈశ్వరమ్మ దంపతులు అందుకుంటున్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణలో
# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర కీలకం

### జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు

**గూడెంకొత్తవీధి జనవరి19 ప్రభాతవార్త :**



విశాఖ ఉక్కు పరిరక్షణలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాత్ర కీలకమని ఉక్కు పరిరక్షణ కోసం ఆయన ఎంతగానో పోరాడారని జీకేవీధి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు అన్నారు.కేంద్రం ప్రకటించిన భారీ ప్యాకేజీ విశాఖ ఉక్కు పరిశ్రమకు వరమని ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నో పోరాటాలు జరగాయని గుర్తు చేశారు.కార్మికుల చిరకాల వాంఛ నెరవేరడానికి కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వ సాయం పట్ల కార్మికుల్లో ఆనందాలు వెల్లువిరుస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ప్రకటన వెలువడిన వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దల ఎదుట పరిశ్రమ పరిరక్షణకు బలంగా వాదన వినిపించారని విశాఖ ఉక్కు పై ఎప్పటికప్పుడు కేంద్ర పెద్దలను కలుస్తూ చిత్తశుద్ధితో పోరాడిన నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు.ఆయన కృషి ఫలించి నేడు కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11, 440 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిందని తెలిపారు.భావితరాల భవిష్యత్తుకు రాజకీయానికి నిర్వచనం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనన్నారు.

## గుమ్మిరేవుల బస్సు పునరుద్ధరించండి మహాప్రభో

**గూడెంకొత్తవీధి జనవరి 19 ప్రభాతవార్త :**



అల్లూరి మండలం గుమ్మిరేవులకు నిలిపివేసిన గుమ్మిరేవుల ఆర్టీసీ బస్సు సర్వీసుని పునరుద్దరించాలని దారకొండ,గుమ్మిరేవుల,పాతకోట,గుర్తేడు పంచాయితీల గిరిజనులు కోరారు.ఆదివారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం నుంచి చింతపల్లి మీదుగా గుమ్మిరేవుల మార్గంలో నడిపే బస్సు సర్వీసుని గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు రహదారులు కొట్టుకుపోయి నిలిపివేశారు. పాడైన రహదారులు తాత్కాలికంగా మరమ్మతులు చేశారు.వాహనాల రాకపోకలకు మార్గం ఉన్నా గుమ్మిరేవుల బస్సు మాత్రం పునరుద్దరించలేదు. దీంతో ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు రవాణాకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అధికారులు స్పందించి బస్సుని పునరుద్దరించాలని ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

## భూసులకోటలో ఘనంగా గొట్టి పండుగ ఉత్సవం

**చింతపల్లి జనవరి 19 ప్రభాతవార్త.**



మండలంలోని అంజలి శనివారం పంచాయతీ బూజుల కోట గ్రామంలో గొట్టి పండుగను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి సంక్రాంతి పండుగ అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు అంతా కలిసి ఈ గొట్టి పండుగను ఆనవాయితీగా నిర్వహిస్తుంటారు. అనంతరం గ్రామంలో ఈ ఏడాది పశువుల కాపరి, గ్రామ బారికలను గ్రామ పెద్దల సమక్షంలో ఎంపిక చేస్తారు. ఈ సందర్భంగా మహిళలు చిన్నలు పెద్దలు దింసా నృత్యాలు ఆటపాటలతో సందడి వాతావరణం గడిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ప్యాట్ల రాజబాబు మాజీ సర్పంచ్ పోతురాజు గ్రామ పెద్దలు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

సోంపేట, జనవరి 19 ప్రభాతవార్త



నిత్యం కుమ్ములాటలు, కొట్లాటలతో గ్రామాలు అభివృద్ధి సాధ్యం కాదని, ఐకమత్యంతోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని చిన్న చిన్న విభేదాలు, మనస్పర్థలతో సమస్యలు తలెత్తకుండా అటువంటి వాటికి యువత దూరంగా ఉండాలంటూ అలాగే రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని సోంపేట సీఐ మంగరాజు అన్నారు. సోంపేట మండలం ఎర్రముక్కాంలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించారు. ముఖ్యంగా అతి వేగం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మైనర్లకు బైకులు ఇచ్చేటప్పుడు తల్లిదండ్రులు ఆలోచించాలని అలాంటివారు రోడ్లపై బైక్‌రైడ్ చేస్తూ దొరికినట్లయితే బైక్ ఓనర్లపై కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎక్కువ శాతం ప్రాణాలు పోతున్నాయని, బైక్ నడిపే వారంతా ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బారువ ఎస్సై హరిబాబునాయుడు, సిబ్బంది, సిరిమామాడి సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 31 వరకు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

కోటబొమ్మాళి, జనవరి 19 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ, మత్స్యకార, పాడి పరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు 2 నెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిరోజు రెండు గ్రామాల్లో ఈ వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వైద్య శిబిరం నిర్వహించిన ముందురోజు ఆయా గ్రామాల్లో దండోరా వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పశువులలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ, అమ్మవారు, కోళ్లలో కొక్కెర వ్యాధులతో పాటు వ్యాధులకు ఇద్దరు పశువైద్యాధికారుల పర్య వేక్షణలో నివారణ టీకాలు వేయడం జరుగుతుందన్నారు. అలాగే అనారోగ్యంగా ఉన్న పశువులకు, చూడి పరీక్షలు చేయడం జరుగుతుందని, గతంలో జబ్బవాపు, గొంతువాపు, ముద్ద చర్మవ్యాధి, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయని పశువులకు టీకాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

## మల్టీపర్పస్ భవనాలను పూర్తి చేయాలి

సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ భవనాలను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సీతంపేట మండలంలోని లాడ, జలుబుగూడ, పాండ్ర, బాపడుగూడ, గొయిపాండ్ర గ్రామాల్లో చేపడుతున్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. మండ గ్రామంలో సీసీడీపీ పథకం కింద తాగునీరు ఓవర్ హెడ్ ట్యాంకు పనులను పరిశీలించారు. కుసిమి పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పిహెచ్‌సిలో మెడికల్‌కు సంబంధించిన బయో వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సిందూజ, నాగభూషణ్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడలి ఘాట్‌రోడ్డులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త




ఆడలి ఘాట్‌రోడ్డులో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకుని మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మన్నరావు తెలిపారు. ఆదివారం శంభం నుంచి ఆడలి వెళ్లే మార్గంలో వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా ముందస్తు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు ఘాట్‌రోడ్డులో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం ఇవ్వాలి

సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త



ఆడలి వ్యూ పాయింట్ వద్ద గురువారం జరిగిన ఆటో ప్రమాదంలో మరణించిన సవర రెల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, ఆదివాసీ నాయకులు కోరారు. ఆదివారం వెలమగూడ గ్రామాన్ని ఆదివాసీ నాయకులు సందర్శించారు. ఆడలి వ్యూ పాయింట్ మలుపులు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించడానికి అవసరమైన రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంభాం సర్పంచ్ ఎన్.తిరుపతిరావు, వైస్ సర్పంచ్ రమేష్, స్థానిక ఎంపీటీసీ జేమ్స్, బి.శ్రీనివాసరావు, బి.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణ కోసం బారికేడ్లు ఏర్పాటు

ఆముదాలవలస, జనవరి 19 ప్రభాతవార్త




రోడ్డు ప్రమాదాల నివారణ కోసం జంక్షన్‌ల వద్ద బారికేడ్లను (స్టాపర్లు) ఏర్పాటు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఆముదాలవలస పట్టణం పరిధిలో కొర్లకోట జంక్షన్, సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ల వద్ద ఆదివారం స్టాపర్లను ఏర్పాటు చేశారు. అధిక స్పీడ్‌తో వస్తున్న వాహనాల స్పీడ్‌ను నివారించేందుకు ఈ బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు.

## హెల్మెట్ తప్పకుండా ధరించండి

వీరఘట్టం, జనవరి 19 ప్రభాతవార్త



వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని స్థానిక ఎస్సై జి.కళాధర్ వాహనదారులకు సూచించారు. ఆదివారం ప్రధాన రహదారిపై వాహ నదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువగా మృత్యువాత పడిన వారే ఉన్నారని, అదే హెల్మెట్ ధరించి నడిపితే పొరపాటున ప్రమాదం జరిగినా రక్షణగా ఉంటుందని ఆయన అన్నారు. అంతేకాకుండా కారులో ప్రయాణించేవారు కూడా తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని అలాగే మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపకూడదని ఆయన తెలిపారు. అలాగే ఆటోలో ప్రయాణికులను కూడా పరిమితంగానే ఎక్కించాలని లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడపకూడదని ఆయన సూచించారు.

## ఆడలి రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు

సీతంపేట, జనవరి 19 ప్రభాతవార్త

ఆడలి రోడ్డు మలుపుల వద్ద విస్తరణకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఆడలి వ్యూ పాయింట్‌ను పరిశీలించి మార్గ మధ్యలో ఉన్న మలుపులను పరిశీలించారు. మలుపుల వద్ద రక్షణ గోడలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జలుబుగూడ గ్రామానికి కూడా రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలే ధ్యేయం : ఎంపీపీ



కవిటి, జనవరి 19 ప్రభాతవార్త

కవిటి మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని మండల పరిషత్ అధ్యక్షురాలు కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. మండలంలోని సహలాలపుట్టుగ గ్రామ పంచాయతీలో గల పరిగి వీధిలో 15వ ఆర్థిక సంఘ నిధులు లక్ష 50వేలతో నిర్మించనున్న మోటార్ బోరు పనులకు ఆదివారం ఎంపీపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రవి, ఎంపీటీసీ ప్రతినిధి మురళి, మాజీ సర్పంచ్ భగవాన్ ప్రధాన్, గొర్లెపాడు సర్పంచ్ ప్రతినిధి వల్లయ్య, దట్టి అజయ్, చంద్రమణి, తులసయ్య, గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ యాప్‌లో వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల ఫీచర్

టెక్కలి, జనవరి 19 ప్రభాతవార్త

హెల్త్ రికార్డ్స్ ఫీచర్ భారత ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం)కు అనుగుణంగా ఉండేలా వినియోగదారులు తమ ఆరోగ్య డేటాను సురక్షితంగా, సమర్ధవంతంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తూ భారతదేశంలో అతి పెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు ప్రకటించింది. వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబిహెచ్ఎ)ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సృష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుందని సామ్‌సంగ్ ప్రతినిధి వెల్లడించారు. భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమ ఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించవచ్చునన్నారు.

## వియన్నా ఇలోయిలో సిటీలను స్కూట్ విమాన సర్వీసులు

గార, జనవరి 19 ప్రభాతవార్త

ప్రయాణీకులకు మరిన్ని గమ్యస్థానాలకు మంచి ధరకు అవకాశాన్ని అందిస్తూ సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ఐఎ) యొక్క తక్కువ ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ ఈ రోజు ఆస్ట్రియాలోని వియన్నా మరియు ఫిలిప్పీన్స్‌లోని ఇలోయిలో సిటీకి నేరుగా విమాన సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్‌లో వియన్నాకు వారానికి మూడుసార్లు విమానాలు 3 జూన్ 2025న ప్రారంభమవుతాయని, ఇది రెండు క్యాబిన్ తరగతుల్లో 329 మంది ప్రయాణీకుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని స్కూట్ ప్రాంతీయ ప్రతినిధి లెస్లీ థంగ్ వెల్లడించారు. ఇలోయిలో నగరానికి విమానాలు 112 సీట్ల ఎంబ్రేయర్ ఈ190 ఈ2 విమానంలో 14 ఏప్రిల్ 2025న ప్రారంభంలో వారానికి రెండుసార్లుతో మొదలై, క్రమంగా 2025 నుంచి వారానికి నాలుగుసార్లుకు పెరుగుతుందన్నారు.

## చిరకాలం మన స్నేహం



కంచిలి, జనవరి 19 ప్రభాతవార్త

చిరకాలం మన స్నేహం శాశ్వతంగా ఉండాలని పలువురు స్నేహితులు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం అందరం ఒక దగ్గరికి కలవడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు విద్యార్థులు అన్నారు. తాము చదువుకున్న సమయంలో చేసిన చిలిపి చేష్టలు, అల్లర్లు ఉపాధ్యాయులు దండించిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం అందరం ఎంతో స్థితిలో ఉన్నప్పటికీ తామంతా తాము చదువుకున్న పాఠశాలకు నివాసముంటున్న గ్రామానికి ఎంతో కొంత సేవ చేయాలని అనుకున్నారు.

## నియోజకవర్గంలోని పలు ఫంక్షన్లలో పాల్గొన్న లోతుగెడ్డ



కొత్తూరు, జనవరి 19 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గంలో జరిగిన పలు ఓణిల ఫంక్షన్‌లలో కొత్తూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు, స్థానిక తెలుగుదేశం నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు హాజరయ్యారు. ఈ మేరకు కొత్తూరు మండలం గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన కడగల ఫకీర్ కుమార్తె ఓణీల ఫంక్షన్‌కి హాజరయ్యారు. అలాగే సోమరాజపురం పంచాయతీ శోభనాపురం గ్రామానికి చెందిన ఆల్తి రాంబాబు కుమార్తె పల్లవి ఓణీల ఫంక్షన్‌కి హాజరయ్యారు.దీంతో పాటు పాతపట్నం మండల కేంద్రానికి చెందిన ఎన్ని తిరుపతిరావు కుమార్తె ఓనీల ఫంక్షన్‌తో పాటు మాత గ్రామానికి చెందిన కోడూరు రామారావు కుమార్తె నవ్యశ్రీ ఓణీల ఫంక్షన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, రేగేటి షన్ముఖరావు, డాక్టర్ వాలిపిల్లి వెంకటరమణ, నంబాల వెంకటరావు, అంపిలి పోలినాయుడు, కలమట రాజులనాయుడు, మెండ సుదర్శనరావు, ఎద్దు సంతోష్, కలమట తిరుపతిరావు, కలమట అన్నంనాయుడు గెడ్డవలస కమలాకర్, డొక్కా ఆనందరావు, బర్రి తమ్మినాయుడు, పొడ్డిని ధర్మారావు, శేపాన విక్రమ్, ఇసై ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు భూముల్లో అక్రమ నిర్మాణం

రాజాం, జనవరి 19 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధి డోలపేటలో ఉన్న శ్రీఉమామహేశ్వర దేవాలయంకు చెందిన దేవుడు భూముల్లో జిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఆనుకుని ఉన్న స్థలంలో అక్రమంగా మరో షాపింగ్ మాల్ నిర్మాణం చేపడుతున్నారు.ఈ నిర్మాణాలపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అంతే కాకుండా ఈ నిర్మాణాల విషయంలో ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు కూడా కరెంట్ మీటర్లను మంజూరు చేయడం అనుమానాలకు దారి తీస్తున్నాయి. గతంలో కూడా ఈ దేవుడు భూముల్లో పది షాపింగ్ మాల్స్ నిర్మాణం చేపట్టడం జరిగింది. వీటిపై దేవాదాయ అధికారులు చర్యలు చేపట్టలేదు.ఈ నిర్మాణాలపై దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓను వివరణ మాధవరావుకు వివరణ కోరగా వాటిపై తగు చర్యలు చేపడతామని తెలిపారు.



# శ్రీకాకుళం వార్త

## జీఓ 117 సవరణలో లోపాలను సరి చేయండి



ఆముదాలవలస, జనవరి 19 ప్రభాతవార్త

జీఓ 117 సవరణలో లోపాలను మార్పులు చేయాలని ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు శ్రీకాకుళం యూనిట్ ఎస్‌టియు ఆదివారం వినతిపత్రం అందజేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్ పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామని కాకపోతే సమీప పాఠశాలల నుంచి మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ ప్రైమరీ స్కూల్‌లో కలపకుండా వాటిని యధావిధిగా పాతపద్ధతిలో ప్రైమరీ స్కూల్‌గానే కొనసాగించాలని అన్నారు. మోడల్ ప్రైమరీ స్కూలు పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామని కాకపోతే సమీప పాఠశాలల నుంచి మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ ప్రైమరీ స్కూళ్లలో కలపకుండా వాటిని యధావిధిగా పాతపద్ధతిలో ప్రైమరీ స్కూల్‌గానే కొనసాగించాలని అన్నారు. మోడల్ ప్రైమరీ స్కూలు పంచాయతీ కేంద్రంగా ఉండాలని అప్‌గ్రేడ్ కాకుండా మిగిలిన యూపీ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని అన్ని ఉన్నత పాఠశాలల్లో హెడ్మాస్టర్, పీఈటీ పోస్టులు ఉండాలని, ఎంటిఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని ఎస్టీయు జిల్లా నాయకత్వం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే స్పందించి ఈ సమస్యను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి, జి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, కె.తేజేశ్వరరావు, ఎ.జగన్, ఎం.తేజేశ్వరరావు, డి.వి.యన్.పట్నాయక్, జాక శ్యామసుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో పెళ్లికానుక పంపిణీ



ఇచ్ఛాపురం, జనవరి 18 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 22వ వార్డులో కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ పెళ్లికానుక పంపిణీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వార్డులో నిరుపేద మహిళ కుటుంబానికి వివాహం నిమిత్తం పెళ్లికానుక అందజేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. ఈ మేరకు కొత్తవీధికి చెందిన తెలుకల బాలాజీ పుష్పలత కుమార్తె గీతా సాహు వివాహం సందర్భంగా 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు కాళ్ల అర్జున్‌యాదవ్, నిత్యానంద పట్నాయక్, కాళ్ల కృష్ణ, కాళ్ల దేవా, కొత్తపేట, వీకే పేట యూత్ పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం



ఇచ్ఛాపురం, జనవరి 19 ప్రభాతవార్త

స్థానిక సంతపేట భువనేశ్వరమ్మ ఆలయం ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఒడిశా పాత్రపురం బూరాడ గ్రామానికి చెందిన బమ్మిడి కార్తీక్, బొనసొలకు చెందిన ఇసురు వినోద్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై లొద్దపుట్టి వైపు వెళ్తుండగా డివైడర్‌ను ఢీకొనడంతో అవతలి రోడ్డువైపు తుళ్లి పడ్డారు. అదే సమయంలో చిత్రాడ రమేష్, హనుమంతుపల్లి కార్తీక్, చిత్రాడ సిర్ధార్ద్ అనే ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై ఇచ్ఛాపురం వైపు వస్తుండగా ఢీకొనడంతో ఒడిశాకు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చినప్పటికీ యక్ష ప్రశ్నలతో కాలయాపన చేసి సంఘటన స్థలానికి చేరుకునే సమయానికి ఒక వ్యక్తి ప్రాణాలతో ఉన్నా తీసుకు వెళ్లేందుకు అలసత్వం ప్రదర్శించడంతో మృతి చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతుడు కార్తీక్ హైదరాబాద్‌లో వెల్డర్‌గా పని చేస్తున్నాడు. ఢీకొట్టిన యువకుల్లో రమేష్‌కు రెండు చేతులకు గాయాలయ్యాయి. ఇతను దుబాయిలో వెల్డింగ్ పనులు చేసుకుంటూ ఇటీవల సొంత వూరిలో కూలి పనులు చేసుకుంటున్నాడు. సోంపేట మండలం మాకన్నపురం స్వగ్రామం. మరో యువకుడు కార్తీక్ పలాస మండలం తాళ్లభద్ర కాగా ఇతని వయస్సు 14 ఏళ్లు, ఇతని కుడికాలు విరిగిపోయింది. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. మరో యువకుడు సిర్ధార్ద్ శ్రీకాకుళం అంబేద్కర్ యూనివర్శిటీలో బిటెక్ చదువుతున్నాడు. ఇతనికి చిన్న చిన్న గాయాలయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికి ఆదివారం కావడంతో వైద్యులెవ్వరూ అందుబాటులో లేక సరైన వైద్య సహాయం అందలేదు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి, జనవరి 19 ప్రభాతవార్త



కంచిలి మండలం జాడుపూడి పంచాయతీ గొల్లపుట్టుగ గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభ్యులు కొర్రాయి రామజోగులు (56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబానికి కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, స్థానిక గ్రామపెద్దలు కొర్రాయి ఢిల్లీరావు, మురపాల నారాయణ, బంగారు కృష్ణారావు,బంగారు తులసయ్య, మురపాల లక్ష్మీనారాయణ, తదితర గ్రామ పెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## కురుపాం జూనియర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా



**కురుపాం, జనవరి 19 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజ్ సహకారంతో సంకల్ప మెగా జాబ్‌మేళ కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా జరుగుతుంది. ఈ నెల 27న జరిగే ఈ జాబ్‌మేళాకు ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా జాబ్ 20 ప్రముఖ బహుళజాతీయ కంపెనీలతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. కురుపాం నియోజకవర్గ యువత యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె తెలిపారు. 10 నుంచి డిగ్రీ, పిజి చదివిన యువతి, యువకులు పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా ఆమె జాబ్‌మేళా పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ జరగదు



**రామభద్రపురం, జనవరి 19 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్రకే తలమానికంగా నిలిచి ఎన్నో వేల మందికి ప్రత్యక్షంగా లక్షల కుటుంబాలకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసే ప్రశ్నే లేదని ప్రకటించిన కేంద్ర ఉక్కు గనుల శాఖమాత్యులు కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కార్మికుల పోరాటానికి అండగా నిలిచి రాష్ట్ర ప్రభుత్వం తరపున నిలిచి సాధించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహనాయుడులకు ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపి అధ్యక్షుడు టియుఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి మమ్ముల తిరుపతిరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## అమిత్ షా రాకపై వామపక్షాల నిరసన

**నెల్లిమర్ల, జనవరి 19 ప్రభాతవార్త**




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కించపరిచిన కేంద్ర మంత్రి అమిత్ షా గో బ్యాక్ అంటూ వామపక్ష సంఘాల నాయకులు నెల్లిమర్లలో ఆదివారం నిరసన తెలిపారు. స్థానిక మొయిద జంక్షన్‌లో సిపిఎం, సిపిఐ, న్యూ డెమెక్రసీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటననువ్యతిరేకిస్తూ అమిత్ షా గో బ్యాక్ అంటూ నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, సిపిఐ నాయకుడు మొయిద పాపారావు, న్యూడెమెక్రసీ నాయకుడు కాళ్ల అప్పలసూరి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనకల పద్మనాభం తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని అన్నారు. ముఖ్యంగా విభజన చేసిన ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు చేయలేదని వారు విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు గనులు కేటాయించకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన అమిత్ షాకు కూటమి నాయకులు వత్తాసు పలకడం భావ్యం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కనకల రాము, సుంకర అప్పారావు, జగ్గిన్ని సత్యారావు, ఎం. అప్పన్న, పి. సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 35 ఏళ్ల తర్వాత కలుసుకుని... ఆనందం పంచుకుని... అలనాటి గురువులకు ఘన సత్కారం

**గజపతినగరం, జనవరి 19 ప్రభాతవార్త**



సరిగ్గా 35 ఏళ్ల క్రితం వారంతా 10వ తరగతి విద్యార్థులు. తామంతా ఒకచోట కలుసుకోవాలని అనుకున్నారు. అందుకు గాను, కొన్ని నెలల క్రితం అందుబాటులోఉన్న కొద్ది మందితో సమావేశం ఏర్పాటుచేసుకుని అందరి మొబైల్ నంబర్లు సేకరించి సమాచారం చేరవేశారు. జనవరి 19న అందరం ఒక చోట కలుసుకోవాలని, తమకు ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సత్కరించుకోవాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గట్టుగానే ఆదివారం తామంతా చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను వేదికగా చేసుకున్నారు. 1984-89 మధ్య కాలంలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకున్నారు. ఒకరిని చూసి మరొకరు మురిసిపోతూ చదువుకున్న రోజుల జ్ఞాపకాలను నెమరువేసుకుని ఆనందభరితుల య్యారు. అప్పుడే వేదిక వద్దకు వచ్చిన తమ గురువులు అప్పటి ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పలస్వామి, ఉపాధ్యాయులు మద్రాపు వేణు, కెబిఆర్ ఆచార్యులు, మృత్యుంజయరావు, పద్మావతి, వరలక్ష్మి, దైవకృప, శిరోమణి, సన్యాసిరాజులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కె.వివిఎస్ నారాయణ, మదన్మోహన్, అసిరాడ పద్మ, గుప్త, విజయనగరం గాయత్రి హాస్పిటల్ అధినేత్రి బెల్లాన వంశీ పావని, బొండపల్లి ఎంఇఒ అల్లు వెంకటరమణ, వివిధ ప్రాంతాల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆముదాల రమ, బైరారు శివాజి, వ్యాపార వేత్తలు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మధురానుభూతులు పొందారు. ఇక నుంచి ప్రతి ఏడాది తమ క్లాస్‌మేట్స్ అందరూ కలుసుకోవాలని, తాము చదువుకున్న ఈ పాఠశాలకు తమ వంతు తసహకారం అందించాలని ఈ సందర్భంగా నిర్ణయించుకున్నారు.

## డిప్యూటీ సిఎం పదవికి లోకేష్ అర్హుడు : మాజీ ఎమ్మెల్యే

**చీపురుపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవికి తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్ని విధాలుగా అర్హుడు సమర్థుడు అని చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు అన్నారు. ఆదివారం ఆయన తన నివాసం వద్ద విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల జనాభాలో కోటి సభ్యత్వాలు చేయించిన ఘనత ఒక నారా లోకేష్‌కే దక్కిందన్నారు. ఐదు కోట్లకు గాను కోటి మందితో సభ్యత్వం చేయించి తన సత్తా చూపించారని ఆయన నారా లోకేష్ పనితనాన్ని కొనియాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారక రామారావు నాలుగుసార్లు ఆయన తరువాత తరం నారా చంద్రబాబునాయుడు నాలుగుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రెండుసార్లు మంత్రగా నారా లోకేష్ బాద్యతలు నిర్వహించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రసుతత పరిస్థితుల్లో నారా లోకేష్ డిప్యూటీ సీఎం బాద్యతలు స్వీకరించి తన సమర్థతను నిరూపించుకోవాల్సిన అవశ్యకత వచ్చిందన్నారు. కడప జిల్లా పార్టీ అద్యక్షుడు శ్రీనివాసరెడ్డి నారా లోకేష్ డిప్యూటీ సీఎం బాద్యతలు తీసుకోవాలని చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్లు గద్దేబాబూరావు తెలిపారు. నారా లోకేష్ చొరవ, ప్రోత్సహంతో తన కుమారుడు గద్దే అనురాగ్ పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సత్తా చూపించారని ఆయన అన్నారు. నారా లోకేష్ డిప్యూటీ సీఎం బాద్యతలు తీసుకోవాల్సిన అవశ్యకత ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవశ్య అవసరమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ తరపున మూడో తరం నాయకత్వం రాజ్య మేలుతుందని ఆయన జోష్యం పలికారు.

## ఘనంగా యోగి వేమన జయంతి

**పార్వతీపురం, జనవరి 18 ప్రభాతవార్త**



యోగి వేమన గొప్ప మానవతావాది అని జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత అన్నారు. ఆదివారం యోగి వేమన జయంతి కార్యక్రమం వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేమన సంఘసంస్కరణను ప్రబోదించి సర్వమానం సమానత్వం, మూఢన్మకాల ఖండన వంటి అంశాలను తన పద్యాలలో వెల్లడించారన్నారు. సిపి బ్రౌన్ వంటి వారు వేమన పద్యాలను ఆంగ్లంలోకి ఆనువదించారన్నారు. వేమన కవిత్వశైలి వేమన పద్యాల్లోని అనేక పంక్తులు ఇప్పుడు తెలుగు భాష వ్యవహారిక పదాలుగా ఉన్నాయని ఆమె అన్నారు. వేమన కవితలు సామాజిక, నైతిక, వ్యంగ్య, ఆద్యాత్మిక స్వభావం కలిగి ఉంటారన్నారు. ఒక్క వేమన పద్యం కూడా వినని తెలుగువారు ఉండరని ఆమె అన్నారు. సమాజంలోని రుగ్మతలను తూర్పారబట్టిన మనో ప్రజా ౹నికుడు వేమన అని ఆమె పేర్కొన్నారు. సమకాలనీ వ్యవస్థలపై తెలుగుబాటు బావుటా ఎగరవేసిన సంఘ సంస్కర్త, విప్లవకారుడు వేమన అన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్.ఆర్.సి.ఎస్.డి.సి డాక్టర్ పి. దర్మచంద్రరెడ్డి, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగం పర్యవేక్షకులు శ్రీరామ్మూర్తి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాల గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**లక్కవరపుకోట, జనవరి 19 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 20వ తేదీ సోమ వారం నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాల గోడ పత్రికను ఆది వారం ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడతూ పాడి రైతుల కోసం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన ఉంటాయని పాడి రైతుల శ్రేయస్సుకే ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమం షెడ్యూల్‌ను ఎల్.కోట పశువైద్యశాల వైద్యురాలు కె. గాయత్రి ఎమ్మెల్యేకి వివరించారు. డాక్టర్ గాయత్రి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చే నెల 5 నుంచి 8వరకు వెంకటేశ్వర విగ్రహపున ప్రతిష్ట

**గరుగుబిల్లి, జనవరి 19 ప్రభాతవార్త :**



తోటపల్లి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహా పున ప్రతిష్ట కార్యక్రమం వచ్చే నెల 5 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణ అధికారి, తోటపల్లి ఆయల అభివృద్ధి సేవా ట్రస్టు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా పోస్టర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా గిజబ వాస్తువ్యులు ప్రసాద్ లక్ష రూపాయలు చెక్కను విరాళంగా కలెక్టర్ చేతులు మీదుగా ట్రస్టు కోశాధికారి తామడ దుర్గారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ఆలయ అభివృద్ధి సేవా ట్రస్టు సభ్యడు డాక్టర్ డి. పారి నాయడు, ట్రస్టు కన్వీనర్ శ్రీరామచంద్రమూర్తి, కో మేనేజింగ్ ట్రస్టీ చుక్క బాస్కరరావు, ట్రస్టీలు గొట్టాపు తవిటినాయుడు, సత్యం మాస్టర్, వడ్డీ మహేష్, హరి, టి, శివ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నుంచి చెక్కును అందజేసిన : మంత్రి



**సాలూరు, జనవరి 19 ప్రభాతవార్త**

సాలూరు మండలం తుండ పంచాయతీ చిన ఊటగెడ్డకు చెందిన నడిమింటి తిరుపతిరావు సతీమణి వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి చెక్కును మంత్రి గుమ్మిడి సంద్యారాణి అందించారు. ఆదివారం ఉదయం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి సంద్యారాణి చేతుల మీదుగా తిరుపతిరావుకు రెండు లక్షల యాభై వేల 216 చెక్కును అందించారు. ఆర్థిక బారంతో సతమతమవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేసినందుకు చంద్రబాబు, మంత్రి సంద్యారాణికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అంతేకాకుండా ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని వారికి ఎప్పుడు అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. మండలాధయక్షుడు ఆముదాల పరమేష్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## వేమన పద్యాల ద్వారా ప్రపంచానికి ఆధ్యాత్మిక జ్ఞానం

**విజయనగరం, జనవరి 19 ప్రభాతవార్త :**



ఆధ్యాత్మిక కవి శ్రీ వేమన భగవాన్ తన పద్యాల ద్వారా యావత్ ప్రపంచానికి ఆధ్యాత్మిక జ్ఞానం అందించారని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు అన్నారు. ప్రబోధ సేవా సమితి, ఇందు జ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వానపల్లి శంకరరావు ఆధ్వర్యంలో ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో వేమన జయంతి వేడుకలు ఆదివారం విజయనగరం టీటీడీ భవనంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అదితి గజపతి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆమె వేమన ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేమన సాధారణ వ్యక్తి కాదని, సాక్షాత్తూ భగవత్ స్వరూపమని పేర్కొన్నారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ విధానాన్ని ఆయన తన రచనల ద్వారా తెలియచెప్పారని అదితి వివరించారు. అనంతరం సమితి ప్రతినిధులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం వేమన ప్రతిమను విజయనగరం పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్రా ప్రబోధ సేవా సమితి సభ్యులు కూడా పాల్గొన్నారు.

## నడుపూరు గ్రామంలో ప్రదాన రహదారిపై అపారిశుద్ధ్యం

**గుర్ల, జనవరి 19 ప్రభాతవార్త :**



పట్టించుకోవాల్సిన అధికారులే కినుకవహిస్తే గ్రామంలో సమస్యలు ఎక్కడవి అక్కడే మిగిలిపోతున్నాయి. ఇదే పరిస్థితిలో మండలంలో నడుపూరు గ్రామంలో రోడ్డుపైన ప్రవహిస్తున్న పరిస్థితి చూస్తే తెలిసిపోతుంది. ఏళ్ల తరబడి ప్రదాన రహదారిపై మురికినీరు ప్రవహించడం వల్ల గ్రామస్తులు ఈగలు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కాలువలు లేకపోవడం ప్రదాన సమస్యగా మారింది. ఈ సమస్యపై గ్రామ కార్యదర్శి చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రదాన సమస్య పరిష్కారం కావడంలేదు. పంచాయతీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రదాన సమస్యలపై దృష్టి సారించకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పరిష్కరించి ప్రజలను ఆదుకోవాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈగలు, దోమలతో బెడద నుంచి ఆదుకోవాల్సిన గ్రామ పరిపాలన అధికారులు సిబ్బంది ఎందుకు పరిష్కరించడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. నీటి వలన ప్రజలు అంటు రోగాల బారిన పడే పరిస్థితి ఉన్న సమస్యకు పరిష్కారం చూపించడం లేదు. మండల పంచాయతీ అధికారి గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవని గ్రామస్తులు ఆరోపిపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రదాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మిమ్స్ వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్య



**నెల్లిమర్ల, జనవరి 19 ప్రభాతవార్త :**

నెల్లిమర్ల లోని మిమ్స్ వైద్య కళాశాల ఎం.బి.బి.ఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి అతుకూరి సాయి మణిదీప్ (24) తను ఉండే హాస్టల్‌లో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ బి.గణేష్ ఆదివారం తెలిపారు. గత విద్యా సంవత్సరాలకు సంబంధించిన పలు పరీక్షల్లో తప్పిపోవడం వల్ల, చదువుపై ఏకాగ్రత లేకపోవడం వల్ల మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వ జన ఆసుపత్రికి తరలించారు. ఈయన స్వస్థలం కృష్ణా జిల్లా నూజివీడుగా చెబుతున్నారు. వైద్య విద్యార్థి మరణం పట్ల మిమ్స్ వైద్యకళాశాల యాజమాన్యం విచారం, తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.

## చేయూత చిల్డ్రన్ పార్క్ 12వేలతో ఆట సామాగ్రి ఏర్పాటు

**లక్కవరపుకోట, జనవరి 19 ప్రభాతవార్త**



మండలంలోని ఎల్.కోట తలారి గ్రామ కేంద్రంగా పని చేస్తున్నా చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేయూత గ్రంథాలయం వద్ద చేయూత చిల్డ్రన్స్ పార్క్‌లో పిల్లలు ఆడుకోవడానికి 12 వేలు విలువగల ఆట వస్తువులను చేయూత సంస్థ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. వీటిలో పిల్లలు ఆడుకోవడానికి నిచ్చెన జారుడు బల్ల వంటివి ఉన్నాయి. ఇది వరకే కూర్చొడానికి మూడు బెంచీలు అలాగే వాలీబాల్ పోల్స్ ఏర్పాటు చేశామని త్వరలో మరికొన్ని ఆట సామాగ్రి పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు.

## వివాదాల్లో దేవుడి భూములు పరిష్కరించాలి




**చీపురుపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :**

సహజంగా మానవులకు సమస్యలు వస్తే దేవాలయాలకు వెళ్లి దేవుడికి బాధలు తొలగించు నన్ను కష్టాల నుంచి గటెక్కించు దేవుడా అని మొక్కకుంటారు. కాలం మారింది. పెద్దలు చెప్పినట్లు కలికాలం వచ్చినట్లు ప్రస్తుత పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. దేవుళ్ళు కొలువు తీరిన ఆలయాలకు వాటి పరిధలో గల ఆస్తులకు ఆక్రమణ రూపంలో కష్టాలు ఎదురవుతున్నండటంతో తమ ఆస్తులను రక్షించి తమకు దూప దీప నైవేద్యాలు సకాలంలో అందేలా చూడాలంటూ దేవుళ్లే తిరిగి మానవులకు మొరపెట్టుకోవాల్సిన దౌర్భగ్య స్థితి చీపురుపల్లి ప్రాంతంలో నెలకొంది. స్మశానంలో దెయ్యాలు ఆత్మలు తిరుగుతాయంటూ భయపడే కొంత మంది కాకలు తీరిన అక్రమార్కులు సైతం దేవాలయాల్లో దేవుడు ఉంటారు కని కనీస భయం కూడా లేకపోవడం విశేషం. ఈ ప్రాంతంలో దేవాలయాలకు సంబందించి ఆస్తులు బారెడుగా ఉన్నప్పటికీ అవి అక్రమాలకు గురి కావడంతో మూరెడు ఆదాయం కూడా లేకపోవడంతో దూపదీప నైవేద్యాలు కూడా కొరత ఏర్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆక్రమించుకుంటే మమ్మల్ని ఆపేది ఎవరంటూ దేవాలయ భూములను ఆస్తులను యథేచ్ఛగా ఏళ్ల తరబడి అనుభవిస్తున్న అక్రమార్కుల పైన సంబందిత శాఖ అధకారులుగాని పాలకులు గాని కనీసం కన్నెత్తి చూడలేకపోవడం విశేషం. పైగా దేవుని ఆస్తులు ఆక్రమించుకున్న వారికి అటు అధికారులు, పాలకులు, ఆశీస్సులు కూడా తోడు కావడంతో కోట్లాది రూపాయల విలువ గల దేవాలయాల ఆస్తులు అక్రమార్కుల పాలవుతున్నాయంటూ పలువురు పాలకులు తీరును దుయ్యబడుతున్నారు. చీపురుపల్లి పట్టణం మద్య గల ఉమా నీలకంటేశ్వర స్వామి దేవస్థానానికి సుమారు 66.89 ఎకరాల భూములను పూర్వీకులు ఆలయ దూప దీప నైవేద్యాల కోసం కేటాయించినట్లు రెవెన్యూ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో సుమారు 62.23 ఎకరాల సాగుభూములు చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల వంగపల్లి పేట గ్రామంలో రైతులు ఆధీనంలో ఉండిపోవడంతో ఏడాదికి కనీసం శిస్తు రూపం కూడా పన్నులు వసూలు కాకపోవడంతో దేవాలయానికి సంబందించిన ఆదాయానికి బారీగా గండి పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రైతులు ఆక్రమణలో గల నీలకంటేశ్వర స్వామి దేవాలయ భూములు రికార్డులను తారుమారు చేసి క్రయవిక్రయాలు కూడా ఇప్పటికే జరిగినపోయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పరిసర ప్రాంతంలో గల ఎకరా యాభై సెంట్లు భూమిని కూడా అక్రమార్కులు లీజు పేరుతో ఆక్రమించుకుని అనుభవిస్తున్నట్లు పలువురు అంటున్నారు. నీలకంటేశ్వర స్వామి దేవాలయ భూములలో సుమారు 110 వాణిజ్య సముదాయాలు నిర్మాణం జరిపినప్పటికీ వాటి నుంచి సకాలంలో అద్దెలు కూడా వసూలు కాకపోవడంతో దేవస్థానానికి రావాల్సిన ఆదాయానికి గండి పడినట్ల పలువురు ఆరోపిస్తున్నారు. చీపురుపల్లి ప్రాంతంలో గల దేవాలయ భూములకు సంబందించి గడచిన రెవెన్యూ సదస్సులలో పలువురు ఫిర్యాదులు కూడా చేసి ఉన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు పాలకులు అన్యక్రాంతమైన దేవాలయాల ఆస్తులపైన దృష్టి సారించి దేవుళ్ల భూములకు రక్షణ కల్పించడంతో పాటు అక్రమార్కులపైన చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

## నేడు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ బంద్

**కురుపాం, జనవరి 19 ప్రభాతవార్త**

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 11.20 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయబడుతుందని విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం. రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీరు కోటేశ్వరరావు తెలియజేశారు. కురుపాం సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫర్మర్ మెయింటెనన్స్, సబ్‌స్టేషన్‌లో ఉన్నటువంటి వైర్లు మార్చటం జరుగుతుంది కాబట్టి విద్యుత్ వినియోగదారులు గమనించి డిపార్ట్‌మెంటుకు సహకరించాలని వారు కోరారు.

## ఆయుష్ మెడికల్ అధికారిగా డాక్టర్ కాసుల వర్మ

**గరుగుబిల్లి, జనవరి 19 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని ఆయుష్ వైద్య కేంద్రానికి వైద్యాధికారిణిగా డాక్టర్ కాసుల వర్మను ఉన్నతాధికారులు నియమించారు. ఆయుష్ వైద్య కేంద్రానికి గతంలో ఉన్న వైద్యాధికారిగా పదవీ విరమణ చేయడంతో అప్పటి నుంచి ఆయుష్ వైద్యాధికారి పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో ఆయా గ్రామాల నుంచి వైద్య సహాయం నిమిత్తం వచ్చే పలువురు వైద్యం అందక ఇబ్బందులకు గురవుతుండేవారు. ఈ విసయం పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళిన మీదట ఆయుష్ వైద్యాధికారిగా డాక్టర్ కాసుల వర్మను నియిమంచారు. ఈ మేరకు డాక్టర్ కాసుల వర్మ ఆదివారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాసులవర్మ మాట్లాడుతూ ఆయుష్ వైద్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతంఉదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సంకల్పం కార్యక్రమంపై అవగాహన

**కురుపాం, జనవరి 19 ప్రభాతవార్త :**




సంకల్ప కార్యక్రమంలో భాగంగా పలు విష యాలపై అవగాహన కార్యక్రమం కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి. నారాయణరావు నిర్వహించారు. ఆదివారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ముఖ్యంగా వాహ నాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిం చాలని దీనివల్ల ప్రమాదం జరిగిన ప్రాణనష్టం నుం చి బయటపడవచ్చని ఆయన అన్నారు. అలాగే గ్రామాల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నా యని దానిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని రిసీవ్ చేయరాదని ఆయన అవగాహన కల్పించారు. అలాగే గ్రామాల్లో నాటు సారా వంటకాలను అరికట్టాలని దీనిని తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరం ప్రాణనష్టం కూడా జరుగుతుందని ఆయన వివరించారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల అదనపు తరగతులకు శంకుస్థాపన

**లక్కవరపుకోట, జనవరి 19 ప్రభాతవార్త :**

మండలంలోని జమ్మాదేవిపేట గ్రామ కేంద్రంగా పని చేస్తున్న కొత్తవలస మహాత్మ జ్యోతిబా పూలే బిసి బాలికల పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. విద్యార్థినీలకి తరగతి గదులు చాలక ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న యజమాని కోళ్ల రాంప్రసాద్ నూతన గదుల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, కోళ్ల రాంప్రసాద్ ప్రిన్సిపల్ యు. విజయకుమార్, టిడిపి నాయకులు కొట్యాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తికి గాయాలు

**రామభద్రపురం, జనవరి 19 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని చొక్కాపు వాని చెరువు వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని 108లో గాయాలైన వ్యక్తిని బాడంగి సిహెచ్‌సికు వైద్యం కోసం తరలించి, బస్సుడ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎ.ఎస్.ఐ ఆర్. అప్పారావు తెలిపారు.

# 'మ్యాడ్ స్క్వేర్ మార్చి 29న విడుదల

**బ్లాక్ బస్టర్** చిత్రం మ్యాడ్ కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్ ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా చిత్ర విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ విడుదల కాకముందే, ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారడంతో పాటు అన్ని చోట్ల ప్లేలిస్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచాయి. 'మ్యాడ్ స్క్వేర్ చిత్రాన్ని 2025 మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ పోస్టర్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అలాగే "మీరు హ్యాండిల్ చేయగలిగిన దానికంటే ఎక్కువ వినోదం, మీరు ఊహించిన దానికంటే ఎక్కువ మ్యాడ్ నెస్. అని నిర్మాతలు పేర్కొన్నారు.
మొత్తానికి మ్యాడ్ స్క్వేర్ చిత్రంతో థియేటర్లలో వినోద అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్ళబోతున్నారు నిర్మాతలు.
మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్‌శంకర్, ఈ సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.
'మ్యాడ్ స్క్వేర్ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.
2023లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే మ్యాడ్ స్క్వేర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సరికొత్త హాస్య చిత్రం ముగ్గురు కాలేజీ స్నేహితుల జీవితాలు, వారి పరిస్థితుల చుట్టూ తిరుగుతుంది. ఈ సీక్వెల్ మొదటి భాగాన్ని మించి రెట్టింపు వినోదాన్ని అందించేందుకు సిద్ధం అవుతోంది.

తారాగణం: సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్
దర్శకత్వం: కళ్యాణ్ శంకర్ , సమర్పణ: సూర్యదేవర నాగ వంశీ,
నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య,
సంగీతం: భీమ్స్ సిసిరోలియో,
ఛాయాగ్రహణం: శామ్‌దత్ ఐఎస్ఐ
కూర్పు: నవీన్ నూలి,
ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల,
అదనపు స్క్రీన్ ప్లే: ప్రణయ్ రావు, తక్కళ్లపల్లి
, కళ: పెనుమర్తి ప్రసాద్, ఎమ్.ఎఫ్.ఎ
ఫైట్ మాస్టర్: కరుణాకర్,
పీఆర్ఓ: లక్ష్మీ వేణుగోపాల్.



# 'దిల్ రూబా'నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్



**యంగ్ టాలెంటెడ్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబా చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "దిల్ రూబా సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె.. రిలీజ్ చేశారు మేకర్స్. 'అగ్గిపుల్లె.. లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే ... 'అగ్గిపుల్లె అలా గేసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు, ఆవేశమెందుకే నొక్కిపెట్టు... అంటూ బ్యూటిఫుల్ మెలొడీతో సాగుతుందీ పాట. కిరణ్ అబ్బవరం, సామ్ సీఎస్ కాంబినేషన్‌లో వచ్చిన "క మూవీ సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ నేపథ్యంలో "దిల్ రూబా ఆడియో మీద హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

# మార్చి 28న 'రాబిన్‌హుడ్' వరల్డ్‌వైడ్ రిలీజ్



**హీరో నితిన్** హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్‌తో అలరించడానికి సిద్ధంగా ఉన్నారు, గతంలో తనతో బ్లాక్‌బస్టర్ భీష్మ చిత్రాన్ని తీసిన వెంకీ కుడుముల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల నితిన్ సరసన నటిస్తోంది. మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. రాబిన్‌హుడ్ మార్చి 28న థియేటర్లలోకి రానుంది, సమ్మర్ రిలీజ్ లో ఇది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో నితిన్ స్లీక్ స్పెషల్ ఏజెంట్ అవతార్‌లో డైన మిక్‌గా కనిపించారు. సినిమా ప్రమో షన్స్ త్వరలో కిక్ స్టార్ట్ కానున్నాయి. కేతికా శర్మ నటించిన సెకండ్ సింగిల్ కొన్ని రోజుల్లో విడుదల కానుంది, ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఫస్ట్ సింగిల్, గ్లింప్స్, మిగతా ప్రమోష నల్ కంటెంట్ కి అద్భు తమైన స్పందన వచ్చింది.





# 'మా కాళి'కి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు



**నేషనల్ అవార్డ్ విన్నింగ్** సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాత, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ త్రిభాషా చిత్రం 'మా కాళి ప్రతిష్టాత్మక జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును గెలుచుకుంది. టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రాన్ని విజయ్ యెలకంటి దర్శకత్వం వహిస్తున్నారు. రైమా సేన్, అభిషేక్ సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.
జనవరి 17, మా కాళి దర్శకుడు విజయ్ యెలకంటి నటి రైమా సేన్‌తో కలిసి జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరయ్యారు. బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును అందుకున్నారు. రైమా సేన్ మాట్లాడుతూ, "మా కాళికి ప్రేక్షకులను ఆకట్టుకుంటుదని నాకు తెలుసు. ఈ గుర్తింపు మాకు ముఖ్యమైన, సానుకూల మార్పును ప్రేరేపించే కథలని చెప్పే శక్తినిస్తుంది. ఇది మహిళా ప్రధాన చిత్రం కాబట్టి, జెఐఎఫ్ఎఫ్ నుండి ఈ గుర్తింపు పొందడం మరింత సంతృప్తికరంగా ఉంది. అన్నారు.
దర్శకుడు విజయ్ యెలకంటి మాట్లాడుతూ"మా కాళికి బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది,జెఐఎఫ్ఎఫ్ ద్వారా ఈ గుర్తింపు గొప్ప ఉత్సాహాన్ని ఇస్తోంది. మార్పును ప్రేరేపించే చిత్రాలను రూపొందించడానికి ప్రోత్సహిస్తుంది. భారతీయ చరిత్రలో చెరిపివేయబడిన అధ్యాయం ఆధారంగా, మా కాళి శక్తివంతమైన కథ, ప్రభావవంతమైన పెర్ఫార్మెన్స్‌లతో బెంగాల్‌లోని అన్‌టోల్డ్ చాప్టర్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. కలకత్తా, నోఖాలీలో జరిగిన క్రూరమైన నరమేధ రక్తపాత సత్యాన్ని హైలైట్ చేస్తూ, భారతదేశ విభజనకు దారితీసిన డైరెక్ట్ యాక్షన్ డే వెనుక ఉన్న సత్యాన్ని ముందుకు తీసుకురావాలనేది మా కాళి లక్ష్యం.
మా కాళి సోషియోపొలిటికల్ సబ్జెక్ట్ ప్రస్తుత కాలంలోని అత్యంత ముఖ్యమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. 1946 నుండి నేటి బంగ్లాదేశ్ వరకు హిందువులను పీడించడం, బెంగాల్ మతపరమైన అల్లకల్లోలాలను చిత్రీకరిస్తూ, మా కాళి (సిఎఎ) ప్రాముఖ్యతను, దాని అమలు యొక్క అవసరాన్ని కూడా హైలైట్ చేస్తుంది.
విజయ్ యెలకంటి రచన, దర్శకత్వం వహించిన మా కాళిని టిజి విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మించారు, కార్తికేయ 2 పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు సమర్పిస్తున్నారు. ఈ పాన్ఇండియన్ చిత్రం హిందీలో చిత్రీకరించబడింది, బెంగాలీ, తెలుగులో 2025లో థియేటర్లలో విడుదల కానుంది.

# సీనియర్ నటి పావలా శ్యామలకు హీరో ఆకాష్ జగన్నాథ్ లక్ష రూపాయల సాయం

**ఆర్థిక ఇబ్బందులు,** వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నటి పావలా శ్యామలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు. యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్. ఘట్‌కేసర్ లోని ఉషా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ డెవలప్ మెంట్ సొసైటీలో ఆశ్రయం పొందుతోంది పావలా శ్యామల. ఆమె పరిస్థితి తెలుసుకున్న ఆకాష్ జగన్నాథ్..అక్కడికి వెళ్లి ఆర్థికసాయం అందించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తనకు సాయం చేసిన ఆకాష్‌కు పావలా శ్యామల కృతజ్ఞతలు చెబుతూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆకాష్ జగన్నాథ్ మంచి మనసుకు ఈ సాయం నిదర్శనంగా నిలుస్తోంది. ప్రస్తుతం ఆకాష్ తల్వార్ అనే మూవీలో నటిస్తున్నాడు.



# 20న 'భైరవం' టీజర్ లాంచ్



**బెల్లంకొండ** సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈరోజు మేకర్స్ 'భైరవం టీజర్ అప్డేట్ ఇచ్చారు. జనవరి 20న టీజర్ లాంచ్ కానుంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ లుక్స్‌లో కనిపించిన టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో అదితిశంకర్, దివ్యా పిళ్లై, ఆనంది హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

# 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ఫస్ట్ లుక్ లాంచ్

**వాల్ పోస్టర్** సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు పొందే చిత్రాలను నిర్మించడంలో విశేషంగా పేరు తెచ్చుకుంది. నాని ప్రెజెంటర్‌గా ఉన్న ఈ బ్యానర్ ప్రతి కొత్త ప్రాజెక్ట్‌తోనూ ఆకట్టుకుంటుంది. కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన వారి లేటెస్ట్ ఎక్స్‌యిటింగ్ మూవీ 'కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి లీడ్ రోల్ నటిస్తున్న ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌తో సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని శాంతి తిపిర్నేని నిర్మించగా, దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.
ఈరోజు, ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రియదర్శి న్యాయవాదిగా, కేసు ఫైల్ పట్టుకుని, ఆలోచనలతో కూడిన వ్యక్తిగా కనిపించాడు. హర్ష్ రోషన్, శ్రీదేవి కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నారు, ఇది కథ అంతటా జరిగే ఎమోషన్‌ని చూస్తోంది. ఈ మూడు కీలక పాత్రల చుట్టూ తిరిగే ఉత్కంఠభరితమైన డ్రామాని పోస్టర్ ప్రజెంట్ చేసింది.
మోషన్ పోస్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా ఉంది, ప్రియదర్శితో సహా ముగ్గురు ప్రధాన పాత్రలను పరిచయం చేస్తుంది. శ్రీదేవి పేరు జాబిల్లిగా రివిల్ కాగా, హర్ష్ రోషన్ కేసు నంబర్ ద్వారా పరిచయం అయ్యారు. ఇది కథనానికి ప్రత్యేకతను జోడిస్తుంది. నేపథ్య సంగీతం ప్లజెంట్‌గా వుంది.
ఈ సినిమా కథాంశం చట్టపరమైన ఆరోపణలో చిక్కుకున్న అబ్బాయి చుట్టూ వుంటుంది, న్యాయం, సత్యం కోసం పోరాటంగా వుంటుంది. బలమైన కథాంశంతో, ఈ చిత్రం ఆలోచింపజేసేదిగా ఉంటుందని, న్యాయ వ్యవస్థలో న్యాయం, న్యాయం కోసం అన్వేషణ గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని హామీ ఇస్తుంది. ఈ చిత్రంలో శివాజీ, సాయికుమార్, రోహిణి, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విశిక, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ఈ చిత్రానికి దినేష్ పురుషోత్తమన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా, విజయ్ బుల్గానిన్ సంగీతం సమకూరుస్తున్నారు. విఠల్ కోసనమ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. దర్శకుడు రామ్ జగదీష్‌తో కలిసి, కార్తికేయ శ్రీనివాస్, వంశీధర్ సిరిగిరి స్క్రీన్‌ప్లే రాశారు. షూటింగ్ దాదాపు పూర్తవుతుండగా, హోలీ పండుగ సందర్భంగా మార్చి 14న ఈ చిత్రం థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.
నటీనటులు: ప్రియదర్శి, శివాజీ, సాయి కుమార్, రోహిణి, హర్షవర్ధన్, హర్ష్ రోషన్, శ్రీ దేవి, శుభలేఖ సుధాకర్, రాజశేఖర్ అనింగి, సురభి ప్రభావతి, విషిక, వడ్లమాని శ్రీనివాస్.



20-1pg10exR.qxd OKO:20-1pg10exR.qxd 1/1/02 8:41 AM Page 1



## అండర్19 వరల్డ్ కప్‌లో..
# భారత్ బోణీ
### వెస్టిండీస్‌పై 9 వికెట్ల తేడాతో గెలుపు
### మరో మ్యాచ్‌లో మలేసియాపై 135 రన్స్‌తో శ్రీలంక విన్



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 వరల్డ్ కప్-2025లో భారత్ బోణీ కొట్టింది. కౌలాలంపూర్ వేదికగా వెస్టిండీస్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు 13.2 ఓవర్లలో 44 పరుగులకే కుప్పకూల్చారు. పరుణిక సిసోడియా మూడు, ఆయుశి శుక్లా, జోషిత్ వీజేతలో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో ముగ్గురు విండీస్ బ్యాటర్లు రనౌటయ్యారు. విండీస్ ఇన్నింగ్స్‌లో అసాబి ఖలందర్ 12 పరుగులు, కేనిక కస్సార్ 15 పరుగులు చొప్పున రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. ఏకంగా ఐదుగురు విండీస్ బ్యాటర్లు డకౌటయ్యారు. ఇక 45 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 4.2 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ గొంగడి త్రిష 4 పరుగులు చేసి ఔట్ అయింది. ఇక కమలిని 16 పరుగులు, సనికా ఛల్కే 18 పరుగులతో భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. విండీస్ బౌలర్ క్లాక్స్‌టన్‌కు త్రిష వికెట్ దక్కింది. కాగా, ప్రస్తుత వరల్డ్ కప్‌లో భారత్, శ్రీలంక, మలేసియా, వెస్టిండీస్‌తో కలిసి గ్రూప్ ఏలో పోటీపడుతుంది. ఈ గ్రూప్‌ఏలో భాగంగా ఆదివారం జరిగిన మరో మ్యాచ్‌లో మలేషియాపై శ్రీలంక 139 పరుగుల భారీతేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మలేషియా 23 పరుగులకే ఆలౌటైంది.

# విజయ్ హజారే ఛాంపియన్ కర్ణాటక
### ఫైనల్లో 36 పరుగుల తేడాతో విదర్భ ఓటమి



**ఢిల్లీ:** విజయ్ హజారే ట్రోఫీ-2025 టైటిల్‌ను కర్ణాటక జట్టు చేజిక్కించుకుంది. విదర్భతో వడోదర వేదికగా జరిగిన ఫైనల్‌లో కర్ణాటక 36 పరుగుల తేడాతో నెగ్గి ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 349పరుగులు ఛేదనలో విదర్భ 48.2 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌటైంది. ధ్రువ్‌షోరే 111 బంతుల్లో 110 పరుగులు, 8ఫోర్లు, 2సిక్సలు కొట్టి శతకంతో చెలరేగినా విదర్భకు ఓటమి తప్పలేదు. కర్ణాటక బౌలర్లలో వాసుకి కౌశిక్, ప్రసిధ్ కృష్ణ, అభిలాష్ శెట్టి తలో 3 వికెట్లు పడగొట్టగా హార్దిక్ రాజ్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. భారీ ఛేదనలో విదర్భ స్కోర్ బోర్డు ముందుకు కదులుతున్న ప్పటికీ వికెట్లు క్రమంగా పడ్డాయి. యశ్ రాథోడ్ 22 పరుగులు, కరుణ్ నాయర్ 27 పరుగులు, జితేశ్ శర్మ 34పరుగులు చేసి భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. చివర్లో హార్ష్‌దుబే 63పరుగులుచేసి హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో పోరాడిన హార్ష్ దూబే మ్యాచ్‌పై ఆశలు రెకెత్తించినా, మరో ఎండ్‌లో వికెట్లు పడ్డాయి. ఇక అభిలాశ్ శెట్టి బౌలింగ్‌లో హార్ష్ దూబే క్యాచ్ ఔట్ అవ్వడంతో మ్యాచ్ ముగిసింది. ఇక విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ ఒంటిచేత్తో జట్టను ఫైనల్ వరకూ తీసుకువచ్చాడు. భారీ ఛేదనలో కరుణ్ 27 పరుగులతో ఆకట్టుకోలేకపోయాడు. అయితే ఈ ఎడిషన్‌లో మాత్రంఅత్యధిక రన్‌స్కోరర్‌గా నిలిచాడు. 8 మ్యాచ్‌ల్లో కరుణ్ 779 పరుగులతో టోర్నీని ముగించాడు. అంతకుముందు కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 348 పరుగుల తో భారీస్కోర్ సాధించింది. సమరన్ రవిచంద్రన్ 101 పరుగులు; 92 బంతుల్లో 7ఫోర్లు, 3 సిక్సర్లుతో శతక్కొట్టాడు. క్రిష్షన్ శ్రీజిత్ 78 పరుగులు, అభినవ్ మనోహర్79 పరుగులతో చెలరేగారు. విదర్భ బౌలర్లలో భూట్లే, దర్శన్ చెరో 2 వికెట్లు పడగొట్టగా యశ్ ఠాకూర్, యశ్ కాదం తలో వికెట్ తీశారు.

# లక్నో జెయింట్స్‌లో కెప్టెన్ రేస్
### పోటీ పడుతున్న సీనియర్లు
### పటిష్ట పరిచే దిశగా ఫ్రాంచైజీ



**ఢిల్లీ:** ఈసారి కొత్త కెప్టెన్ ఆధ్వర్యంలో ఇండియన్ సూపర్ లీగ్ (ఐపీఎల్)-2025లో సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సీజన్లో అయినా తొలి టైటిల్ కైవసం చేసుకోవాలని ఆ జట్టు ఫ్రాంచైజీ మాస్టర్ ప్లాను వేస్తుంది. లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్లలో ప్లే ఆఫ్ స్థాయి జట్టుగా నిలిచినప్పటికీ ఐపీఎల్-2024లో తమ ప్రదర్శనతో నిరాశపరిచింది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచిన లిలీబి లోనెట్ రన్ రేట్ కారణంగా ప్లేఆఫ్‌ను కోల్పోయింది. ఈ నేపథ్యంలో, ఐపీఎల్-2025 సీజన్‌కు ముందుగా తమ కొత్త కెప్టెన్‌ను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ తమ జట్టు కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను వదులుకొని, రిషబ్ పంత్, నికోలస్ పూరన్‌నులో ఒకరిని కొత్త సారథిగా నియమించనున్నట్లు సమాచారం. రిషబ్ పంత్ తన అనుభవంతో ముందస్తు ఎంపికగా కనిపిస్తుండగా, పూరన్ కూడా సమర్థమైన ప్రత్యామ్నాయంగా ఉంది. ఇదే సమయంలో రిషబ్, పూరన్‌తో పాటు, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్, మోహ్సిన్ ఖాన్, ఆయుష్ బదోనీలు సైతం పోటీ పడుతున్నారు. అయితే కెప్టెన్సీ రేసులో వారిలో రిషబ్ పంత్, నికోలస్ పూరన్ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. దీంతో ఫ్రాంచైజీ యాజమాన్యం కెప్టెన్సీ ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ధరగా రూ.27 కోట్లకు 2024 మెగా వేలంలో లిలీబి ద్వారా కొనుగోలు చేయబడ్డ పంత్, కెప్టెన్సీ రేసులో ముందు ఉన్నాడు. 2021-2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఉన్న పంత్, తన కెప్టెన్సీ అనుభవంతో ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. 2023 సీజన్ మినహా, ఇతర సీజన్లలో అతని నాయకత్వం జట్టుకు బలాన్నిచ్చింది. అలాగే వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ పూరన్ లక్నో జట్టులో ప్రధాన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. 2024 సీజన్‌లో పూరన్ అత్యధిక రన్లు సాధించాడు. ప్రస్తుతం ఐఎల్‌టి20లో ఎంఐ ఎమిరేట్స్‌కు నాయకత్వం వహిస్తున్న పూరన్, ఫ్రాంచైజీ క్రికెట్‌లో కెప్టెన్సీ అనుభవం కలిగి ఉన్నాడు. కాగా 2022 నుంచి లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన రాహుల్, 2024 ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓటమి తర్వాత యజమాని సంజీవ్ గోయెంకాతో వచ్చిన మనస్పర్థల కారణంగా జట్టును విడిచాడు. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరాడు. గతంలో ముంబై ఇండియన్స్‌తో పని చేసిన జహీర్ ఖాన్, ప్రస్తుతం లక్నో జట్టుకు మెంటార్‌గా సేవలందిస్తున్నాడు. అతని మార్గదర్శకత్వంలో, జట్టు పునర్నిర్మాణం చేపట్టనుంది. దీనికి సంబంధించి ఈ నెల 20న కోల్‌కతాలోని ఆర్‌పి సంజీవ్ గోయంకా గ్రూప్ (ఆర్‌పిఎస్‌జి) ప్రధాన కార్యాలయంలో జరగబోయే విలేకరుల సమావేశంలో గ్రూప్ ఛైర్మన్ సంజీవ్ గోయెంకా కొత్త కెప్టెన్ పేరును వెల్లడిస్తారని సమాచారం. ఫ్రాంచైజీ కొత్త జెర్సీ ఆవిష్కరణ కూడా జరిగే అవకాశం ఉంది.

## సాత్విక్, చిరాగ్ జోడీ ఓటమి
### ఇండియన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ ప్రస్థానం

**ఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ సూపర్-750 టోర్నమెంట్‌లో భారత ప్రస్థానం ముగిసింది. టైటిల్‌పై ఆశలు రేపిన భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి పోరాటానికి సెమీ ఫైనల్లోనే చుక్కెదురైంది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 14-21తో మలేషియాకు చెందిన గో జె ఫి-నూర్ ఇజుద్దీన్ ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఏడో సీడ్‌సాత్విక్, చిరాగ్‌జంట తొలి గేమ్‌లో మాత్రమేఒకింత దీటైన పోటీనిచ్చింది. అయితే కీలకమైన రెండో గేమ్‌లో ప్రత్యర్థికి సవాలు విసిరేందుకు ప్రయత్నించినా లాభంలేకపోయింది. మెరుపులాంటి స్మాష్‌లకు తోడు సుదీర్ఘమైన ర్యాలీలతో మలేషియా జోడీ పాయింట్లు ఖాతాలోవేసుకుని మ్యాచ్‌ను తమవశం చేసుకుంది.





# తొలి టెస్టులో పాకిస్థాన్ గెలుపు
### 127 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 127 పరుగుల తేడాతో గెలుపొందింది. ముల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ నిర్దేశించిన 251 పరుగుల లక్ష్య ఛేదనలో విండీస్ చేతులెత్తేసింది. పాక్ స్పిన్నర్లు సాజిద్ ఖాన్ (15-3-50-5), అబ్రార్ అహ్మద్ (11.3-2-27-4), నౌమన్ అలీ (10-1-42-1) చెలరేగడంతో విండీస్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 123 పరుగులకే కుప్పకూలింది. విండీస్‌ను గెలిపించేందుకు అలిక్ అథనాజ్ (55) విఫలయత్నం చేశాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ (12), మికైల్ లూయిస్ (13), టెవిన్ ఇమ్లాచ్ (14), కెవిన్ సింక్లెయిర్ (10) రెండంకెల స్కోర్లు చేశారు. కీసీకార్తీ 6, జస్టిన్ గ్రీవ్స్ 9, కవెమ్ హాడ్జ్, మోటీ, వార్రికన్ డకౌటయ్యారు. విండీస్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జోమెల్ వా ర్రకన్ (18-3-32-7) స్పిన్ మాయాజాలం దెబ్బకు పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులకే ఆలౌటైంది. గుడకేశ్ మోటీ ఓ వికెట్ తీయగా, ఇద్దరు పాక్ ఆటగాళ్లు రనౌట్ అయ్యారు. పాక్ ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ (52) టాప్ స్కోరర్ కాగా, ముహమ్మద్ హురైరా 29, బాబర్ ఆజమ్ 5, కమ్రాన్ గులామ్ 27, సౌద్ షకీల్ 2, మహ్మద్ రిజ్వాన్ 2, సల్మాన్ అఘా 14, నౌమన్ అలీ 9, సాజిద్ ఖాన్ 5, ఖుర్రమ్ షెహజాద్ డకౌటయ్యారు. అంతకు ముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే కుప్పకూలింది. నౌమన్ అలీ (11-2-39-5), సాజిద్ ఖాన్ (12-0-65-4), అబ్రార్ అహ్మద్ (1.2-16-1) విండీస్ నడ్డివిరిచారు. విండీస్ ఇన్నింగ్స్‌లో 10, 11వ నంబర్ ఆటగాళ్లు వార్రికన్ (31 నాటౌట్), జేడన్ సీల్స్ (22) మాత్రమే 20కి పైగా పరుగులు చేశారు. బ్రాత్‌వైట్ (11), కెవిన్ సింక్లెయిర్ (11), మోటీ (19) రెండంకెల స్కోర్లు చేయగా, మికైల్ లూయిస్ (1), కీసీకార్తీ (0), కవెమ్ హాడ్జ్ (4), అలిక్ అథనాజ్ (6), జస్టిన్ గ్రీవ్స్ (4), టెవిన్ ఇమ్లాచ్ (6) సింగిల్ డిజిట్ స్కోర్లకే టపా కట్టేశారు. ఇక ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (84), మహ్మద్ రిజ్వాన్ (71) అర్ధ సెంచరీలు సాధించి పాక్‌కు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. పాక్ తొలి ఇన్నింగ్స్‌లో షాన్ మసూద్ 11, ముహమ్మద్ హురైరా 6, బాబర్ ఆజమ్ 8, కమ్రాన్ గులామ్ 5, సల్మాన్ అఘా 2, నౌమన్ అలీ 0, సాజిద్ ఖాన్ 18, ఖుర్రమ్ షెహజాద్ 7 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో వార్రికన్, జేడన్ సీల్స్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, కెవిన్ సింక్లెయిర్ 2, మోటీ ఓ వికెట్ దక్కించుకున్నారు. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో పాక్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెండో టెస్ట్ ఇదే వేదికగా ఈ నెల 25 నుంచి ప్రారంభం కానుంది.

# 53% పెరిగిన రియల్ ఎస్టేట్ విక్రయాలు


**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతదేశంలో విలాసవం తమైన గృహాల కోసం డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ప్రత్యేకించి రూ.4 కోట్లు, అంతకంటే ఎక్కువ ధర ఉన్న గృహాల డిమాండ్ బాగా పెరిగిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ సీబీఆర్‌ఈ డేటాలో విశ్లేషించింది. ఈ గృహాల విక్రయాలు 2024లో ఏడు ప్రధాన నగరాల్లో 53 శాతం పెరిగాయని పేర్కొంది. గత ఏడాది విక్రయించిన మొత్తం లగ్జరీ హౌసింగ్ యూనిట్ల సంఖ్య 19,700గా ఉంటే, 2023లో విక్రయించిన 12,895 యూనిట్లుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం లగ్జరీ గృహాలకు అతిపెద్ద మార్కెట్‌గా అవతరించిందని ఆ డేటాలో పేర్కొన్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సీఆర్ ఏరియా అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలను



నమోదుచేసిందని, 2024లో ఈ ప్రాంతంలో 10,500యూనిట్లు అమ్ముడయ్యాయి. అయితే 2023లో కేవలం 5,525 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. జాతీయ రాజధాని ప్రాంతంలో హై ఎండ్ రియల్ ఎస్టేట్‌కు పెరుగుతున్న డిమాండ్ పెరుగుతున్న విక్రయాల బట్టి అర్థం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. లగ్జరీ గృహాల అమ్మకాల జోరు భవిష్యత్‌లో కూడా కొనసాగుతుందని, రాబోయే త్రైమాసికాల్లో అమ్మకాలతో పాటు కొత్త గృహాల యూనిట్ లాంచ్‌లు రెండూ స్థిరంగా ఉంటాయని సీబీఆర్‌ఈ ఇండియా, సౌత్‌ఈస్ట్ ఆసియా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ఛైర్మన్, సీఈఓ అన్షుమాన్ మ్యాగజైన్ చెబుతున్నారు. నోయిడా, బెంగళూరు, పుణె, చెన్నై వంటి నగరాల్లో మధ్యతరగతి అభివృద్ధితో సాంప్రదాయకంగా అనుబంధం ఉన్న నగరాల్లో ఉన్నతస్థాయి ప్రాజెక్టుల వైపు ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపు తున్నారని చెబుతు న్నారు. లగ్జరీ గృహాల డిమాండ్ పెరగడం అనేది గృహయజమానులపై ప్రజల అవగాహనలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుందని నిపుణులు చెబుతున్నారు లగ్జరీ హౌసింగ్ మార్కెట్‌లో కీలకమైన ముంబైలో అమ్మకాలు బాగా పెరిగాయి. 2024లో 5,500 లగ్జరీ యూనిట్లు అమ్ముడుకాగా 2023లో 4,200 యూనిట్లు అమ్ముడయ్యాయి. పూణేలోని లగ్జరీ హోమ్ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధించింది. ఈ నగరలంలో అమ్మకాలు 400 యూనిట్ల నుంచి 825 యూనిట్లకు పెరిగా యి. అయితే బెంగళూరులో స్వల్ప క్షీణత నమోదైంది. ఇక్కడ అమ్మకాలు గతేడాది 265 యూనిట్లు ఉంటే ప్రస్తుత త్రైమాసికంలో 50 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. అలాగే కోల్‌కతాలో, విలాసవంతమైన గృహాల విక్రయాలు 310 నుంచి 530 యూనిట్లకు పెరిగాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో లగ్జరీ గృహాల అమ్మకాల్లో స్థిరమైన పెరుగుదల కనిపించింది. 2023లో 2,030 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే 2,100యూనిట్లకు చేరుకుంది. చెన్నైలో 2024లో 165-275 యూనిట్లకు పెరి గింది.

# వరల్డ్ నం.3 స్టార్టప్ ఎకోసిస్టంగా భారత్

**న్యూఢిల్లీ, జనవరి 19:** పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ) జనవరి 15 నాటికి దాదాపు 1.59 లక్షలకు పైగా స్టార్టప్‌లను గుర్తించిందని, దీంతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఏర్పడినట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం (జనవరి 15) తెలిపింది. 2016 నుంచి 2024 అక్టోబరు 31 వరకు దేశ యువతకు 16.6 లక్షలకుపైగా ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించినట్లు వెల్లడించింది. ఇవి నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడ్డాయని పేర్కొంది. వీటిల్లో ఐటీ సర్వీసెస్ ఇండస్ట్రీ 2.04 లక్షల ఉద్యోగాలతో అగ్రగామిగా కొనసాగుతుంది. ఆ తర్వాత 1.47 లక్షల ఉద్యోగాలతో హెల్త్‌కేర్ అండ్ లైఫ్‌సైన్స్, దాదాపు 94 వేల ఉద్యోగాలతో ప్రొఫెషనల్ అండ్ కమర్షియల్ సర్వీస్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2016, జనవరి 16న భారత్‌లో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' తొమ్మిదేళ్ల పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. 2016లో ప్రారంభమైన స్టార్టప్ ఇండియా దేశంలోనే ఒక పరివర్తనాత్మక ప్రయాణమని కొనియాడింది. అందుకే జనవరి 16వ తేదీని 'నేషనల్ స్టార్టప్ డే'గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీవిదిళి వంటి ప్రధాన కేంద్రాలు స్టార్టప్ ఇండస్ట్రీలో ముందంజలో ఉన్నాయి. అయితే చిన్న నగరాలు దేశం వ్యవస్థాపక ఊపందుకోవడానికి ఎక్కువగా దోహదపడ్డాయని పేర్కొంది. ఫిన్‌టెక్, ఎడ్‌టెక్, హెల్త్‌టెక్, ఇ-కామర్స్‌లోని స్టార్టప్‌లు స్థానిక సవాళ్లను అధిగమించి ప్రపంచ గుర్తింపును పొందినట్లు పేర్కొంది. గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య 2016లో 500 ఉండగా 2025 జనవరి 15 నాటికి వాటి సంఖ్య అనూహ్యంగా 1,59,157కి పెరిగినట్లుతెలిపింది. గతేడాది అక్టోబర్ 31నాటికి గుర్తింపు పొందిన దాదాపు 73,151 స్టార్టప్‌లలో మహిళా డైరెక్టర్లు ఉన్నారని, ఇది దేశంలో మహిళా పారిశ్రామికవేత్తల పురోగతిని వెల్లడిస్తుందని కేంద్ర మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది.




## వాణిజ్యం

# ఈక్విటీ మార్కెట్లకు 11 కంపెనీల ఎంట్రీ

**ముంబై, జనవరి 19:** జనవరి నాలుగో వారంలోనూ ఐపీఓల హవా కొనసాగనుంది. మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్‌తో పాటూ ఎస్ఎంఈ విభాగం నుంచి మూడు సంస్థలు సిద్ధమవుతున్నాయి. మరో 7 కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్ లిస్ట్ కానున్నాయి. మెయిన్ బోర్డ్ నుంచి డెంటా వాటర్ అండ్ ఇన్ఫ్రా సొల్యూషన్స్ తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.220.50 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యం గా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయ నుంది. ధరల శ్రేణిగా రూ.279-294ను నిర్ణయిం చింది. ఇష్యూ22న ప్రారం భమై 24న ముగియనుం ది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు)కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఎస్ఎంఈ విభాగం నుంచి కేపిటల్ నంబర్స్ ఇన్ఫోటెక్ పబ్లిక్‌ఇష్యూకు రానుంది. ఐపీఓ ద్వారా రూ.169.37 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ధరల శ్రేణి రూ.250-263గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 20న ప్రారంభమై 22న ముగు స్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.20లక్షల తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా రూ.84.69 కోట్ల విలువైన షేర్లు జారీ కానున్నాయి. జనవరి 27న షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీలో జాబితా కానున్నాయి. రెక్స్‌ప్రోల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఐపీఓ ద్వారా రూ.58.65 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 32.50 లక్షల తాజా షేర్లు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 4.50లక్షల షేర్లు జారీ చేయనున్నారు. బిడ్డింగ్ విండో జనవరి 22న ప్రారంభమై 24న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.145గా ప్రకటించింది. రూ.24.58 కోట్లు సమీకరించాలనే ఉద్దేశంతో ఎస్ఎంఈ విభాగం నుంచి జీబీ లాజిస్టిక్స్ కామర్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. సబ్‌స్క్రిప్షన్




జనవరి 24న మొదలై 28న ముగుస్తుంది. ధరల శ్రేణి ఇంకా ప్రకటించలేదు. సబ్‌స్క్రిప్షన్‌లో మంచి ఆదరణను సొంతం చేసుకున్న డెంటల్ ఉత్పత్తుల కంపెనీ లక్ష్మి డెంటల్ లిమిటెడ్ షేర్లు జనవరి 20న జాబితా కాను న్నాయి. కాబ్రా జ్యుయెలర్స్ జనవరి22, రిషబ్ సెక్యూ రిటీస్ జనవరి22, ల్యాండ్‌మార్క్ ఇమిగ్రేషన్ జనవరి23, స్టాలియన్ ఇండియా ఫ్లోరోకెమికల్స్ షేర్లు జనవరి 23, ఇఎంఇ పార్ట్‌నర్స్ జనవరి24న ఎంట్రీ ఇవ్వను న్నాయి.

# పాన్‌కార్డు అప్‌డేట్ పేరిట కొత్త సైబర్ క్రైమ్

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఇటీవల కాలంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) కస్టమర్‌లు తమ పాన్ కార్డ్ వివరాలను అప్‌డేట్ చేయనందుకు 24 గంటల్లో తమ బ్యాంక్ ఖాతాలను బ్లాక్ చేసినట్లు మెసేజ్‌లు వస్తున్నాయి. అంతేకాకుండా ఆ మెసేజ్ లో అనుమానాస్పద లింక్‌లు ఉంటున్నాయని, వాటి ద్వారా పాన్ కార్డు వివరాలను అప్‌డేట్ చేయాలని సూచిస్తున్నాయి. అయితే ఆ మెసేజ్‌లను ఎవరైనా క్లిక్ చేస్తే స్కామ్ వెబ్‌సైట్‌లకు రీ డైరెక్ట్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్కామర్‌లు ఫిషింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేస్తున్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఈసందేశాలను ఫేక్ అని స్పష్టంచేసింది. ఇండియా పోస్ట్ అటువంటి హెచ్చరికలను పంపదని స్పష్టం చేసింది. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం మానుకోవాలని ప్రజలకు సూచించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేసింది. ఫిషింగ్ స్కామ్ ద్వారా స్కామర్లు పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్‌ల వంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారు. సాధారణంగా మీ బ్యాంక్ లేదా షాపింగ్ వెబ్‌సైట్ వంటి విశ్వసనీయ సంస్థల నుంచి వచ్చినట్లుగా కనిపించే నకిలీ ఇ-మెయిల్‌లు, సందేశాలు లేదా లింక్‌లను పంపుతారు. మీరు ఆ లింక్‌లపై క్లిక్ చేస్తే లేదా మీ వివరాలను ఇచ్చినట్లయితే, స్కామర్‌లు మీ సమా చారాన్ని దొంగిలించి, మీకు హాని కలిగించేలా ఉపయోగించవచ్చు.




# శరవేగంగా విస్తరిస్తున్న క్విక్ కామర్స్

**ముంబై, జనవరి 19:** కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులను నిమిషాల్లో డెలివరీ చేస్తామని హామీ ఇస్తున్న క్విక్ కామర్స్ బిజినెస్ పట్టణ ప్రాంతాల్లో వేగంగా ప్రజాదరణ పొందుతోంది. ఇప్పటికి బ్లింకిట్, ఇన్స్టామార్ట్, బిగ్ బాస్కెట్, జెప్టో వంటి సంస్థలు ఈ సర్వీసులు అందిస్తున్నాయి. అయితే ఈ బిజినెస్‌పై ప్రజాదరణతోపాటు విమర్శలు సైతం పెరుగుతున్నాయి. ఇందుకు కొన్ని కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. వ్యతిరేక పోటీ విధానాలు క్విక్ కామర్స్ సంస్థలు వ్యతిరేక పోటీ విధానాలను అనుసరిస్తున్నాయనే వాదనలున్నాయి. సాంప్రదాయ రిటైలర్లు, ముఖ్యంగా కిరాణా దుకాణాదారులపై క్విక్ కామర్స్ ప్రభావం భారీగా ఉంది. ఈ సంస్థలు అందించే డిస్కౌంట్లు, నేరుగా ఇంటికి డెలివరీ చేసే సేవలతో కిరాణాదారుల వ్యాపా రం తీవ్రంగా దెబ్బతింది. వినియోగదారులకు వేగంగా సర్వీసులు అందించేందుకు స్థానికంగా డార్క్ స్టోర్లను, చిన్న, ఆటోమేటెడ్ గోదాములను ఉపయోగిస్తున్నాయి. సాంప్రదాయ రిటైల్ విధానంలో వివిధ దశల్లో ఉండే మధ్యవర్తుల కమీషన్ల బాదరబందీ లేకపోవడంతో క్విక్ కామర్స్ సంస్థలు ఆకర్షణీయమైన ధరకే ఉత్పత్తులను అందిస్తుండటం సైతం కస్టమర్లు వాటి వైపు మొగ్గు చూపేందుకు దేహదపడుతోంది. ఈ నేపథ్యంలో నిత్యావసరాల మార్కెట్లో ఆధిపత్యం ఉన్న కిరాణా స్టోర్స్ మనుగడ కోసం పోరాడి పరిస్థితులు నెలకొంటున్నాయి. క్విక్ కామర్స్ వినియోగం 2024-25లో 74%వృద్ధి నమోదు చేయనుంది. 2023-28 మధ్యలో 48% వార్షిక వృద్ధితో అత్యంత వేగంగా ఎదిగిన మాధ్యమంగా నిలవనుందని కొన్ని నివేధికలు చెబుతున్నాయి. విదేశీ పెట్టుబడుల దుర్వినియోగం క్విక్‌కామర్స్ వాణిజ్యం పెరగడం స్థానిక రిటైలర్లకు గొడ్డలిపెట్టుగా మారింది. సౌలభ్యం, తక్కువ ధరలకు ఆకర్షితులైన చాలా మంది వినియోగదారులు తమ షాపింగ్ అలవాట్లను మార్చుకుంటున్నారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మార్పు ఫలితంగా సాంప్రదాయ దుకాణాల్లో అమ్మకాలు తగ్గిపోయాయి. రిటైల్ మార్కెట్‌ను పూర్తి తమ వైపు తిప్పుకోవాలనే ఉద్దేశంతో క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు విదేశీ పెట్టుబడులను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.